www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 65 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శుక్రవారం అక్టోబర్ 09, 2026 పేజీలు:12 వెల.10/-


తెలంగాణ ప్రజలకు షాకింగ్ న్యూస్.. వచ్చే నెల నుంచి పెరగనున్న విద్యుత్ ఛార్జీలు..

**ఎంతంటే..?**



2లో

# ఈసీ తీరుపై రేవంత్ తీవ్ర ఆగ్రహం

- ఓట్ల తొలగింపుపై పెద్ద కుట్ర: రేవంత్
- దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ
- ఈసీని రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శ
- సైమన్ కమిషన్‌తో ఈసీని పోల్చిన సీఎం
- సీబీఐ, ఈడీ దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని మండిపాటు
- సీఈసీపై ప్రధాని చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కాంగ్రెస్ పోరాటం దేశ ప్రజల కోసమే: రేవంత్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.మ్యాప్‌లు చూడండి

**బీజేపీపై భాషా రాజకీయం, దర్యాప్తు సంస్థల దుర్వినియోగ ఆరోపణలు**

భాషను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రధాని మోదీ ప్రయత్నించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కొనేందుకు సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను అస్త్రాలుగా మల్చుకుని గెలవాలని చూశారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాలరాసేలా అధికార పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

**బ్రిటిష్ కాలం నాటి సైమన్ కమిషన్‌తో ఈసీ పోలిక**

ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్, ఓట్ల తొలగింపు అంశాన్ని ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. గతంలో బ్రిటిష్ పాలకుల వ్యూహాల కోసం 'సైమన్ కమిషన్'ను వాడితే, నేడు బీజేపీ ప్రభుత్వం సరిగ్గా అదే రీతిలో 'ఎన్నికల కమిషన్'ను తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటోందని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.

**కాంగ్రెస్ పోరాటం దేశ ప్రజల కోసం: సీఈసీపై చర్యలకు డిమాండ్**

భగత్ సింగ్ బాటలో దేశం కోసం రాహుల్ గాంధీ పోరాటం సాగిస్తున్నారని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సమస్య కాదని, యావత్ దేశ ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తీరుపై ప్రధాని మోదీ తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ ఆందోళన

### 'సేవ్ డెమోక్రసీ' పేరుతో చలో లోక్‌భవన్

- లోక్‌భవన్ వద్ద పోలీసుల అడ్డగింత
- బారికేడ్లు దాటేందుకు నేతల యత్నం.. ఉద్రిక్తత
- మహేశ్ గౌడ్ సహా పలువురు నేతలు అరెస్ట్
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్
- ఓటర్ల జాబితాపై ప్రజల్లో అనుమానాలు
- ఎన్నికల ప్రక్రియపై పారదర్శకత కావాలి
- ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తాం

**హైదరాబాద్:**
నగరంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్, ఇండియా కూటమి చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. సేవ్ డెమోక్రసీ పేరుతో కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు చలో లోక్‌భవన్ చేపట్టారు. నెక్లెస్ రోడ్డు ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీగా బయలుదేరిన నేతలను లోక్ భవన్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు దాటి ముందుకు వెళ్లేందుకు నేతలు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

మిగతాది 2లో

## సింగరేణి సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట

» ఈ నెల 14న 'కార్మిక గర్జన' సభ
» భారీ బహిరంగ సభకు కేటీఆర్ హాజరు
» సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా ఇవ్వాలి
» కాంగ్రెస్ పాలనలో సింగరేణి లాభాలు తగ్గాయి: హరీష్‌రావు
» అవినీతితో సింగరేణి ప్రతిష్ట దిగజారింది
» బొగ్గు ఉత్పత్తి తగ్గడంతో విద్యుత్ సమస్యలు
» కార్మికుల సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటన
» సింగరేణి గనులు, థర్మల్ ప్లాంట్లపై బీఆర్ఎస్ దృష్టి



**హైదరాబాద్:**
కాంగ్రెస్ పాలనలో సింగరేణి ప్రతిష్ట దిగజారుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతల అవినీతితో సింగరేణికి లాభాలు తగ్గిపోయాయని మండిపడ్డారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో బొగ్గు ప్రొడక్షన్ పెరిగితే, కాంగ్రెస్ నేతల జోక్యంతో సింగరేణిలో ప్రొడక్షన్ తగ్గిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతాద్ది 2 లో



### ఎల్‌నినో ఎఫెక్ట్.. చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండిపోతుంటే ఈ రైతన్నలు ఏం చేశారంటే..?

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. రుతుపవనాలు ముఖం చాటేయడంతో వానాకాలం సీజన్‌లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణం భారీగా పడిపోగా, ఉన్న కొద్దిపాటి పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా భూగర్భ జలాల ఆధారిత వ్యవసాయం ఎక్కువగా ఉండే ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ఎల్‌నినో పిడుగులా పడింది.

2 లో



## ఢిల్లీలో మూడోరోజు కొనసాగిన నిరసనలు

- CEC జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
- రాజ్‌ఘాట్ వద్ద విపక్ష ఎంపీల నివాళులు
- శాంతియుత నిరసనకు అనుమతించలేదన్న రాహుల్
- ఎంపీలపై పోలీసులు దాడి చేశారని ఆరోపణ
- ప్రజాస్వామ్యంపై కుట్ర జరుగుతోందన్న రాహుల్
- ఎంపీలకు శిక్ష పడేలా చూస్తామన్న వ్యాఖ్యలు
- జ్ఞానేశ్ కుమార్ నియామకంపై సుప్రీంలో పిటిషన్
- రేపు రాష్ట్రపతి ముర్మును కలవనున్న విపక్ష ఎంపీలు

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసనకు దిగారు. ఆందోళనల్లో భాగంగా తొలుత విపక్ష ఎంపీలంతా కలిసి రాజ్‌ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. "300 మంది ఎంపీలందరం కలిసి ప్రశాంతంగా ఆందోళన చేయాలనుకుంటున్నాం

2 లో



### ఆధారాలు లేకుండా ఆరోపణలా..? ఈసీకి మద్దతుగా 42 మంది మాజీ న్యాయమూర్తులు!

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, సర్ ప్రక్రియ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల సంఘానికి పదుల సంఖ్యలో విశ్రాంత న్యాయమూర్తులు మద్దతుగా నిలిచారు. ఈసీ, న్యాయవ్యవస్థ తదితర రాజ్యాంగబద్ధ వ్యవస్థల ప్రతిష్ఠను దిగజార్చవద్దని పేర్కొన్నారు.

2 లో



### అది ఫేక్ ఫొటో.. నమ్మొద్దు : సీపీ సజ్జనార్

**హైదరాబాద్:**
సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ ఫొటో అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ అభిమానులు కొందరు తన ఫొటోను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొంటూ సినీనటుడు ఎన్టీఆర్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాను ట్యాగ్‌చేశారు.

## సర్వే నంబర్ 325పై విచారణ జరపాలి

### కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కనే 45 ఎకరాలు



02

» ఆ 45 ఎకరాల లెక్క తేలాల్సిందే: మంత్రి వివేక్
» భూములపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి
» కేసీఆర్ కుటుంబ ఆస్తులపై పూర్తి విచారణ
» ఫామ్‌హౌస్‌కు నీళ్లు.. రైతులకు సాగునీరు లేదన్న ఆరోపణ
» ప్రభుత్వ డబ్బులతో పైప్‌లైన్ వేశారన్న విమర్శలు
» అవసరమైతే నోటీసులు ఇస్తాం: వివేక్
» సర్వే నంబర్ 325పై అపోహలు తొలగిస్తామన్న మంత్రి

కేసీఆర్ ఫామ్ హౌజ్ పక్కనే సర్వే నంబర్ 325 ఉందని.. ఫామ్ హౌజ్ సమీపంలో ప్రజలు సర్వే కోరుకుంటున్నారని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆ 45 ఎకరాల లెక్క తేలాల్సి ఉందన్నారు. 2026 అక్టోబర్ 8న ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా.. సిద్ధిపేటలో ఇందిరా మహిళా శక్తి, కళ్యాణ లక్ష్మి షాదిముబరక్ చెక్ ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎవరికి వారు సొంత ఖర్చులతో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ కుటుంబం ఆస్తులు సంపాదించుకున్నారని విమర్శించారు. మ్యాప్‌లుచూడండి

తెలంగాణ ఉద్యమానికి ముందు 20 ఎకరాలు ఉండేదని అన్నారు. పాండురంగ చెరువు ఎందుకు తవ్వించారని ప్రశ్నించారు. ప్రభుత్వ డబ్బులతో వారి భూములకు పైప్ లైన్ వేసుకున్నారని ఆరోపించారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగించే వరకు పోరాటం



2లో..

» పంజాగుట్ట పీఎస్‌లో కాంగ్రెస్ నేతల నిరసన
» కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
» దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం: మంత్రులు
» ఇది ఆరంభం మాత్రమే: పొంగులేటి
» జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే: పొన్నం
» ఎన్నికల సంఘాన్ని బీజేపీ అనుబంధ సంస్థగా మార్చారని ఆరోపణ
» రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన మంత్రులు
» 'ఓట్ చోరీ'పై రాహుల్ పోరాటం: పొన్నం

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## తెలంగాణలో కొత్త ఓటు కోసం 4.88 లక్షల దరఖాస్తులు

- ఎన్ఆర్ఐల నుంచి 6 వేల దరఖాస్తులు
- చిరునామా మార్పు కోసం 5.04 లక్షల దరఖాస్తులు
- ఓటు తొలగింపునకు 24,323 ఫామ్-7లు
- నవంబర్ 5లోగా దరఖాస్తుల పరిష్కారం
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా
- హైదరాబాద్‌లో ఓటు తొలగింపునకు 6,335 ఫామ్-7లు
- ముషీరాబాద్‌లో 151 దరఖాస్తులు.. 87 తొలగింపు
- గోషామహల్‌లో 222 దరఖాస్తులు.. 87 తొలగింపు
- హైదరాబాద్‌లో ఇప్పటివరకు 2,066 ఓట్లు తొలగింపు

02



2 లో

### దసరా పండుగకు 5,261 ప్రత్యేక బస్సులు: ఏపీఎస్ ఆర్టీసీ

**అమరావతి:**
ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దసరా పండుగకు ప్రత్యేక బస్సులు నడపాలని ఏపీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది.

# ఆధారాలు లేకుండా ఆరోపణలా..? ఈసీకి మద్దతుగా 42 మంది మాజీ న్యాయమూర్తులు!

మొదటిపేజీ తరువాయి
ఇలాంటి ప్రయత్నాలు వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు 42 మంది మాజీ జడ్జీలు బహిరంగ లేఖ రాశారు.
'దేశంలోని రాజ్యాంగబద్ధ సంస్థలపై నిరంతర దాడులు జరుగుతున్నాయి. సంస్థలపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్య హక్కు.. కానీ వాటిని కించపరచకూడదు. ఇటీవల పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయి' అని మాజీ న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఓటు చోరీపై సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తుండటాన్ని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధ సంస్థల అధినేతలను దూషించడం, వారిపై తప్పుడు ముద్ర వేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# ఢిల్లీలో మూడోరోజు కొనసాగిన నిరసనలు

మొదటిపేజీ తరువాయి
నిన్న జంతర్‌మంతర్ వద్దకు వెళ్లాలని ప్రయత్నించాం. కానీ మమ్మల్ని అనుమతించలేదు. మొదటి రోజు మమ్మల్ని ఎన్నికల సంఘం వద్దకు వెళ్లకుండా ఆపారు. ఆ తర్వాత నిన్న జంతర్ మంతర్‌కు వెళ్లి నిరసన తెలియజేస్తామని అడిగితే.. మమ్మల్ని ఆపేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్ కుమార్ కుట్ర పన్నుతున్నారు. ఆ నలుగురికి శిక్ష పడటం మీరే చూస్తారు" అని రాహుల్ అన్నారు.
ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ ఆందోళన

## 'సేవ్ డెమోక్రసీ' పేరుతో చలో లోక్‌భవన్

మొదటిపేజీ తరువాయి
పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి నాయకులను అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వైఖరిని తప్పుబట్టారు. ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదన్నారు. తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేసే పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల సంఘం లేదని ఆరోపించారు. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని.. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. దిల్లీలో రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సహా ఇండియా కూటమి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# సింగరేణి సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ నేతలు సింగరేణిని కుంభకోణాల గనిని చేశారంటూ విమర్శించారు. బొగ్గు లేక రాష్ట్రంలో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. కరెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నారు. దీనింతటికీ కారణం కాంగ్రెస్ పాలన. సింగరేణిని కుంభకోణాలు గనిని చేశారు' అంటూ ఆరోపించారు.
(గురువారం, అక్టోబర్8వ తేదీ) తెలంగాణ భవన్‌లో సింగరేణి నేతలతో హరీష్‌రావు సమావేశం నిర్వహించారు. సింగరేణి బొగ్గు నిల్వలు, థర్మల్ పవర్ ప్లాంట్ల విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేతలతో సమావేశం నిర్వహించారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. సింగరేణి కార్మికుల సమస్యలపై కార్యాచరణను ప్రకటించారు. దీనిలో భాగంగా 14వ తేదీన సింగరేణి కార్మికుల గర్జన పేరుతో భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మిక గర్జన సభకు టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు.

గతంలో సింగరేణి బొగ్గు గనులను బీఆర్ఎస్ బృందం సందర్శించింది. థర్మల్ పవర్ ప్లాంట్లను బీఆర్ఎస్ బృందాలు ఇప్పటికే సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకున్నాయి. తాజాగా సింగరేణి నేతలతో సమావేశమైన హరీష్.. సింగరేణి సమస్యలపై పోరుబాట పట్టనున్నట్లు తెలిపారు. 14వ తేదీన సింగరేణి కార్మిక గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తొలగించే వరకు పోరాటం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించేవరకు నిరసనలు ఆగవని అన్నారు.
కాంగ్రెస్ అధికారంలో లేని ఇతర రాష్ట్రాల్లో కూడా ఆందోళన చేపడతామని.. దేశవ్యాప్తంగా నిరసనలు హోరెత్తిస్తామని అన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్య నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని..సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేసేవరకు పోరాడతామని అన్నారు. ఈ ఆందోళన ఆరంభం మాత్రమేనని అన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..**
స్వయంప్రతిపత్తి గల సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని బీజేపీ అనుబంధ సంస్థలాగా మార్చిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు మంత్రి పొన్నం. వోట్ చోరీపై రాహుల్ గాంధీ పోరాడుతున్నారని... ప్రజాస్వామ్యాన్ని మోడీ, అమిత్ షా ఖూనీ చేస్తున్నారని అన్నారు మంత్రి పొన్నం.

# సర్వే నంబర్ 325పై విచారణ జరపాలి

## కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కనే 45 ఎకరాలు

మొదటిపేజీ తరువాయి
దానిపై విచారణ చేపట్టమని ప్రజలు అడుగుతున్నారని తెలిపారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు నీళ్లు వచ్చాయని.. స్థానిక రైతులకు సాగు నీరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కేసిఆర్ కుటుంబ ఆస్తుల గురించి పూర్తి విచారణ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ తీసుకుందని.. అవసరమైతే నోటీసులు ఇస్తుందని చెప్పారు. సర్వే నంబర్ 325 పై అపోహలు ఉన్నాయని.. దీని పై పూర్తి విచారణ చెపడతామని తెలిపారు. అక్కడ దళితులకు భూములు ఇవ్వాలని సీఎం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

దసరా పండుగకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని మంత్రి వివేక్ చెప్పారు . కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శక్తినీ పెంచాలని యోచిస్తోందని అన్నారు. మహిళల కు పెట్రోల్ పంపులు, బస్ లు, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు టిఫిన్స్ పెడుతున్నాం.. ప్రతి ఇంటి కి 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. గతం లో 3 వేల 300 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, రెండో విడతగా మరో 2 వేల 500 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 వేల టీచర్ పోస్టులు భర్తీచేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఎల్ నినో వల్ల తీవ్ర కరువు ఉంటుందని, ప్రపంచ వ్యాప్తంగా ఈ కరువు ఉంటుందని అన్నారు. కానీ ప్రతి పక్షాలు మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద నిందలు వేస్తుయని అన్నారు. వచ్చే ఏడాది వరకు ఈ ఎల్ నినో ప్రభావం ఉంటుందని.. తాగు నీటికి ఎలాంటి కరువు రావొద్దని నీటి సరఫరా

# ఎల్‌నినో ఎఫెక్ట్.. చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండిపోతుంటే ఈ రైతన్నలు ఏం చేశారంటే..?

మొదటిపేజీ తరువాయి
వర్షాలు సమృద్ధిగా కురిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వరి సాగు విస్తీర్ణం రికార్డు స్థాయిలో ఉంటుంది. కానీ ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా పడకపోవడంతో రైతులు సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితుల నడుమ ఉమ్మడి జిల్లాలో కేవలం ఎనిమిదిన్నర లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేపట్టారు. సాధారణ రోజుల్లో కాల్వలు, చెరువులు నిండితే సాగు సాఫీగా సాగేది, కానీ వర్షాలు లేకపోవడంతో జిల్లాలోని 25 లక్షలకు పైగా ఉన్న బోరుబావులపైనే రైతాంగం పూర్తిగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**జల విద్యుత్ ఉత్పత్తికి ఎల్‌నినో బ్రేక్.. రికార్డు డిమాండ్**
ఎల్‌నినో సృష్టించిన విపరీతమైన వేడి, తీవ్ర వర్షాభావం కారణంగా రాష్ట్రంలో ఊహించని రీతిలో విద్యుత్ వినియోగం పెరిగింది. మరోవైపు ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు అడుగంటడంతో జల విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఉత్పత్తి తగ్గి, వ్యవసాయానికి డిమాండ్ విపరీతంగా పెరగడంతో క్షేత్రస్థాయిలో సరఫరా సమతుల్యత దెబ్బతింటోంది. బోరుబావులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పెరిగి లో వోల్టేజ్ సమస్యలు, సాంకేతిక అంతరాయాలు తప్పడం లేదు. ఫలితంగా బోర్లు ఉన్నప్పటికీ పంటలకు అవసరమైన సమయంలో నీరందక చేలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది.

**పంటను కాపాడుకునేందుకు జనరేటర్ల బాట.. ఆర్థిక భారం**
పంట కీలక దశకు చేరిన సమయంలో నీరు అందకపోతే దిగుబడి పూర్తిగా దెబ్బతింటుంది. దీంతో ఎల్‌నినో తెచ్చిన నీటి ఎద్దడి నుంచి పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు భారీ జనరేటర్లను ఆశ్రయిస్తున్నారు. అద్దెకు జనరేటర్లు తెచ్చి, వాటి ద్వారా బోరు మోటార్లు నడిపిస్తున్నారు. జనరేటర్ అద్దెతో పాటు లీటర్ల కొద్దీ డీజిల్ వాడాల్సి రావడంతో రోజుకు ఎకరాకు దాదాపు రూ. 3,000 వరకు అదనపు ఖర్చు అవుతోంది.

**అప్పుల ఊబిలో అన్నదాత**
ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే వర్షాలు లేక పెట్టుబడులు పెరిగిపోయాయి. ఇప్పుడు పంట చివరి దశలో నీటి తడులు అందించడానికి చేస్తున్న డీజిల్ ఖర్చులు రైతులకు తలకుమించిన భారంగా మారాయి. రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసిన పంటను కళ్లముందే ఎండనివ్వలేక అప్పులు చేసి మరీ డీజిల్ కొనుగోలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్న ఎల్‌నినో పరిణామం.. నేడు నేరుగా గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ రైతు నడ్డి విరుస్తోంది.

# తెలంగాణ ప్రజలకు షాకింగ్ న్యూస్.. వచ్చే నెల నుంచి పెరగనున్న విద్యుత్ ఛార్జీలు.. ఎంతంటే..?



మొదటిపేజీ తరువాయి
తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై రూ.5,420 కోట్ల అదనపు భారాన్ని మోపాలని నిర్ణయించింది. ఈ మొత్తాన్ని ట్రూ అప్ ఛార్జీల రూపంలో ప్రజల నుండి వసూలు చేయనున్నారు. రాష్ట్రంలోని డిస్కంలు నష్టపోయిన ఈ మొత్తాన్ని భర్తీ చేసేందుకు ఈ పెంపును అమలు చేస్తున్నారు. నవంబర్ నెల నుండి ప్రతి యూనిట్ విద్యుత్ వినియోగంపై 30 పైసలు అదనంగా వసూలు చేయనున్నారు. డిసెంబర్ నెల నుండి ఈ అదనపు ఛార్జీ 50 పైసలకు పెరగనుంది. ఈ ట్రూ అప్ ఛార్జీలు రాష్ట్రంలోని రెండు ప్రధాన విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో వేర్వేరు కాలపరిమితులతో అమలులో ఉండనున్నాయి. దక్షిణ తెలంగాణలోని టిజిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని వినియోగదారులకు 29 నెలల పాటు ఈ ఛార్జీలు వర్తిస్తాయి. అదేవిధంగా ఉత్తర తెలంగాణలోని టిజిఎన్‌పిడిసిఎల్ పరిధిలోని వినియోగదారులకు 26 నెలల పాటు ఈ అదనపు భారం పడనుంది. ఈ కొత్త ఛార్జీలు రాష్ట్రంలోని అందరి వినియోగదారులపై వర్తించవు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న సుమారు 53 లక్షల కుటుంబాలకు ఈ ట్రూ అప్ ఛార్జీల నుండి మినహాయింపు లభించింది.

అయితే 200 యూనిట్లకు మించి విద్యుత్‌ను వినియోగించే కుటుంబాలపైనే ఈ అదనపు భారం పడుతుంది. ప్రస్తుత ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం కూడా 200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తుందని, కనుక ఈ పెంపు అత్యధిక కుటుంబాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. 2023-24, 2024-25 సంవత్సరాలలో విద్యుత్ సరఫరాకు సంబంధించి డిస్కంలు నష్టపోయిన రూ.5,420 కోట్లను పూడ్చేందుకు ఈ ఛార్జీల పెంపును ప్రభుత్వం అమలు చేస్తోంది. మునుపటి ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలు లేదా ఉచిత విద్యుత్ వంటి పథకాల కారణంగా డిస్కంలకు నష్టం వాటిల్లిందని, ఆ నష్టాన్ని ఇప్పుడు ప్రజల నుండి వసూలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.

అయితే ప్రభుత్వ నిర్ణయంపై మధ్యతరగతి ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వివిధ రకాల పన్నులు, ధరల భారంతో ఇబ్బంది పడుతున్న సామాన్యుడికి ఈ కరెంటు బిల్లుల పెంపు అదనపు భారాన్ని మోపనుంది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూ.12,403 కోట్ల అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించి డిస్కంలకు చెల్లించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భారాన్ని ప్రజలపై మోపడం సరికాదని విమర్శలు వస్తున్నాయి. ఆధునిక కాలంలో 200 యూనిట్ల విద్యుత్ ఒక సాధారణ ఇంటి అవసరాలకు ఏ మాత్రం సరిపోదని, ఫ్రిజ్, ఫ్యాన్, బల్బులు వంటి వాటిని వాడినా ఆ

# తెలంగాణలో కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది దరఖాస్తు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది, ఎన్ఆర్ఐలు 6వేల మంది దరఖాస్తు చేసుకున్నారని సీఈవో కార్యాలయం తెలిపింది. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 5,04,782 దరఖాస్తు చేసుకున్నారని ప్రకటించింది. ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు అందాయని పేర్కొంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు నిన్నటితో ముగిసింది. నవంబరు 5 వరకు దరఖాస్తులను పరిష్కరించి.. నవంబరు 9న తుది జాబితాలో ప్రచురిస్తారు.

హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం 6,335 ఫామ్-7లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం ప్రకటించింది. నగరంలో భారీగా బోగస్ ఫామ్‌లు దరఖాస్తు చేశారని కొన్ని రోజులుగా రాజకీయ వివాదం కొనసాగుతోంది. వివాదం నెలకొన్న ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫామ్-7లు రాగా... అందులో 87 తొలగించినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది. గోషామహల్‌లో 222 దరఖాస్తులు రాగా 87 తొలగించారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి 6,335 ఫామ్-7లు అందగా.. ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు కొత్తగా ఓటు నమోదు కోసం రాష్ట్రంలో అత్యధిక ఫామ్-6లు హైదరాబాద్ జిల్లాలోనే వచ్చినట్లు సీఈవో కార్యాలయం వెల్లడించింది.

# దసరా పండుగకు 5,261 ప్రత్యేక బస్సులు: ఏపీఎస్ ఆర్టీసీ

మొదటిపేజీ తరువాయి
ఈ నెల 16 నుంచి 25 వరకు 5,261 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనున్నట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి పొరుగు ప్రాంతాల నుంచి ఏపీలోని వివిధ జిల్లాలకు, ముఖ్యమైన నగరాల మధ్య ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌కు 1,186, విశాఖకు 440, బెంగళూరుకు 475, చెన్నైకి 153, తిరుపతికి 247, రాజమహేంద్రవరానికి 347 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికులు ఏపీఎస్ ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా ఈ ప్రత్యేక బస్సుల టికెట్లను ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు.

# అది ఫేక్ ఫొటో.. నమ్మొద్దు : సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి
"అది ఏఐ ద్వారా రూపొందించిన ఫేక్ ఫొటో. దయ చేసి నెటిజన్లు ఇలాంటి డీప్‌ఫేక్ వలలో పడకండి. వాటిలో నిజానిజాలు తెలుసుకోకుండా షేర్ చేయొద్దు. ఏఐ సాయంతో రూపొందించిన చిత్రాలు రోజు రోజుకీ మరింత వాస్తవికంగా కనిపిస్తున్నందున.. ఆన్‌లైన్‌లో చూసేవాటి వెనుక వాస్తవాలు తెలుసుకోవడం ముఖ్యం. ఏదైనా ఫొటో నమ్మశక్యంగా కనిపించినంత మాత్రాన అది నిజమైంది కాదు. ప్రజలు వాస్తవాలను సరి చూసుకోకుండా కంటెంట్‌ను షేర్ చేసినప్పుడు తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతుంది" అని సజ్జనార్ పోస్టు చేశారు.
'దేవర' చిత్రంలోని "చుట్టమల్లే..." పాటను ఏఐ సాయంతో అసభ్యకరంగా మార్ఫింగ్ చేసిన నిందితులను సీపీ సజ్జనార్ అరెస్ట్ చేశారంటూ ఓ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో సీపీ సజ్జనార్ స్పందించి.. అది ఫేక్ ఫొటో అని

# మహిళలందరికీ ప్రతీ నెలా రూ.2,500.. అప్పటినుంచే అమలు..? తెలంగాణ ప్రభుత్వం క్లారిటీ..

బతుకమ్మ పండుగ నుంచి మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కళ్యాణలక్ష్మి పథకం కింద రెండు తులాల బంగారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు సోషల్ మీడియాలో ఒక వీడియో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఈ వైరల్ వీడియోపై తెలంగాణ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. ఈ వీడియో మార్ఫింగ్ చేయబడినదని, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో రూపొందించిన డీప్‌ఫేక్ అని తేల్చింది. ఈ వీడియోను నమ్మవద్దని, సంక్షేమ పథకాలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ప్రభుత్వం విడుదల చేసే వేదికల నుంచే తెలుసుకోవాలని ప్రజలకు సూచించింది. ఫ్యాక్ట్ చెక్ వివరాల ప్రకారం.. వైరల్ వీడియోలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న దృశ్యాలు నిజమైనవే. అయితే అందులోని ఆడియోను కృత్రిమంగా మార్చేశారు. ఈ దృశ్యాలు 2025 ఏప్రిల్‌లో రవీంద్రభారతిలో నిర్వహించిన 892వ బసవ జయంతి వేడుకకు సంబంధించినవని గుర్తించారు. అసలు వీడియోలోని దృశ్యాలను తీసుకుని, వాటికి ఏఐ ద్వారా రూపొందించిన డీప్‌ఫేక్ ఆడియోను జత చేసినట్లు ఫ్యాక్ట్ చెక్ టీమ్ నిర్ధారించింది. వైరల్ ఆడియోను ఏఐ డిటెక్షన్ పరికరాలతో పరిశీలించగా.. అది డీప్‌ఫేక్ ఆడియోగా గుర్తించారు.సీఎం రెండు కొత్త హామీలను ప్రకటించినట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఈ వీడియోను రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్లు ఫ్యాక్ట్ చెక్ బృందం వివరించింది.

# కాప్--31లో సమతుల్య ఫలితాలకు పరస్పర గౌరవం అవసరం

**వాతావరణ నిధులు, సాంకేతిక బదిలీ పెరగాలి: భూపేందర్ యాదవ్**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8 (ట్రైనెట్ న్యూస్):**
వాతావరణ మార్పులపై ప్రతిష్ఠాత్మకమైన, సమతుల్య ఫలితాలను సాధించేందుకు దేశాలు సౌలభ్యం, ఆచరణాత్మక దృక్పథం, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని భారత్ పిలుపునిచ్చింది. ఫిజీలో జరిగిన ప్రీ--కాప్--31 సమావేశంలో కీలక అంశాలపై రాజకీయ ఏకాభిప్రాయం, సదస్సు ఫలితాలకు సంబంధించిన చర్చలో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడారు. వాతావరణ మార్పుల ప్రభావాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రకటనలను దాటి కార్యాచరణ, సమన్వయంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.దేశాల మధ్య విభేదాల కంటే ఏకాభిప్రాయం ఉన్న అంశాలే ఎక్కువగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. భూతాప పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉండటం, పెరిగిన లక్ష్యాలకు అనుగుణంగా వాతావరణ నిధులు, సాంకేతిక బదిలీ, సామర్థ్యాభివృద్ధికి మద్దతు పెంచడం, అమలుకు ప్రాధాన్యం ఇవ్వడంపై విస్తృత సమ్మతి ఉందన్నారు. అయితే ప్రతి దేశం తన ప్రత్యేక పరిస్థితులు, అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా నిర్ణయించుకున్న మార్గాలను గౌరవించాలని వివరించారు.వాతావరణ చర్యలను వేగవంతం చేసేందుకు వినూత్న పరిష్కారాలు, నిరంతర




సంస్కరణలు అవసరమని భూపేందర్ యాదవ్ అన్నారు. ఉమ్మడి లక్ష్యాలను చేరుకునే విధానాలపై మరింత సమన్వయం సాధించాలని సూచించారు. ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల చట్ర ఒప్పందం, పారిస్ ఒప్పందం కింద అందుబాటులో ఉన్న సాధనాలను సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు.
తాత్కాలిక అజెండాలో ఆర్టికల్ 9.1ను చేర్చడం దేశాల అవసరాలకు అనుగుణంగా నిధులను సమకూర్చే అంశంపై చర్చకు కీలక అవకాశమని మంత్రి పేర్కొన్నారు. ఆర్టికల్ 6 కింద సహకార విధానాలను వ్యూహాత్మకంగా ఉపయోగించడం ద్వారా నిధులు, ఇతర అమలు సాధనాల్లోని లోటును పూడ్చడంతోపాటు సుస్థిర అభివృద్ధికి మార్కెట్ ఆధారిత వనరులను సమీకరించవచ్చని తెలిపారు.సాంకేతిక సహకారం, సామర్థ్యాల పెంపునకు లక్ష్యబద్ధమైన మద్దతు అందించే విషయంలో కాప్--31 స్పష్టమైన దిశను నిర్దేశించాలని భారత్ ఆశిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా వాతావరణ మార్పులకు అత్యంత ప్రభావితమయ్యే దేశాలకు ప్రయోజనం చేకూర్చే సమతుల్యమైన, న్యాయసమ్మతమైన, చారిత్రాత్మక ఫలితాల కోసం బహిరంగ, పారదర్శక చర్చలకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. సమ్మిళిత భాగస్వామ్యం, సంప్రదింపులు, ఏకాభిప్రాయంతో కూడిన విధానం ద్వారా వాతావరణ బహుపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయాలని సూచించారు.ఫిజీ చర్చల్లోని నిర్మాణాత్మక అంశాలను అంటాల్యా సదస్సుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉద్గారాల తగ్గింపు, వాతావరణ మార్పులకు అనుకూలన చర్యలను ముందుకు తీసుకెళ్లడంతోపాటు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవసరమైన నిధులు, సాంకేతికత, సామర్థ్యాలను అందించే ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతో కాప్ అధ్యక్షత, చర్చల అధ్యక్షులు, అన్ని భాగస్వామ్య దేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు.ప్రీ--కాప్--31లో విస్తృత చర్చలకు అవకాశం కల్పించిన చర్చల అధ్యక్షుడు క్రిస్ బోవెన్‌కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్‌లో తుర్కియేలోని అంటాల్యాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల సదస్సు కాప్--31 విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ప్రపంచం గోడలు కడుతుంటే.. భారత్ వారధులు నిర్మిస్తోంది

**ట్రిలియన్ డాలర్ల ఎగుమతుల లక్ష్యం సాధిస్తాం: పీయూష్ గోయల్**

**నవంబరు 12, 13 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్):**
ప్రపంచ దేశాలు గోడలు నిర్మిస్తున్న వేళ భారత్ స్నేహం, వాణిజ్యం, పరస్పర సహకారానికి వారధులు నిర్మిస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో గురువారం నిర్వహించిన 31వ భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు సన్నాహక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రధాన సదస్సు నవంబరు 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనుంది.
గత ఏడాది భారత్ 863 బిలియన్ డాలర్ల ఎగుమతులు నమోదు చేసిందని, ప్రస్తుత ఏడాది ఒక ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని సాధిస్తామన్న విశ్వాసం ఉందని గోయల్ తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్య వృద్ధి సుమారు 2.5 నుంచి 3 శాతానికే పరిమితమవుతుందని అంచనా వేస్తున్న సమయంలో భారత్ దాదాపు 16 శాతం ఎగుమతుల వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇది ప్రభుత్వం ఒక్కటే నిర్దేశించుకున్న లక్ష్యం కాదని, దేశంలోని పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, 6.3 కోట్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, సుమారు 2.5 లక్షల అంకుర సంస్థల సమష్టి సంకల్పమని పేర్కొన్నారు. భారత్ 7 శాతానికి పైగా ఆర్థిక వృద్ధిని కొనసాగిస్తూ వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**వాణిజ్య ఒప్పందాలతో కొత్త అవకాశాలు**

భారత్ కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో వ్యవసాయం, మత్స్యకారులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వంటి సున్నిత రంగాల ప్రయోజనాలను పరిరక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తులు, మత్స్య, సముద్ర ఉత్పత్తులు, ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతులకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. విదేశీ సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఈ ఒప్పందాలు దోహదపడుతున్నాయని తెలిపారు.
వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలను చిన్న పరిశ్రమలకు చేరువ చేసేందుకు ప్రతి రాష్ట్ర మండలిలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఐఐకి సూచించారు. కొత్త మార్కెట్లు, వస్తువుల మూలస్థాన నిబంధనలు, అంతర్జాతీయ ప్రదర్శనలు, వ్యాపార ప్రతినిధి బృందాల్లో పాల్గొనే అవకాశాలపై సంస్థలకు అవగాహన కల్పించాలన్నారు. విశాఖ సదస్సుకు వివిధ దేశాలు బలమైన ప్రతినిధి బృందాలను పంపాలని కోరారు.

**మోదీ ప్రజాసేవకు 25 ఏళ్లు**

నరేంద్ర మోదీ ప్రభుత్వ అధినేతగా నిరంతర ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం విశేషమని గోయల్ పేర్కొన్నారు. 2001 అక్టోబరు 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, 2014 మే 26 నుంచి ప్రధానమంత్రిగా కొనసాగుతోందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.

గుజరాత్‌లో జ్యోతిగ్రామ్ పథకం, జన్‌ధన్--ఆధార్--మొబైల్ అనుసంధానం, డిజిటల్ ఇండియా, వస్తు సేవల పన్ను, జాతీయ విద్యుత్ గ్రిడ్ వంటి చర్యలను ప్రస్తావించారు. గత 12 ఏళ్లలో డిజిటల్ ఇండియా ద్వారా దేశానికి రూ.5 లక్షల కోట్లకు పైగా ఆదా జరిగిందని ప్రధాని వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు.

**సాంకేతికతతో యువతకు ఉపాధి**

ప్రస్తుతం సుమారు 4 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరే సామర్థ్యం కలిగి ఉందని గోయల్ అన్నారు. ఆధునిక సాంకేతికతను స్వీకరించడం ద్వారా ఉత్పాదకత, సామర్థ్యం పెరుగుతాయని, భారత వస్తువులు, సేవలకు అంతర్జాతీయ పోటీతత్వం మెరుగుపడుతుందని వివరించారు. సైబర్ భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో యువతకు ఉద్యోగాలు, వ్యాపార, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు.
ప్రపంచంతో భారత్ సంబంధాలకు విశ్వాసమే పునాది అని మంత్రి అన్నారు. కరోనా సమయంలో తీవ్ర ఆటంకాలు ఎదురైనా అంతర్జాతీయ సరఫరాలు, సేవలకు సంబంధించిన కట్టుబాట్లను భారత్ నిలబెట్టుకుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి వ్యాపార నిర్వహణ సౌలభ్యం, సుపరిపాలన, కార్మికుల సామాజిక భద్రత, సుస్థిర అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. సాంకేతికత, విశ్వాసం, వాణిజ్యం, ప్రతిభ, సంప్రదాయం బలమైన భాగస్వామ్యాలకు ఆధారమని వివరించారు.

**ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక ఆధారిత అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత ఆధారంగా అభివృద్ధి, పాలనను ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గోయల్ అభినందించారు. రాష్ట్రం దేశంలో ఉజ్వల అవకాశాలున్న రాష్ట్రంగా ఎదుగుతోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ కృత్రిమ మేధ కేంద్రం ఏర్పాటవుతోందని, అమరావతి క్వాంటం సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు.
కేంద్రం అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు కల్పిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ వాటిని పరిశ్రమలు, సమాచార నిల్వ కేంద్రాలు, ఉద్యోగాలుగా మలుచుకుంటోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా పనిచేస్తే ప్రజలకు మరింత ప్రగతి, సమృద్ధి చేకూరుతుందని తెలిపారు. విశాఖలో జరగనున్న 31వ భాగస్వామ్య సదస్సు భారత పారిశ్రామిక, ఆర్థిక ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని గోయల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా భారీ స్థాయిలో రక్షా ఎక్స్‌పో

**డిసెంబర్ 9న ఎయిర్ షో నిర్వహణ**

**రక్షణ, ఏరోస్పేస్ రంగాల అభివృద్ధికి ఎక్స్‌పో దోహదం**

**-- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
అక్టోబర్ 8: తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026లో భాగంగా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో భారీ స్థాయిలో రక్షా ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డిసెంబర్ 9న ఎయిర్ షోను కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
రక్షా ఎక్స్‌పో నిర్వహణ ఏర్పాట్లపై డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు సంబంధించిన ఏర్పాట్లు, పాల్గొనే సంస్థలు, ప్రచార కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.
రక్షణ, వైమానిక రంగాలకు సంబంధించిన సుమారు 30 శాతం పరిశ్రమలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని సీఎస్ తెలిపారు. తెలంగాణలో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాల అభివృద్ధికి, పెట్టుబడులను ఆకర్షించేందుకు రక్షా ఎక్స్‌పో కీలక వేదికగా నిలుస్తుందని అన్నారు.



**జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు ఆహ్వానం**

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026లో భాగంగా నిర్వహిస్తున్న ఈ రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని ప్రముఖ రక్షణ, ఆయుధ తయారీ సంస్థలు, డిఫెన్స్, ఏరోస్పేస్ కంపెనీలను ఆహ్వానిస్తున్నట్లు సీఎస్ తెలిపారు. ఎక్స్‌పోకు విస్తృత ప్రచారం కల్పించేందుకు అక్టోబర్ 24న హైదరాబాద్‌లో, అక్టోబర్ 29న న్యూఢిల్లీలో రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని సీఎస్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌ఫీల్డ్ స్ట్రిప్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

**డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక వేదిక**

ఫిక్కీ, అసోచామ్, ఎస్ఐడీఎం, ఎంఎస్ఎంఈలతో పాటు డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలను ఎక్స్‌పోలో భాగస్వామ్యం చేయాలని సీఎస్ సూచించారు. హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్ తదితర ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు మార్కెటింగ్, బయ్యర్--సెల్లర్ సమావేశాలు, బిజినెస్ ఇంటరాక్షన్స్, ఎంఓయూలు, స్టార్టప్‌లకు అవకాశాలు, సెమినార్లు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పోలీసు, పారామిలటరీ దళాల ఆధునికీకరణ కొనసాగుతున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాల డీజీపీలను కూడా రక్షా ఎక్స్‌పోకు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు.

**విస్తృత ప్రచారానికి ఆదేశాలు**

రక్షా ఎక్స్‌పోపై
హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రాంతాల్లో స్టాండీలను ఏర్పాటు చేయాలని, షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శించాలని సీఎస్ సూచించారు. బ్రోచర్లు, సోషల్ మీడియా తదితర మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, పంచాయతీరాజ్, సెర్ప్ కమిషనర్ దివ్య, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు పండ్ల పంపిణీ

**ముఖ్య అతిథిగా గోలి ప్రభాకర్.. రాపోలు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**నల్గొండ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్):**
నరేంద్ర మోదీ ప్రజాపాలనలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ దివ్యాంగుల విభాగం నల్గొండ జిల్లా కన్వీనర్ రాపోలు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నల్గొండ మండలంలోని ప్రభుత్వ ప్రత్యేక అవసరాల వనరుల కేంద్రం 'భవిత'లో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం--2016 ద్వారా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పెంచడంతోపాటు 21 రకాల



వైకల్యాలకు గుర్తింపు కల్పించిందని పేర్కొన్నారు. 'వికలాంగులు' అనే పదానికి బదులుగా 'దివ్యాంగులు' అనే గౌరవప్రదమైన పదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారని తెలిపారు. అలిమ్‌కో సంస్థ ద్వారా దివ్యాంగులకు సహాయక పరికరాలు అందిస్తున్నారని చెప్పారు.
కార్యక్రమంలో బీజేపీ దివ్యాంగుల విభాగం జిల్లా కమిటీ



సభ్యుడు పగిళ్ల యాదయ్య, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గోలి మహేశ్వరి, భవిత కేంద్రం ఐఈఆర్‌టీ కె. శైలజ, ఎస్‌జీటీ జె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ" ఆరోపణలకు అరెస్టులు సమాధానం కావు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 08:**
బారికేడ్లతో ప్రజాస్వామ్యాన్ని బంధించలేరని, ప్రశ్నించే ఎంపీలను నిర్బంధించడం అధికార దర్పానికి నిదర్శనం అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సర్ పై ఢిల్లీలో లోక్ సభ లో ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ చేస్తున్న పోరాటం పై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు.



గురువారం నాడిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఓటు చోరీ పై ఘాటుగా స్పందించారు.
రాహుల్ పోరాటాన్ని కేసులతో అణచివేయాలనుకోవడం కేంద్ర ప్రభుత్వ భ్రమ అని,
ఢిల్లీలో రాహుల్--ప్రియాంక, ప్రతిపక్ష ఎంపీల నిర్బంధాన్ని మంత్రి ఉత్తమ్ ఖండించారు.
జంతర్ మంతర్‌కు వెళ్తున్న ఎంపీల బస్సులను అడ్డుకోవడంపై ఉత్తమ్ మండిపడ్డారు. కేసుల సంఖ్య పెంచితే ప్రజల ప్రశ్నలు తగ్గిపోతాయనుకోవడం పాలకుల పొరపాటు అని విమర్శించారు. రాహుల్ నాయకత్వం దేశవ్యాప్త ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి స్ఫూర్తి అని ఉత్తమ్ అన్నారు. ఓటు హక్కు కోసం నిలిచిన రాహుల్--ప్రియాంకల ధైర్యానికి ఉత్తమ్ అభినందనలు తెలిపారు.
ఓటర్ల జాబితాల సవరణపై అభ్యంతరాలకు ఎన్నికల సంఘం ఆధారాలతో జవాబివ్వాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. ఆరోపణలను ఖండించడంతో సరిపెట్టకుండా ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని, ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులకు అనుసరించిన ప్రమాణాలను బహిర్గతం చేయాలని
ఉత్తమ్ అన్నారు.
"ఓటు చోరీ" ఆరోపణలపై స్వతంత్ర, నిష్పక్షపాత పరిశీలన జరగాలని, ఏ పార్టీ ఒత్తిడికీ లోనుకాకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేయాలన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న ప్రతిపక్ష డిమాండ్‌కు సంపూర్ణ మద్దతు
తెలుపుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాలని.. ప్రతి అభ్యంతరానికి సమాధానమివ్వాలని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతుపై ఉక్కుపాదం మోపే వైఖరిని దేశం అంగీకరించదని మంత్రి ఉత్తమ్ చెప్పారు.

# నానా పటేకర్ మృతిపై ప్రధాని మోదీ సంతాపం

**హిందీ, మరాఠీ చిత్రసీమకు ఆయన సేవలు అపారం**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8 (ట్రైనెట్ న్యూస్):**
ప్రముఖ నటుడు నానా పటేకర్ మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు గురువారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సందేశం విడుదల చేశారు.
నానా పటేకర్‌కు ఉన్న భావతీవ్రత, ప్రత్యేక వ్యక్తిత్వం, తెరపై తనదైన ముద్ర వేసే నటనా సామర్థ్యం కొద్దిమంది నటులకే ఉంటాయని ప్రధాని కొనియాడారు. ప్రతి పాత్రలో వైవిధ్యం, సృజనాత్మకతను ప్రదర్శించి, తరతరాలకు గుర్తుండిపోయే పాత్రలను ప్రేక్షకులకు అందించారని పేర్కొన్నారు.
నటనతోపాటు నిర్మొహమాటంగా అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వభావంతోనూ నానా పటేకర్ ప్రజల ఆదరణ పొందారని మోదీ తెలిపారు. తాను విశ్వసించిన విషయాలను చెప్పేందుకు ఆయన ఎప్పుడూ వెనుకాడలేదన్నారు.
హిందీ, మరాఠీ చిత్రసీమలకు నానా పటేకర్ అందించిన సేవలు అపారమని ప్రధాని పేర్కొన్నారు. ఆయన మరణం చిత్రసీమలో తీరని లోటును మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేస్తూ 'ఓం శాంతి' అంటూ నివాళులర్పించారు.

# ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం - ఇసుక లారీ బీభత్సం..





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 08:**
ములుగు జిల్లాలో ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. ఓవర్ స్పీడ్ తో వస్తున్న ఇసుక లారీ రెండు వాహనాలను ఢీకొట్టడంతో భారీ ప్రాణనష్టం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పస్రా - తాడ్వాయి మధ్య అటవీ శాఖ చెక్ పోస్ట్ సమీపంలో.. ఈ ప్రమాదం చోటుచేసుకుంది..మొదట సీఆర్పీఎఫ్ జవానులు ప్రయాణిస్తున్న డీసీఎం వాహనాన్ని ఇసుక లారీ ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో డీసీఎంలో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అక్కడితో ఆగకుండా..అదే లారీ కొంచం ముందుకు వెళ్లి ఎదురుగా వస్తున్న కారును కూడా బలంగా ఢీకొట్టింది. ఆ కారులో ప్రయాణిస్తున్న రెవెన్యూ శాఖకు చెందిన ఇద్దరు ఉద్యోగులు నుజ్జునుజ్జయ్యారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.
ఓవర్ స్పీడ్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఒకే లారీ రెండు వాహనాలను ఢీకొట్టడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి లారీ డ్రైవర్ కోసం గాలింపు చేపడుతున్నారు.

# నదుల పునరుజ్జీవనానికి సమగ్ర చర్యలు

**విద్యలో జల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి: సీఆర్ పాటిల్**

**రూ.43,266 కోట్లతో నమామి గంగే కింద 527 ప్రాజెక్టులకు ఆమోదం**



న్యూఢిల్లీ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్): నదుల పునరుజ్జీవనానికి మురుగునీటి శుద్ధి, భూగర్భజలాల నిర్వహణ, పర్యావరణ పునరుద్ధరణను సమన్వయం చేస్తూ సమగ్ర చర్యలు చేపట్టాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సూచించారు. న్యూఢిల్లీలో ఆయన అధ్యక్షతన జరిగిన గంగా పునరుజ్జీవన సాధికార కార్యదళం 20వ సమావేశంలో నమామి గంగే కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. కొనసాగుతున్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు, భూ లభ్యత తదితర అంశాల్లో పెండింగ్ సమస్యలను వేగంగా పరిష్కరించాలని సంబంధిత సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు.

జల అంశాలను విద్యతో అనుసంధానించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా పాఠశాలల్లో నీటి సంరక్షణకు సంబంధించిన పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలని మంత్రి పేర్కొన్నారు. ఇంజినీరింగ్, సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక జల అంశాలు, ఉన్నత విద్యాసంస్థల్లో జల నిర్వహణ, పాలనపై కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**368 ప్రాజెక్టులు పూర్తి**

నమామి గంగే కార్యక్రమం కింద 2026 ఆగస్టు నాటికి రూ.43,266 కోట్ల వ్యయంతో 527 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటిలో 368 పూర్తయినట్లు సమావేశంలో వెల్లడించారు. మురుగునీటి మౌలిక వసతుల విభాగంలో రోజుకు 6,603 మిలియన్ లీటర్ల శుద్ధి సామర్థ్యం, 5,245 కిలోమీటర్ల మురుగునీటి పారుదల వ్యవస్థ లక్ష్యంగా 219 ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చారు. వీటిలో 147 ప్రాజెక్టులు పూర్తికావడంతో రోజుకు 4,339 మిలియన్ లీటర్ల శుద్ధి సామర్థ్యం అందుబాటులోకి వచ్చింది. 4,615 కిలోమీటర్ల మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణం పూర్తయింది.

బరౌనీ మురుగునీటి శుద్ధి కేంద్రం సవరించిన ప్రాజెక్టు నివేదికను పరిశీలన కోసం ఐఐటీ--బీహెచ్‌యూకు పంపినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని శాంతిపుర్ శుద్ధి కేంద్రాల నివేదికకు కార్యనిర్వాహక కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగ విధానాలను బిహార్, పశ్చిమ బెంగాల్ ప్రకటించగా, ఝార్ఖండ్‌లో రాష్ట్ర మంత్రివర్గ ఆమోద ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు.

**గోమతి, నిరంజన, యమునా నదులపై సమీక్ష**

ఉత్తరప్రదేశ్‌లోని పిలిభీత్‌లో గోమతి నది ఉద్భవ ప్రాంత పునరుజ్జీవన పనులను ఆలస్యం లేకుండా ప్రారంభించాలని పాటిల్ సూచించారు. సరస్సు పునరుద్ధరణ, ప్రకృతి ఆధారిత విధానాలతో రోజుకు పది లక్షల లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసే కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన నివేదికకు ఆమోదం లభించినట్లు అధికారులు తెలిపారు. తాబేళ్ల ఆవాసం, పంచవాటిక పునరుద్ధరణ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయన్నారు. టెండర్ల ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, రాష్ట్రస్థాయి పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.

బిహార్‌లో నిరంజన లేదా ఫల్గు నది పునరుజ్జీవనానికి అటవీకరణ, భూగర్భజలాల పునర్భరణ, నీటిని భూమిలోకి ఇంకించే కందకాల ఏర్పాటు వంటి చర్యలపై చర్చించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనుల పరిమాణాలు, వ్యయ అంచనాలను ధ్రువీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

యమునా నదిలోకి శుద్ధి చేయని మురుగునీటి ప్రవాహాన్ని తగ్గించేందుకు ఉత్తరప్రదేశ్‌లోని మథుర--బృందావనం, కోసి--ఛాతా, ఆగ్రా, ఫిరోజాబాద్, ఇటావాలో చేపట్టిన ప్రాజెక్టులను సమీక్షించారు. ఢిల్లీలో మురుగునీటి నిర్వహణతోపాటు యమునా పర్యావరణ కార్యదళం ఏర్పాటు, చిత్తడి నేలల సంరక్షణ, డ్రోన్లతో మురుగుకాలువల సర్వే, కాలుష్య ప్రవాహాల పర్యవేక్షణ, నదిలో పర్యావరణానికి అవసరమైన నీటి ప్రవాహాన్ని పెంచే చర్యలపై చర్చించారు.

నదుల నిర్వహణపై ప్రత్యేక కోర్సులు

నదీ నగరాల కూటమి కింద జాతీయ స్వచ్ఛ గంగా మిషన్, జాతీయ పట్టణ వ్యవహారాల సంస్థ సంయుక్తంగా రూపొందించిన 'పట్టణ నదుల నిర్వహణ సూత్రాలు', 'పర్యావరణహిత నదీతీర అభివృద్ధి' కోర్సులను సమావేశంలో సమీక్షించారు. ఈ కోర్సుల్లో పరీవాహక ప్రాంతాలు, వర్షపు నీటి నిర్వహణ, వరద మైదానాల నియంత్రణ, నదీతీర జీవావరణం, వాతావరణ మార్పులను తట్టుకునే పట్టణ ప్రణాళిక వంటి అంశాలు ఉన్నాయి. నదుల నిర్వహణలో పర్యావరణ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అంశాలను అర్థం చేసుకునే నిపుణులను తయారు చేయడానికి ఈ కోర్సులు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు.

నదుల పునరుజ్జీవనాన్ని దీర్ఘకాలిక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు నిరంతర ప్రజా భాగస్వామ్యం అవసరమని పాటిల్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా--2026 కింద నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన చర్యలను సమీక్షించి, క్షేత్రస్థాయిలో జల సంరక్షణకు కృషి చేస్తున్నవారిని అభినందించారు. చిన్న నదుల పునరుజ్జీవనంపై న్యూఢిల్లీ, పుణె, గువాహటిలో నిర్వహించిన జాతీయ సంప్రదింపుల కార్యశాలల అంశాలను కూడా పరిశీలించారు.

తొమ్మిదో భారత అంతర్జాతీయ జల వారోత్సవం సందర్భంగా విడుదల చేసిన సుస్థిర పట్టణ నదుల నిర్వహణ విధాన చట్రం, నదుల్లో సూక్ష్మ ప్లాస్టిక్ కాలుష్య పర్యవేక్షణ విధానాలు శాస్త్రీయ నిర్వహణకు తోడ్పడతాయని సమావేశంలో పేర్కొన్నారు.

కేంద్ర జలశక్తి సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి, జలవనరుల శాఖ కార్యదర్శి అర్చనా వర్మ, తాగునీరు--పారిశుద్ధ్య శాఖ కార్యదర్శి అశోక్ కేకే మీనా, జాతీయ స్వచ్ఛ గంగా మిషన్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ మిట్టల్, వివిధ శాఖలు, రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమ్మిళిత విద్యపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమం

**60 వేలకుపైగా పాఠశాలల్లో ప్రత్యేక పాఠ్యాంశం ప్రదర్శన**

**ఇప్పటికే 72 లక్షల మందికిపైగా ఉపాధ్యాయులకు అవగాహన**



న్యూఢిల్లీ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్): ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు సురక్షితమైన, అందుబాటులో ఉండే, సహాయక పాఠశాల వాతావరణాన్ని కల్పించేందుకు కేంద్ర విద్యాశాఖ దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించింది. పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ఆధ్వర్యంలో 'ప్రశస్త్' పోర్టల్ ద్వారా సమ్మిళిత విద్యపై రూపొందించిన 30 నిమిషాల అవగాహన, పరిచయ పాఠ్యాంశాన్ని పాఠశాలల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 60 వేలకుపైగా పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ నెలలో మరిన్ని పాఠశాలలు భాగస్వామ్యం కానున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల అవసరాలను ఉపాధ్యాయులు, ప్రత్యేక విద్యా బోధకులు, బోధనేతర సిబ్బంది అర్థం చేసుకునేలా ఈ పాఠ్యాంశాన్ని రూపొందించారు. ఆచరణాత్మక ఉదాహరణలు, పరస్పర భాగస్వామ్య కార్యకలాపాల ద్వారా చిన్నారులతో గౌరవప్రదంగా వ్యవహరించడం, వారికి తగిన సహకారం అందించడంపై మార్గనిర్దేశం చేస్తున్నారు. పాఠశాల అధిపతులు, ఉపాధ్యాయులతోపాటు ఆయాలు, వాహన చోదకులు, కార్యాలయ సిబ్బంది, స్వాగత విభాగ సిబ్బంది, విద్యా విభాగాధిపతులు, వసతిగృహ పర్యవేక్షకుల కోసం రూపొందించిన ఈ పాఠ్యాంశం 12 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది.

గత మూడు నెలలుగా ప్రశస్త్ ద్వారా సాధారణ ఉపాధ్యాయులకు సమ్మిళిత విద్యపై నిరంతర అవగాహన కల్పిస్తున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ప్రత్యేక పాఠ్యాంశం ద్వారా ఇప్పటికే 72 లక్షల మందికిపైగా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినట్లు వెల్లడించింది.

దివ్యాంగుల హక్కుల చట్టం--2016 పరిధిలోని వైకల్యాలు ఉండే అవకాశం ఉన్న చిన్నారులను ప్రాథమికంగా గుర్తించేందుకు ప్రశస్త్ పాఠశాల ఆధారిత డిజిటల్ సాధనంగా ఉపయోగపడుతోంది. ఇందులోని రెండు భాగాల పరిశీలన జాబితా ద్వారా విద్యార్థుల్లో కనిపించే సూచనలను ఉపాధ్యాయులు నమోదు చేస్తారు. ప్రత్యేక విద్యా బోధకులు వాటిని పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో వైద్య మూల్యాంకనం కోసం సిఫారసు చేస్తారు.

సమ్మిళిత విద్య పాఠశాలలోని ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని విద్యాశాఖ స్పష్టం చేసింది. తరగతి గది, కార్యాలయం, రవాణా, ఉమ్మడి ప్రదేశాల్లో చిన్నారులకు ఎదురయ్యే ప్రతి అనుభవం వారి భాగస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని పేర్కొంది. జాతీయ విద్యా విధానం--2020, దివ్యాంగుల హక్కుల చట్టం--2016కు అనుగుణంగా సమాన అవకాశాలు, అందుబాటు, సమ్మిళిత విద్యను బలోపేతం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపింది.

## జాతీయ చలనచిత్ర భాండాగారానికి శివాజీ గణేశన్ మూడు చిత్రాల ప్రతులు

**తొలిసారిగా సేకరణలోకి 'తిరువరుట్చెల్వర్'**



ముంబయి, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్): దిగ్గజ నటుడు శివాజీ గణేశన్ నటించిన మూడు విశిష్ట తమిళ చిత్రాల 35 మిల్లీమీటర్ల ఫిల్మ్ ప్రతులు పుణెలోని జాతీయ చలనచిత్ర భాండాగారం (ఎన్ఎఫ్‌డీసీ--ఎన్ఎఫ్ఏఐ) సేకరణలో చేరాయి. భారత చలనచిత్ర, టెలివిజన్ సంస్థ (ఎఫ్‌టీఐఐ) చలనచిత్ర పరిశోధన అధికారి అపర్ణ సుబ్రమణియన్ ఈ ప్రతులను సేకరించి భాండాగారానికి విరాళంగా అందించారు.

ఏపీ నాగరాజన్ దర్శకత్వం వహించిన 'తిరువరుట్చెల్వర్' (1967), 'తిల్లానా మోహనాంబాళ్' (1968), 'తిరువిళయాడల్' (1965) చిత్రాలు ఈ సేకరణలో ఉన్నాయి. ఇప్పటివరకు ఏ రూపంలోనూ భాండాగారంలో లేని 'తిరువరుట్చెల్వర్' తొలిసారిగా అందుబాటులోకి రావడం విశేషం. మిగిలిన రెండు చిత్రాలకు అదనంగా మరో విడుదల నాటి ఫిల్మ్ ప్రతి లభించడంతో వాటి సంరక్షణ మరింత బలోపేతం కానుంది.

ఒక ప్రతిని భద్రంగా సంరక్షిస్తూ, మరో ప్రతిని పరిశోధన, సాంకేతిక పరిశీలన, డిజిటలీకరణ, ప్రతుల మధ్య తులనాత్మక అధ్యయనానికి వినియోగించుకునే అవకాశం ఉంటుందని భాండాగారం తెలిపింది.

భారత చలనచిత్ర వారసత్వ పరిరక్షణలో సంస్థలతోపాటు వ్యక్తులు, ఇతర సంఘాల కృషి కూడా కీలకమని జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ మగ్దుమ్ పేర్కొన్నారు. ఈ మూడు ముఖ్యమైన తమిళ చిత్రాల ప్రతులు జాతీయ సేకరణను సమృద్ధి చేయడంతోపాటు భావితరాలకు అందుబాటులో ఉంచేందుకు తోడ్పడతాయని తెలిపారు. వాటిని గుర్తించి భాండాగారానికి అందించిన కృషిని అభినందించారు.

గత మూడున్నరేళ్లుగా ఫిల్మ్ ప్రతులను కాపాడుతూ సేకరిస్తున్నట్లు అపర్ణ సుబ్రమణియన్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 'రత్తకన్నీర్' (1954) చిత్రం ప్రతిని కూడా భాండాగారానికి అందించినట్లు చెప్పారు. సరైన సంరక్షణ సౌకర్యాలున్న ప్రజా భాండాగారంలో ఈ ప్రతులను భద్రపరచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# దుబాయ్‌లో 11న ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఈటీసీఏ ఆధ్వర్యంలో ఏర్పాట్లు.. హాజరుకానున్న బీఆర్ఎస్ ప్రతినిధి బృందం**

దుబాయ్, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్): ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం (ఈటీసీఏ) ఆధ్వర్యంలో 16వ బతుకమ్మ వేడుకలను ఈ నెల 11న దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంఘం వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ పీచరా మార్గదర్శకత్వంలో అల్ ముల్లా ప్లాజా వెనుకనున్న అల్ అహ్లీ క్రీడా ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వేడుకలు జరగనున్నాయి. కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని నిర్వాహకులు తెలిపారు.

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఈ వేడుకలకు హాజరుకానుందని పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, సురేందర్, షకీల్ అహ్మద్ పాల్గొననున్నట్లు వెల్లడించారు.




వేడుకల్లో గాయని, కవయిత్రి, నృత్య రూపకర్త డాక్టర్ కోకిల నాగరాజు, ప్రముఖ గాయని మధుప్రియ, గాయని, నర్తకి అంజలి పులింటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. సంప్రదాయ బతుకమ్మ ఆటపాటలతోపాటు తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, నృత్యాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. విందు భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని ఈటీసీఏ నిర్వాహకులు పేర్కొన్నారు. దుబాయ్‌లోని తెలంగాణ కుటుంబాలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేష్ ఖూనీ

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 08:



మోదీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో దేశ ప్రజలు గమనిస్తున్నారని.. ఇప్పటికైనా దేశ ప్రజలు మేల్కొవాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండడానికి మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేష్ ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో యథేచ్ఛగా ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్నామన్నారు.

బిహార్, వెస్ట్ బెంగాల్ తర్వాత తెలంగాణను బీజేపీ ప్రభుత్వం టార్గెట్ చేసిందని మహేశ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించిందని ఆరోపించారు. మోదీ, అమిత్‌షా వల్ల 12 సంవత్సరాల్లో దేశ ప్రజలకు ఎంత మేలు కలిగిందో ఆలోచించాలన్నారు. సీఈసీ జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు.

## టీఎస్‌యూటీఎఫ్ హాలియా మండల కమిటీ ఎన్నిక




**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: హాలియాలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి. వెంకటేశం, జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, జిల్లా కోశాధికారి వడిత్యా రాజు, జిల్లా కార్యదర్శి రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూతపడినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నంబర్ 25ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన మండల కమిటీ

మండల కమిటీ అధ్యక్షులుగా చింతపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే సయ్యద్ మియా, ఉపాధ్యక్షులుగా చెన్ను వెంకటరెడ్డి, మచ్చ సునీత, కోశాధికారిగా ఏలేటి నాగరాజు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా గండి యాదగిరిని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు బీవీ రావు, షర్ఫుద్దీన్, వీరాసింగ్, పాల్వాయి శ్రీనివాస్, జ్యోతి, శివరాం, రవీందర్, మహేష్, సైదులు, ఓ. సరిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నుండి నైరుతి రుతుపవనాల తిరోగమనం




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 08: మహారాష్ట్రలోని మిగిలిన ప్రాంతాలు; గోవా, కర్ణాటక, తెలంగాణ, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు; జార్ఖండ్ ఁ ఛత్తీస్‌గఢ్‌లోని మరికొన్ని ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు మరింతగా తిరోగమించాయి.

నైరుతి రుతుపవనాల తిరోగమణ రేఖ ఇప్పుడు 27.5°N/86.5°E, సుపాల్, రాంచీ, సుందర్‌గఢ్, బర్గఢ్, బిజాపూర్, హైదరాబాద్, బెళగావి, పంజిమ్ 15°N/72°E గుండా వెళుతోంది.

తెలంగాణలో ఈ తిరోగమణ రేఖ తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, జనగాం మరియు భూపాలపల్లి గుండా వెళుతోంది. రాబోయే 3-4 రోజుల్లో తూర్పు భారతదేశం మరియు ఉత్తర ద్వీపకల్పంలోని మరికొన్ని ప్రాంతాల నుండి, అలాగే ఈశాన్య భారతదేశంలోని అనేక ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు మరింతగా తిరోగమించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

# సుపరిపాలనకు పారదర్శకత, జవాబుదారీతనం కీలకం

**అంతర్ పార్లమెంటరీ యూనియన్ సభలో హరివంశ్ పిలుపు**

**హిమాలయ ప్రాంత విపత్తులపై అత్యవసర చర్చకు ఆమోదం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్):** సుపరిపాలనను బలోపేతం చేసేందుకు పార్లమెంటు సభ్యులు పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పిలుపునిచ్చారు. టాంజానియాలోని అరూషాలో జరుగుతున్న 153వ అంతర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) సభ మూడో రోజు అక్టోబరు 7న ఆయన నేతృత్వంలోని భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం వివిధ సమావేశాల్లో పాల్గొంది. అందరినీ భాగస్వాములను చేయడం, విశ్వాసం పెంపొందించడం, సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సుపరిపాలనను మెరుగుపరచడం, సమాజాలకు సాధికారత చేకూర్చడం అనే అంశంపై జరిగిన సాధారణ చర్చలో హరివంశ్ ప్రసంగించారు.

**వివిధ అంశాలపై చర్చల్లో భారత ఎంపీలు**

డిజిటల్ వినియోగ భారం, ఆర్థిక ఒత్తిళ్లు, అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో తరాల మధ్య మానసిక ఆరోగ్య సమస్యలపై నిర్వహించిన కార్యశాలలో లోక్‌సభ సభ్యుడు డాక్టర్ సంజయ్ జైస్వాల్ పాల్గొన్నారు. సంస్కరించిన ఐక్యరాజ్యసమితి వ్యవస్థకు ప్రతిబింబంగా టాంజానియాలోని ఐరాస బృందం పాత్రపై జరిగిన చర్చలో అపరాజిత సారంగి పాల్గొన్నారు.

బిజులి కలితా మేధి విజ్ఞాన, సాంకేతిక కార్యబృంద సమావేశానికి హాజరయ్యారు. పర్వతాలు, సముద్రాల



జీవావరణ వ్యవస్థలను పరిరక్షించడం, 2030 నాటికి 30 శాతం సంరక్షణ లక్ష్యాన్ని సాధించడంలో పార్లమెంటరీ నాయకత్వంపై సుస్థిర అభివృద్ధి స్థాయీ సంఘంలో జరిగిన చర్చలోనూ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవతా చట్టం, మానవ హక్కుల చట్టం అమలులో పార్లమెంటుల పాత్రపై జరిగిన చర్చలో కమల్‌జీత్ సెహ్రావత్ పాల్గొన్నారు. బాలల హక్కులకు తోడ్పడే నైతిక కృత్రిమ మేధపై కార్యశాలకు, అంతర్జాతీయ మానవతా చట్టం పట్ల గౌరవాన్ని ప్రోత్సహించే కమిటీ సమావేశానికి కూడా హాజరయ్యారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంపై నిర్వహించిన కార్యశాలలో డాక్టర్ లతా వాంఖెడే పాల్గొన్నారు.

ఘర్షణల సమయంలో సముద్ర భద్రత, కీలక మౌలిక వసతుల పరిరక్షణ, అంతర్జాతీయ నౌకాయానం, ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటంలో పార్లమెంటుల పాత్రపై నిపుణులతో నిర్వహించిన చర్చలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్ర పాల్గొన్నారు.

**రష్యా ప్రతినిధులతో ద్వైపాక్షిక సమావేశం**

హరివంశ్ నేతృత్వంలోని భారత బృందం రష్యా పార్లమెంటు సమాఖ్య మండలి డిప్యూటీ చైర్మన్ కాన్‌స్టాంటిన్ కొసాచెవ్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించింది. పరస్పర ఆసక్తి ఉన్న అంశాలపై చర్చించింది.

పదవీకాలం ముగియనున్న ఐపీయూ అధ్యక్షురాలు తులియా అక్సన్‌ను హరివంశ్ కలిశారు. ఐపీయూ కార్యకలాపాలను మరింత సమ్మిళితంగా, చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆమె చేసిన కృషిని అభినందించారు. వివిధ దేశాల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని విస్తరించేందుకు చేపట్టిన చర్యలను ప్రశంసించారు.

ఐపీయూ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన ఆండా ఫిలిప్‌ను రాజ్యసభ సెక్రటరీ జనరల్ కలిశారు. ఐపీయూ 137 ఏళ్ల చరిత్రలో ఈ పదవికి ఎన్నికైన తొలి మహిళ ఆమె. ప్రజాస్వామ్యం, శాంతి ప్రోత్సాహానికి ఐపీయూ చేస్తున్న కృషికి భారత పార్లమెంటు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

**నేపాల్ ప్రతిపాదనకు భారత్ మద్దతు**

సభ ఎజెండాలో అత్యవసర అంశాన్ని చేర్చేందుకు జరిగిన ఓటింగ్‌లో భారత ప్రతినిధి బృందం పాల్గొంది. హిమాలయ ప్రాంతంతోపాటు ఇతర దుర్బల ప్రాంతాల్లో వాతావరణ సంబంధిత విపత్తులను ఎదుర్కోవడం, వాటిని తట్టుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేయడం కోసం అత్యవసర పార్లమెంటరీ చర్యలు చేపట్టాలన్న నేపాల్ ప్రతిపాదనకు భారత్ సహా పలు దేశాలు మద్దతు తెలిపాయి. ఓటింగ్ అనంతరం ఈ ప్రతిపాదనను 153వ ఐపీయూ సభ అత్యవసర అంశంగా ఆమోదించినట్లు అధ్యక్షురాలు ప్రకటించారు.

# మానవీయ విలువలతో కూడిన జైలు వ్యవస్థ అవసరం

**జైలు పరిపాలనలో టెక్నాలజీ కీలక పాత్రలి**

**జైలు పరిపాలనలో మహిళా అధికారుల పాత్ర ప్రత్యేకం**

**జైలు వ్యవస్థ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో ముఖ్య భాగం**

**ఖైదీల మానవీయ, మానసిక, సామాజిక అవసరాలను పరిగణలోకి తీసుకోవాలి**

**ఖైదీలకు జైలు అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 8:** మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే జైలు వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ విషయంలో మహిళా జైలు అధికారుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. జైలు పరిపాలనలో సాంకేతికత భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈరోజు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని పోలీస్ రీసెర్డ్ అండ్ డెవలెప్ మెంట్ బ్యూరో లోని సెంట్రల్ అకాడమీ ఫర్ పోలీస్ ట్రైనింగ్ (జాప్రా) కేంద్రంలో “జైలు పరిపాలనలో మహిళా ఆఫీసర్లు” అనే అంశంపై 5వ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జైలు పరిపాలనలో మహిళా సిబ్బంది పాత్ర, సేవలు, వృత్తిపరమైన అభివృద్ధి, నాయకత్వం, జైలు పరిపాలనలో ఎదురవుతున్న కొత్త సవాళ్లు, ఉత్తమ విధానాలు వంటి అంశాలపై కేంద్ర మంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. ఈకార్యక్రమంలో బీపీఆర్డీ డైరెక్టర్ జనరల్ అలోక్ మిత్తల్, ఐజీ అండ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ అండ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ జితేంద్ర సింగ్ మీనా, పలువురు మహిళా జైలు ఉన్నతాధికారులు, విద్యా రంగ ప్రతినిధులు, జైళ్లు, సంస్కరణ పరిపాలనలో పనిచేస్తున్న నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజా పరిపాలనలో అత్యంత సవాళ్లతో కూడిన, సామాజికంగా ఎంతో ముఖ్యమైన రంగాల్లో పనిచేస్తున్న మహిళా అధికారుల కోసం ఇలాంటి జాతీయ వేదికను ఏర్పాటు చేసిన బీపీఆర్డీ అధికారులను అభినందించారు. యూనిఫాం వెనుక ఉన్న మహిళలు ఉద్యోగ ఒత్తిడి, మానసిక ఆరోగ్యం, ఉత్తమ పద్ధతుల నుంచి సంస్థాగత మార్పుల వరకు, ఆదర్శ జైలు మాన్యువల్ మార్గదర్శకాల నుంచి ఆధునిక సంస్కరణాత్మక వ్యవస్థ వరకు, ఖైదీ తల్లులు , వారి పిల్లలు నిర్బంధం నుంచి సంరక్షణ విషయంలో నిరంతర సహాయం వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో జైలు సంస్కరణలకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. గత కొన్నేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జైళ్లను ఆధునీకరించడానికి, ఖైదీల పునరావాసం, సంస్కరణలకు సహాయం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తున్నాం అని చెప్పారు

అయితే, ప్రస్తుత జైలు చట్టాలు, నిబంధనలు, నియమాల్లో మార్పులు చేయడంలో ప్రధాన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కేంద్ర మంత్రి అన్నారు. యూనిఫాం సేవల్లో మహిళల పాత్రలో గత కొన్నేళ్లుగా గణనీయమైన మార్పు వచ్చింది. నేడు మహిళలు కమాండర్లు, పరిపాలకులు, శిక్షకులు, దర్యాప్తు అధికారులు, కౌన్సిలర్లు, పాలసీ నిపుణులు, సంస్థాగత నాయకులుగా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

జైలు పరిపాలనలో మహిళా అధికారుల పాత్ర ప్రత్యేకమైనదన్నారు. జైలు వ్యవస్థ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం అని, జైలులో ఉన్న వ్యక్తుల మానవీయ, మానసిక, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, క్రమశిక్షణను కాపాడటం జైలు వ్యవస్థ బాధ్యత. జైలు అధికారులు – సంరక్షకులుగా, నిర్వాహకులుగా, నాయకులుగా, మార్గదర్శకులుగా ఉంటూ మార్పును తీసుకువచ్చే వ్యక్తులుగా పనిచేయాలన్నారు. మహిళా ఖైదీల నిర్వహణ, వారితోపాటు జైలులో ఉండే పిల్లల సంరక్షణ, వారి భద్రత, కుటుంబ సభ్యులతో సంబంధాలను కొనసాగించడం, ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తి శిక్షణ, పునరావాసం, విడుదలకు సిద్ధం చేయడం వంటి అంశాల్లో మహిళా అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు.

బీపీఆర్డీ జాతీయ స్థాయిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. దీని పరిధి కేవలం పోలీసింగ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇందులో సంస్కరణాత్మక పరిపాలన, పరిశోధన, శిక్షణ, సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పద్ధతులను విస్తరించాయని వివరించారు. బీపీఆర్డీ క్షేత్రస్థాయి అనుభవాలు, పరిశోధన ఫలితాలు, విధాన రూపకల్పన మధ్య ఒక వారధిగా పనిచేయగలదు. ఆధునిక జైలు వ్యవస్థలో మహిళా ఖైదీల అవసరాలు, పరిస్థితులు వేర్వేరుగా ఉండవచ్చని మనం అర్థం చేసుకోవాలన్నారు. అందుకే వారికి ఆరోగ్య సేవలు, ప్రసూతి ప్రజనన ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, పిల్లల సంరక్షణ, భద్రత, వ్యక్తిగత గోప్యత, విద్య, వృత్తి నైపుణ్యాలు, సమాజంలో తిరిగి కలిసే అవకాశం వంటి అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు అవసరం కావచ్చని పేర్కొన్నారు. అందువల్ల, జైలు పరిపాలనలో మహిళల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకునే విధానం ఉండాలని సూచించారు.

వృత్తిపరమైన నైపుణ్యాలు, సామర్థ్య నిర్మాణం కీలకమైనవి. భవిష్యత్ జైలు వ్యవస్థకు మరింత మంది నిపుణులైన సిబ్బంది అవసరం ఉంటుందని, ఆధునిక జైలు పరిపాలనకు క్రిమినాలజీ, పెనాలజీ, సైకాలజీ, బిహేవియర్ సైన్స్, మానసిక ఆరోగ్య నిర్వహణ, జైలు భద్రత, ఇంటెలిజెన్స్, సైబర్ టెక్నాలజీ, డేటా విశ్లేషణ, వివాదాల నిర్వహణ, మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణ, వృత్తి ఆధారిత పునరావాసం, చట్టపరమైన, మానవ హక్కుల అంశాలు, జైలు నుంచి విడుదలైన తర్వాత సమాజంలో తిరిగి కలిసే విధానం వంటి విషయాలపై అవగాహన అవసరం అని కేంద్ర మంత్రి చెప్పారు.

# టీ.జీ.ఓ. మహిళా విభాగం బతుకమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 8:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీఓ అసోసియేషన్ ) మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా టీ.జీ.ఓ. మహిళా విభాగం రూపొందించిన బతుకమ్మ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక ఐక్యతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి బతుకమ్మ ఒక గొప్ప ప్రతీక అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగినులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. టీ.జీ.ఓ. మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. మహిళా ఉద్యోగులలో సాంస్కృతిక చైతన్యం, ఐక్యత, సోదరభావం పెంపొందించడంతో పాటు తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల జీవన విధానంలో అంతర్భాగమని, పూలతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని ఆరాధిస్తూ, సమిష్టిగా పాటలు పాడుతూ నిర్వహించే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని టీ.జీ.ఓ. మహిళా విభాగం నాయకులు పేర్కొన్నారు. “బతుకమ్మ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని వారు అన్నారు. మహిళా ఉద్యోగులందరూ బతుకమ్మ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీ.జీ.ఓ. మహిళా విభాగం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే విధంగా ఈ వేడుకలను ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో నిర్వహించాలని కోరింది.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీ.జీ.ఓ. అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్ రావు ,జనరల్ సెక్రటరీ బి శ్యామ్, మహిళా విభాగం విమెన్ చైర్పర్సన్ డా జి దీపా రెడ్డి, కన్వీనర్ జే సుజాత, శాంతి కిరణ్మయి, పూనం, అనిత,మమత, చంద్రజ్యోతి, వనజ మరియు వివిధ శాఖలకు చెందిన మహిళా గెజిటెడ్ అధికారులు, ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

# గణాంక పరిశోధనకు సహకారం

**పహ్లే ఇండియా ఫౌండేషన్‌తో కేంద్ర గణాంక శాఖ అవగాహన ఒప్పందం**




**న్యూఢిల్లీ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్):** అధికారిక గణాంకాలు, పరిశోధన, సమాచార విశ్లేషణ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ గణాంక కార్యాలయం న్యూఢిల్లీకి చెందిన పహ్లే ఇండియా ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సామర్థ్యాల పెంపు, విజ్ఞాన పరస్పర మార్పిడికి కూడా ఈ ఒప్పందం దోహదపడనుంది.

మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ సౌరభ్ గార్గ్, డైరెక్టర్ జనరల్ పీఆర్ మేష్రామ్, పహ్లే ఇండియా ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ కుమార్, ప్రధాన గణాంక నిపుణుడు ఆశిష్ కుమార్ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేశారు. మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ సునీత భాస్కర్, ఫౌండేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు రవి పోఖర్నా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

పరస్పర ఆసక్తి ఉన్న అంశాల్లో ఉమ్మడి పరిశోధన, సమాచార విశ్లేషణ, సామర్థ్యాల పెంపు, విజ్ఞాన మార్పిడికి విస్తృత కార్యాచరణ చట్రాన్ని ఈ ఒప్పందం అందిస్తుంది. మంత్రిత్వ శాఖ ప్రాధాన్యాలకు అనుగుణంగా నిర్దిష్ట సహకార కార్యక్రమాలను చేపట్టనున్నారు. కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, పహ్లే ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణాంక పరిశోధన, సమాచార విశ్లేషణలో సహకారానికి ఒప్పందం

**పహ్లే ఇండియా ఫౌండేషన్‌తో చేతులు కలిపిన జాతీయ గణాంక కార్యాలయం**



**న్యూఢిల్లీ, అక్టోబరు 8 (ట్రైనెట్ న్యూస్):** అధికారిక గణాంకాలు, పరిశోధన, సమాచార విశ్లేషణ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసేందుకు జాతీయ గణాంక కార్యాలయం న్యూఢిల్లీకి చెందిన పహ్లే ఇండియా ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ కార్యాలయం సామర్థ్యాల పెంపు, విజ్ఞాన మార్పిడిలోనూ ఫౌండేషన్‌తో కలిసి పనిచేయనుంది.మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ సౌరభ్ గార్గ్, డైరెక్టర్ జనరల్ పీఆర్ మేష్రామ్, ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ కుమార్, ప్రధాన గణాంక నిపుణుడు ఆశిష్ కుమార్ సమక్షంలో ఒప్పందం కుదిరింది. మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ సునీత భాస్కర్, ఫౌండేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు రవి పోఖర్నా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.పరస్పర ఆసక్తి ఉన్న అంశాల్లో పరిశోధన, సమాచార విశ్లేషణ, సామర్థ్యాల పెంపు, విజ్ఞాన మార్పిడికి ఈ ఒప్పందం విస్తృత కార్యాచరణ చట్రాన్ని అందిస్తుంది. మంత్రిత్వ శాఖ ప్రాధాన్యాలకు అనుగుణంగా నిర్దిష్ట ఉమ్మడి కార్యక్రమాలను చేపట్టనున్నారు. కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, పహ్లే ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలిగా భాగ్యలక్ష్మి నియామకం...



**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 08 :** భారతీయ జనతా పార్టీ తెలంగా ణ రాష్ట్ర మహిళా మోర్చా కార్య వర్గ సభ్యురాలిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లాకు చెందిన సిహెచ్ భాగ్యలక్ష్మి నియమితులయ్యా రు. ఈ మేరకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ సందర్భంగా గురువారం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్రంలో బిజెపిని మరిం తగా బలోపేతం చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గా నియమించిన కేంద్ర మంత్రి కిష న్ రెడ్డికి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావుకి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డికి, నల్లకుంట డివిజన్ మాజీ కార్పొరేటర్ వై అ మృతలకు భాగ్యలక్ష్మి ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభానికి రాష్ట్రం సిద్ధం

**రాష్ట్ర, కేంద్ర వాటాలతో వ్యవసాయ యాంత్రీకరణ పథకం లబ్ధిదారుల ఎంపికపై కేంద్ర మార్గదర్శకాల కోసం ఎదురుచూపులులి**
**చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ యాంత్రీకరణ పథకం: మంత్రి తుమ్మలలి**
**-రైతుకు నచ్చిన కంపెనీ నుంచి వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేసే వెసులుబాటు**
**-సబ్సిడీ నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ**
**-ఎస్సీ, ఎస్టీ రైతులకు 60 శాతం.. బీసీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ**
**-ఎఫ్‌పీఓలను కస్టమ్ హైరింగ్ సెంటర్లుగా వినియోగించే అవకాశాలపై అధ్యయనం చేయాలి: మంత్రి తుమ్మల**
**-రైతుల అభిప్రాయాలతో యాంత్రీకరణ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలి: మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, అక్టోబర్ 8:** గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పక్కన పెట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2025-26 సంవత్సరం నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించి అమలు చేస్తున్నామని చెప్పారు. 2025-26 సంవత్సరానికి పథకం కోసం రూ.71 కోట్లు కేటాయించగా, రూ.63 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రైతులకు మరింత విస్తృతంగా యాంత్రీకరణ ప్రయోజనాలు అందించేందుకు 2026-27 సంవత్సరానికి రూ.147.99 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర, కేంద్ర వాటాలతో పథకం అమలుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టామని, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేయాల్సిన మార్గదర్శకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోందని చెప్పారు. కేంద్ర మార్గదర్శకాలు అందిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టి, రైతులకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**రైతుకు నచ్చిన కంపెనీ నుంచి పరికరం కొనుగోలు చేసే అవకాశం**

రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాన్ని తమకు నచ్చిన ఎంప్యానెల్ చేసిన కంపెనీ వద్ద కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం పథకం ద్వారా లబ్ధి పొందే రైతు ఒక నిర్దిష్ట సంస్థ లేదా ఎంపిక చేసిన సరఫరాదారుడి వద్ద నుంచే పరికరం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి లేకుండా, రైతుకు మరింత స్వేచ్ఛ ఉండే విధంగా విధానాన్ని రూపొందించాలని తెలిపారు. సబ్సిడీ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమలు చేయనుండటం వల్ల రైతులు కూడా వ్యవసాయ పరికరం కొనుగోలు చేసే ముందు వివిధ కంపెనీల ధరలను, నాణ్యతను పరిశీలించి, తక్కువ ధరకు మంచి నాణ్యత కలిగిన పరికరం ఎక్కడ లభిస్తే అక్కడే కొనుగోలు చేసుకోవాలని మంత్రి సూచించారు. దీనివల్ల ప్రభుత్వ సబ్సిడీ సద్వినియోగం కావడంతో పాటు, ఎక్కువ మంది రైతులకు యాంత్రీకరణ పరికరాలు అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు 60 శాతం, బీసీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ అందుతుందని మంత్రి తెలిపారు. సబ్సిడీ నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధానం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గడంతో పాటు, పథకంలో పారదర్శకత పెరుగుతుందని మంత్రి అన్నారు.

**37 రకాల వ్యవసాయ పరికరాలు...**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించేందుకు ప్రస్తుతం 37 రకాల వ్యవసాయ పరికరాలను ఖరారు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో పథకం పరిధిలో 19 రకాల పరికరాలు మాత్రమే ఉండేవని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం పరికరాల సంఖ్యను 37 రకాలకు పెంచినట్లు చెప్పారు.

ఇందులో పవర్ టిల్లర్, బ్యాటరీ ఆపరేటెడ్ ఎలక్ట్రిక్ టిల్లర్/వీడర్, డిస్క్ ప్లౌ, కల్టివేటర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, రోటో-పుడ్లర్, రివర్సిబుల్ ఎంబీ ప్లౌ, సబ్ సాయిలర్, బండ్ ఫార్మర్, సీడ్-కం-ఫెర్టిలైజర్ డ్రిల్, మల్టీ క్రాప్ ప్లాంటర్, రైజ్డ్ బెడ్ ప్లాంటర్, పోస్ట్ హోల్ డిగ్గర్, ప్లాస్టిక్ మల్చ్ లేయింగ్ మెషిన్, ఫెర్టిలైజర్ బ్రాడ్‌కాస్టర్, రిడ్జ్ ఫరో ప్లాంటర్, ట్రాక్టర్ ఆపరేటెడ్ స్లాషర్, పవర్ వీడర్, మాన్యువల్ నాప్‌సాక్ స్ప్రేయర్, పవర్ నాప్‌సాక్ స్ప్రేయర్, ట్రాక్టర్ ఆపరేటెడ్ స్ప్రేయర్, కిసాన్ డ్రోన్, కంబైన్ హార్వెస్టర్, మైజ్ కంబైన్ హార్వెస్టర్, మల్టీ క్రాప్ థ్రెషర్, విన్నోయింగ్ ఫ్యాన్, మైజ్ షెల్లర్, టెలిస్కోపిక్ హార్వెస్టింగ్ పోల్స్, పసుపు బాయిలర్, పసుపు పాలిషర్, ప్యాడీ మొబైల్ డ్రైయర్, స్ట్రా బేలర్, రోటరీ ష్రెడర్, మల్చర్, రోటరీ స్ట్రా స్లాషర్, బ్రష్ కట్టర్ ఉన్నాయి. రైతుల అవసరాలు, సాగు విధానాల్లో వస్తున్న మార్పులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని పథకం అమలు మధ్యలో కూడా రైతులకు ఉపయోగపడే కొత్త వ్యవసాయ పరికరాలను చేర్చుకునేలా విధానాలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**యాంత్రీకరణలో ఎఫ్‌పీఓలకు కీలక పాత్ర...**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలులో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లను (ఎఫ్‌పీఓలను) భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని ఎఫ్‌పీఓల నుంచి సలహాలు, సూచనలు తీసుకుని, వాటిని పథకం అమలులో ఎలా ఉపయోగించుకోవచ్చో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

చిన్న, సన్నకారు రైతులు ప్రతి వ్యవసాయ పరికరాన్ని సొంతంగా కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, ఎఫ్‌పీఓల ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వ్యవసాయ పరికరాలను రైతులకు అద్దెకు అందించే అవకాశాన్ని పరిశీలించాలని మంత్రి ఆదేశించారు.

ఒక్క రైతు ఖరీదైన యంత్రాన్ని కొనుగోలు చేయడం కంటే, ఒక ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో పరికరాలను అందుబాటులో ఉంచి అవసరమైన సమయంలో రైతులకు అద్దెకు అందిస్తే, తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది రైతులు యాంత్రీకరణ ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు.

**రైతుల అభిప్రాయాలనూ సేకరించాలి..**

వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు రైతుల అభిప్రాయాలను కూడా తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలిపారు. వచ్చే మంగళవారం నిర్వహించే 'రైతు నేస్తం' కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ఎఫ్‌పీఓల ప్రతినిధులతో మాట్లాడి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు.

రైతుల నుంచి వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకుని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, రైతులకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి తుది రూపం ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# ఏపీలో పెట్టుబడులే లక్ష్యం.. ఎంఓయూలను సాకారం చేస్తాం-సీఎం చంద్రబాబు




**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, అక్టోబర్ 08:** ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీకి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఎంఓయూలను సాకారం చేసే అంశంపై ఎక్కువ దృష్టిసారించామని పారిశ్రామికవేత్తలకు వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలను త్వరలో ప్రారంభించనున్నట్టు స్పష్టం చేశారు. బిల్డ్ ఏపీ నినాదంతో పని చేస్తున్నామని ప్రకటించారు.

**ప్రధాని పాత్ర అత్యద్భుతం..**

25 ఏళ్లుగా నిరంతరాయ ప్రజాసేవలో ఉన్న ప్రధాని మోదీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ ఇన్‌ఫ్రాను దేశంలో తీసుకురావటంలో ప్రధాని మోదీది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. అత్యద్భుతమైన రోడ్ నెట్‌వర్క్ కలిగిన భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. రైల్వే నెట్‌వర్క్‌లోనూ దేశం కీలక స్థానంలో ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే, రోడ్ నెట్‌వర్క్ కలిగి ఉన్న బలమైన దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దుతున్నారని వివరించారు. రక్షణ పరంగా అత్యంత భద్రత కలిగిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడంలో ప్రధాని పాత్ర అత్యద్భుతమని కొనియాడారు.

**బిల్డ్ ఏపీ నినాదంతో..**

టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో కీలకంగా ఉన్న భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలకు సారథ్యం వహిస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ఏపీకి చేయూత ఇవ్వటంలో కేంద్రం, ప్రధాని మోదీ ముందున్నారని అన్నారు. పోలవరం, అమరావతి రాజధాని ప్రాజెక్టులతో పాటు వేర్వేరు ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందిస్తున్నారని చెప్పారు. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో సెమీ కండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. బిల్డ్ ఏపీ అనే నినాదంతో పని చేస్తున్నామని చెప్పారు. ఏపీలో సంపద సృష్టించటంతో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. గతేడాది నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.50 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయని.. గడచిన 28 నెలల్లో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని అన్నారు. ఎంఓయూలకు మాత్రమే పరిమితం కావటం లేదని.. వాటిని పెట్టుబడులుగా మలిచేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

**నదుల అనుసంధానంతో నీటి కొరతే రాదు..**

గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్ లాంటి ప్రముఖ కంపెనీలు ఏపీకి వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. గతేడాది ప్రకటించిన మేరకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను నవంబరు 12,13 తేదీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. పెట్టుబడులకు అడ్డంకిగా ఉన్న నాలా యాక్టును రద్దు చేసేశామని చెప్పారు. గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు కలిస్తే ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు నీటి కొరతే రాదని వెల్లడించారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయాలని నిర్దేశించుకున్నామని... సౌత్ ఈస్ట్ ఏషియాకు గేట్ వేగా ఏపీని మార్చటమే లక్ష్యమని స్పష్టం చేశారు. దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు మజగావ్ డాగ్ యార్డ్ లిమిటెడ్ ముందుకు వచ్చిందన్నారు. మచిలీపట్నంలో గోవా షిప్ యార్డు సంస్థ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అంగీకరించిందన్నారు. డ్రోన్, ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లను కూడా తిరుపతి, లేపాక్షి, కొప్పర్తిలో ఏర్పాటు చేశామని తెలిపారు.

**వాటిని అమలు చేసేందుకు ఏపీ సిద్ధం..**

5వ తరం ఫైటర్ జెట్ ప్రాజెక్టును కూడా రక్షణశాఖ రాయలసీమలో ప్రారంభించిందని చంద్రబాబు తెలిపారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీలో ఇప్పటికే 110 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తిపై ఒప్పందాలు కుదిరాయని, గ్రీన్ ఎనర్జీ ట్రాన్స్ మిషన్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రగతిలో ఉపయోగపడే ఏ విధానాన్నైనా తక్షణం అమలు చేయడానికి ఏపీ సిద్ధంగా ఉందని ప్రకటించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను ఏఐ సహా పారిశ్రామిక, వాణిజ్యవేత్తలుగా తయారు చేసేలా పాఠ్యాంశాలను రూపొందిస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులను స్వయం బ్రాండ్ పేరుతో అంతర్జాతీయ మార్కెట్లకు ప్రమోట్ చేస్తామన్నారు. డేటా లేక్ లాంటి వ్యవస్థల ద్వారా ఏఐ స్టాక్ లాంటి సాంకేతికతో వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. జీఎస్టీ పన్నుల వసూళ్లలో ఏఐ స్టాక్ అమలు చేయటం ద్వారా రాష్ట్రానికి ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు.

**బ్లూ ఎకానమీలో ఏపీ కీలకం..**

వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో ఉన్న అపారమై అవకాశాలను అందిపుచ్చుకునేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. బ్లూ ఎకానమీలో ఏపీ కీలకంగా ఉందని.. అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి మొదలవుతాయన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్ ద్వారా వివిధ రంగాల్లో నాయకత్వాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విశాఖ లాంటి డెస్టినేషన్లకు చేరుకునేలా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిందన్నారు. బాపట్ల లాంటి అద్భుతమైన తీర ప్రాంతాలు ఏపీలో అందుబాటులో ఉన్నాయన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుల నిర్వహణ కోసం కేంద్రం అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ప్రిత్విరాజ్ యోధాస్ జట్టులో అంతర్జాతీయ ఆర్చర్లు

**ట్యాంక్‌బండ్ మారియట్‌లో జట్టు వివరాలు వెల్లడించిన రణదీప్ హుడా, లిన్ లైష్రామ్**




**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, అక్టోబర్ 8:** ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్--2 కోసం ఎబిక్స్ గ్రూప్ మద్దతుతో, నటులు రణదీప్ హుడా, లిన్ లైష్రామ్ సహ యాజమాన్యంలో ఉన్న ప్రిత్విరాజ్ యోధాస్ ఎనిమిది మంది సభ్యుల జట్టును ప్రకటించింది. గురువారం ట్యాంక్‌బండ్‌లోని మారియట్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో జట్టు వివరాలను వెల్లడించారు.

జట్టులో ప్రపంచ నంబర్--1 కాంపౌండ్ ఆర్చర్ ఆండ్రియా బెసెర్రా, నంబర్--3 రికర్వ్ ఆర్చర్ మాటియాస్ గ్రాండేతో పాటు అభిషేక్ వర్మ, కీర్తి శర్మ, తిరుమూరు గణేష్ మణి రత్నం, గాథా ఆనంద్రావ్ ఖడకే, రాజ్ కౌర్, జుయెల్ సర్కార్ ఉన్నారు. కాంపౌండ్, రికర్వ్ విభాగాల్లో పురుషులు, మహిళలకు సమాన ప్రాతినిధ్యం కల్పించారు.

టైటిల్ లక్ష్యంగా బరిలోకి గత సీజన్‌లో తృటిలో టైటిల్‌ను చేజార్చుకున్నామని, ఈసారి బలమైన భారతీయ, అంతర్జాతీయ ఆర్చర్లతో జట్టును సిద్ధం చేశామని రణదీప్ హుడా, లిన్ లైష్రామ్ తెలిపారు. ఈసారి టైటిల్ గెలవడమే లక్ష్యమన్నారు.

హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 8 నుంచి 18 వరకు ఏపీఎల్ సీజన్--2 పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఆరు ఫ్రాంచైజీలకు చెందిన 48 మంది ఆర్చర్లు పాల్గొంటారని వెల్లడించారు. టాప్--4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకోగా, ఈ నెల 18న ఫైనల్ జరగనుందని తెలిపారు.

# విదేశాల్లోనూ వెలుగుతున్న తెలంగాణ సంస్కృతి : స్పీకర్ ప్రసాద్ కుమార్



**స్విట్జర్లాండ్, త్రినేత్ర న్యూస్,** అక్టోబర్ 8: విదేశాల్లో స్థిరపడినా మాతృభాషను, మన సంస్కృతి, సాంప్రదాయాలను మరువకుండా కాపాడుతుండడం అందరూ హర్షించదగ్గ విషయమని తెలంగాణ శాసనసభ సభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. చిన్న పిల్లలకు తెలుగు భాష నేర్పిస్తూ, బతుకమ్మ, బోనాలు వంటి ఉత్సవాలను నిర్వహిస్తూ భాషా సంస్కృతిని స్విట్జర్లాండ్ లో ఇనుమడింపజేయడం భావితరాలకు ఆదర్శమన్నారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ ) ఆధ్వర్యంలో చేపట్టిన విదేశీ అధ్యయన పర్యటనలో భాగంగా తెలంగాణ శాసన వ్యవస్థ ప్రతినిధుల బృందం స్విట్జర్లాండ్ లోని బెర్న్ సిటీలో పర్యటించింది. స్పీకర్ మిత్రులు బ్రహ్మానంద రెడ్డి బావిగడ్డ ఆహ్వానం మేరకు అక్కడి ప్రవాస తెలుగు భారతీయులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ అధికారిక వెబ్ సైట్ ను స్పీకర్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ ఏడాది బతుకమ్మ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. ఆ తర్వాత ప్రవాస తెలుగు సంఘం ప్రతినిధులతోనూ మాట్లాడారు. స్విట్జర్లాండ్ లో నిర్మించబోయే శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ గురించి స్పీకర్ బృందానికి స్విట్జర్లాండ్ తెలుగు సంఘం ప్రతినిధులు తెలియజేశారు. టెంపుల్ నిర్మాణానికి అవసరమయ్యే నిధులు, సహాయ సహకారాల గురించి తప్పకుండా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రతినిధులతో మాట్లాడి.. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని స్పీకర్ ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.

బతుకమ్మ ఉత్సవం అనేది కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళా శక్తికి, ప్రకృతితో మమేకమైన జీవనానికి ప్రతీక అని స్పీకర్ ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఇలా ప్రతి ఏటా స్విట్జర్లాండ్ లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు సంఘం ప్రతినిధులను స్పీకర్ బృందం అభినందించింది.

ఈ నెల 24వ తేదీన స్విట్జర్లాండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని స్పీకర్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ , శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, శాసనమండలి కార్యదర్శి నరసింహాచార్యులు , స్పీకర్ ఓఎస్డీ వెంకటేశం, స్విట్జర్లాండ్ తెలుగు సంఘం అధ్యక్షులు కిరణ్ వేదాంతం కార్యదర్శి హరి ప్రసాద్, ఈసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గరిటె తిప్పి.. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని

**ఎస్సీ బాలుర వసతిగృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**వంటగదిలోకి వెళ్లి భోజన తయారీ పరిశీలన.. విద్యార్థులతో ముఖాముఖి**
**భవనానికి వెంటనే మరమ్మతులు.. విద్యార్థులను తాత్కాలికంగా తరలించాలని ఆదేశం**

**కరీంనగర్: అక్టోబర్ 8**

విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్వయంగా వంటగదిలోకి వెళ్లారు. కరీంనగర్‌లోని కార్ఖానాగడ్డ ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహాన్ని గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె.. హాస్టల్‌లోని సౌకర్యాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

వసతిగృహంలోని గదులు, పరిసరాలు, వంటగది, ఇతర సౌకర్యాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగదిలో భోజనం తయారవుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. కూర వండుతున్న సమయంలో గరిటె పట్టుకుని కలియబెట్టడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. భోజనం నాణ్యత, వంటకు ఉపయోగిస్తున్న పదార్థాలు, పరిశుభ్రత తదితర అంశాలను వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భోజనం విషయంలో నాణ్యతతో రాజీ పడకూడదని సూచించారు. వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

హాస్టల్‌లోని విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. భోజనం, తాగునీరు, వసతి, ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

**భవనానికి వెంటనే మరమ్మతులు**

హాస్టల్ భవనం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్.. అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యార్థులను ప్రత్యామ్నాయ వసతి

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం అక్టోబర్ 09, 2026
www.trinetnews.com

# ప్రజా ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో చారిత్రాత్మక ప్రగతి

**32 నెలల్లో రూ.39,951 కోట్ల వ్యయం -- అభివృద్ధి, సంక్షేమం, నిరంతర విద్యుత్ సరఫరాలో తెలంగాణకు జాతీయ గుర్తింపు**

**హైదరాబాద్ అక్టోబర్ 8**

సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో విద్యుత్ రంగానికి కొత్త దిశ

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణలో విద్యుత్ రంగాన్ని కేవలం సరఫరా వ్యవస్థగా కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కీలక రంగంగా భావిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి పర్యవేక్షణలో రాష్ట్ర విద్యుత్ రంగం వేగవంతమైన పురోగతిని సాధిస్తోంది.

2023 డిసెంబర్‌లో ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు, రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు, గృహ వినియోగదారులకు ఉపశమనం కల్పించేందుకు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం విద్యుత్ రంగంపై భారీగా పెట్టుబడులు పెట్టింది. గత 32 నెలల కాలంలో విద్యుత్ రంగంపై మొత్తం రూ.39,951 కోట్లు వ్యయం చేయడం ఈ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం.

ఈ మొత్తంలో రూ.7,257 కోట్లు విద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి, రూ.32,694 కోట్లు సంక్షేమ పథకాల అమలుకు వెచ్చించబడడం విశేషం. ఒకవైపు విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తూనే, మరోవైపు ప్రజలపై ఆర్థిక భారం పడకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ప్రభుత్వం అభివృద్ధి--సంక్షేమ సమతుల్యతను విజయవంతంగా కొనసాగిస్తోంది.

రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్‌ను విజయవంతంగా ఎదుర్కొన్న తెలంగాణ

దేశవ్యాప్తంగా వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం, తీవ్రమైన ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న పారిశ్రామికీకరణ కారణంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. అనేక రాష్ట్రాలు విద్యుత్ కొరత, కోతలు, సరఫరా సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో తెలంగాణ మాత్రం రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ నిరంతర సరఫరాను కొనసాగిస్తోంది.

వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, ఐటీ రంగం, గృహ వినియోగం అన్ని రంగాల్లో విద్యుత్ అవసరాలు పెరిగినప్పటికీ



ముందస్తు ప్రణాళిక, మౌలిక సదుపాయాల విస్తరణ, నెట్‌వర్క్ బలోపేతం కారణంగా తెలంగాణ విద్యుత్ రంగం ఎలాంటి సంక్షోభ పరిస్థితులు లేకుండా సమర్థవంతంగా పనిచేస్తోంది.

మౌలిక సదుపాయాల అభివృద్ధిలో అపూర్వ పురోగతి

ప్రజా ప్రభుత్వం విద్యుత్ రంగ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.

డిసెంబర్ 2023 నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలో 174 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 713 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు మరియు సామర్థ్య పెంపు పనులు, 1,09,897 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా 40,282 కిలోమీటర్లకు పైగా కొత్త విద్యుత్ లైన్లు నిర్మించబడ్డాయి.

ఈ పనుల ఫలితంగా లో-వోల్టేజ్ సమస్యలు తగ్గడం, ఓవర్‌లోడింగ్ నివారణ, ట్రిప్పింగ్ తగ్గడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ నాణ్యత మెరుగుపడడం వంటి సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందేలా నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తున్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తోంది. రాష్ట్రంలోని 29.73 లక్షల మంది రైతులకు రూ.26,935.83 కోట్ల విలువైన ఉచిత విద్యుత్ రాయితీ అందించడం దేశంలోనే ఒక విశేషమైన కార్యక్రమంగా నిలిచింది.

రైతులు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సాగు కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తోంది. కొత్త వ్యవసాయ కనెక్షన్ల మంజూరు, వ్యవసాయ ఫీడర్ల బలోపేతం, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం బలమైన పునాది వేసింది.

ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 2,54,247 కొత్త వ్యవసాయ కనెక్షన్లు విడుదల చేయడం రైతు పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తోంది.

గృహజ్యోతి -- కుటుంబాలకు ఆర్థిక భరోసా

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పిస్తోంది. ఈ పథకం ద్వారా 54.34 లక్షల కుటుంబాలకు రూ.5,067.36 కోట్ల ప్రయోజనం అందింది.

పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. విద్యుత్ వినియోగం ప్రతి కుటుంబానికి అవసరమైన ప్రాథమిక సేవగా మారిన ఈ సమయంలో గృహజ్యోతి పథకం ప్రజలకు పెద్ద అండగా నిలుస్తోంది.

బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. అదేవిధంగా ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్, నాయీ బ్రాహ్మణులు, రజకులకు ప్రత్యేక రాయితీలు అమలు చేస్తోంది.

ఈ కార్యక్రమాల ద్వారా లక్షలాది కుటుంబాలు, వేలాది విద్యా సంస్థలు ప్రత్యక్షంగా లబ్ధి పొందుతున్నాయి. విద్యుత్ సేవలను సంక్షేమంతో అనుసంధానించిన ఈ విధానం ప్రజా ప్రభుత్వ ప్రత్యేకతగా నిలుస్తోంది.

ప్రజా ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కేవలం సరఫరా వ్యవస్థగా కాకుండా అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయాభివృద్ధికి పునాదిగా భావిస్తోంది. అందుకే రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది.

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి నిరంతర పర్యవేక్షణతో తెలంగాణ విద్యుత్ రంగం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోంది. రాబోయే రోజుల్లో మరిన్ని సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల అమలు, నెట్‌వర్క్ బలోపేత కార్యక్రమాల ద్వారా ప్రతి వినియోగదారునికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ వెల్లడించింది.

# రైతులు ఖ్రూలుగా ఏర్పడి సమిష్టి శక్తితో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవాలి

**ఎగుమతి స్థాయి నాణ్యత సాధించేలా వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పెంచాలి: రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి**
**ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**హైదరాబాద్ అక్టోబర్ 08,**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, వ్యవసాయంపై ఆధారపడి స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను పెంచి ఎగుమతి స్థాయి నాణ్యత (జుఇజూశీ ౯ఋఖ్రీ౯ఎ) సాధించేలా రైతులు కృషి చేయాలని అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అనంత మారుతి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళాకు కోదండ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులు లిరైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఖ్రూం)లిగా ఏర్పడి సమిష్టి విధానంలో వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్ కార్యకలాపాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. రైతులు సంఘటితంగా పనిచేయడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు మార్కెటింగ్‌లో మెరుగైన అవకాశాలను పొందవచ్చని పేర్కొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (మీఖ్రూ) కల్పించడం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను క్షేత్రస్థాయిలో అమలు చేయడం వంటి రైతులకు సంబంధించిన కీలక అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని చైర్మన్ తెలిపారు.



ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపిక, సాగు విధానాల్లో తగిన మార్పులు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలు, సలహాలను పాటించాలని కోరారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో రైతాంగానికి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత**

మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి నాణ్యతతో పాటు దిగుబడులను పెంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలు, సలహాలను పాటించాలని ఎమ్మెల్యే సూచించారు.

**తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలకు ప్రాధాన్యత**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితుల కారణంగా భూగర్భ జలాల లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యుత్ సరఫరాపై కూడా ప్రభావం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉన్న వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

రైతులు ఖ్రూలను ఏర్పాటు చేసుకొని వాటిని బలోపేతం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు రైతులకు పంటల సాగు విధానాలు, ఆధునిక సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, ప్రత్యామ్నాయ పంటలు, ఎల్‌నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కిసాన్ మేళా ప్రాంగణంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి, రైతులకు శాఖల వారీగా అందుబాటులో ఉన్న పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు సేవలపై సమాచారం అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ గోనెల శ్రీనివాస్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# 21 సర్కిళ్లలో “బస్తీబాట”

**హైదరాబాద్, అక్టోబర్ 8:**

21 సర్కిళ్లలో “బస్తీబాట” కార్యక్రమం విజయవంతం

ప్రజల వద్దకే వెళ్లి విద్యుత్ సమస్యల పరిష్కారానికి టీజీఎస్పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు

సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత నిర్వహణ పనులు

ప్రజలకు నాణ్యమైన, నిరంతర మరియు సురక్షిత విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “బస్తీబాట” కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. సంస్థ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు 21 సర్కిళ్ల పరిధిలో అధికారులు, సిబ్బంది నేరుగా బస్తీలు, గ్రామాలు, కాలనీలకు వెళ్లి విద్యుత్ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ భద్రత, నిర్వహణ, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, యార్డ్ క్లీనింగ్, చెట్ల కొమ్మల తొలగింపు, క్రీపర్స్ తొలగింపు, విద్యుత్ లైన్ల మరమ్మతులు, లో వోల్టేజ్ సమస్యల పరిష్కారం, స్పేసర్ల ఏర్పాటు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టారు.

సిద్దిపేట సర్కిల్ పరిధిలోని తునికిబొల్లారం గ్రామంలో డీఈ (ఆపరేషన్) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి విద్యుత్ సమస్యలపై చర్చించి పరిష్కార చర్యలు చేపట్టారు. అలాగే ములుగు ఉపవిభాగంలో గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సూచనలు స్వీకరించారు.




హైదరాబాద్ మెట్రో జోన్ పరిధిలోని సైదాబాద్, శంకర్‌మఠ్, లంగర్‌హౌస్, అస్మాన్‌గఢ్, లాల్‌బజార్, బైరామల్‌గూడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ భద్రతకు సంబంధించిన పనులు చేపట్టారు. డీటీఆర్ యార్డుల శుభ్రపరిచే కార్యక్రమాలు, క్రీపర్స్ తొలగింపు, చెట్ల కొమ్మల కత్తిరింపు, ఎల్‌టీ లైన్ స్పేసర్ల ఏర్పాటు, డీటీఆర్ నిర్వహణ పనులు పూర్తి చేశారు.

మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, నారాయణరావుపేట, సూర్యాపేట, నల్గొండ, మోత్కూర్, త్రిపురారం తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు, లో వోల్టేజ్ సమస్యల పరిష్కారం, సింగిల్ ఫేజ్ డీటీఆర్‌ల ఛార్జింగ్, సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు భూసర్వేలు కూడా నిర్వహించారు.



ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, లైన్లు, డీటీఆర్‌ల స్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణ, విద్యుత్ పరికరాల నిర్వహణ, డీటీఆర్‌ల సంరక్షణపై అధికారులు ప్రత్యేక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సంస్థ అధికారులు మాట్లాడుతూ, ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించడం బస్తీబాట -- ప్రజాబాట కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యుత్ సరఫరాలో నాణ్యత పెంపు, అంతరాయాల తగ్గింపు, భద్రతా ప్రమాణాల మెరుగుదల, వినియోగదారుల సంతృప్తి సాధన కోసం ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత

# శరన్నవరాత్రి మహోత్సవాల కోసం ముస్తాబైన నగునూరు శ్రీ దుర్గా భవాని ఆలయం..

**కరీంనగర్ అక్టోబర్ 8**

-కరీంనగర్ ప్రకాశం గంజ్ నుండి నగునూరు వరకు ఘనంగా శోభాయాత్ర
-అమ్మవారికి 8 కిలోల బంగారు ఆభరణాలు - భక్తుల భాగస్వామ్యానికి పిలుపు

కరీంనగర్ శివారులోని నగునూరు గ్రామంలో విరాజిల్లుతున్న ప్రసిద్ధ శ్రీ పరివార సమేత శ్రీ దుర్గా భవాని దేవాలయం (శంకర మఠం) శరన్నవరాత్ర మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్ , దేవాలయ వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు గురువారం రోజున దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంగల లక్ష్మణ్ మాట్లాడారు.

లిశృంగేరి పీఠాధిపతుల పట్టు వస్త్రాలతో ఘనంగా శోభాయాత్ర

లి శ్రీశ్రీశ్రీ శృంగేరి పీఠాధిపతులచే అందించబడిన పట్టు వస్త్రాలు మంత్ర అక్షింతలతో గురువారం సాయంత్రం ఈ పవిత్ర శోభాయాత్ర ప్రకాశం గంజ్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నుండి బయలుదేరి శ్రీ దుర్గా భవాని ఆలయం వరకు అత్యంత వైభవంగా కొనసాగుతుందని తెలిపారు.

అమ్మవారికి 8 కిలోల బంగారు ఆభరణాలు - భక్తుల భాగస్వామ్యానికి పిలుపు

నగునూరు శ్రీ దుర్గా భవాని ఆలయం అత్యంత మహిమాన్విత శక్తి ఆలయం కావడంతో, అమ్మవారి మూల విగ్రహమునకు 8 కిలోల బంగారంతో సంపూర్ణ బంగారు ఆభరణాలు (కవచాలు) తయారు చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించిందని, సమస్త భక్తులు అమ్మవారి కోసం తయారు చేస్తున్న బంగారు ఆభరణాల మహా యజ్ఞంలో భాగస్వాములై, తమకు తోచిన విధంగా కనీసం 1 గ్రాము బంగారం సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమ్మవారికి సమర్పించే బంగారం వల్ల ఆత్మశుద్ధి, పితృదోష నివారణ, సంతాన వృద్ధి, శ్రీ మహాలక్ష్మీ కటాక్ష సిద్ధి, సర్వపాప విముక్తి అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు .

. శరన్నవ రాత్రి మహోత్సవాల పూర్తి దైవ కార్యం.. (అక్టోబర్ 10 నుండి 21 వరకు)...

లిఅక్టోబర్ 10, 2026 (శనివారం) రోజున అమ్మవారికి సంపూర్ణ అభిషేకం, ధ్వజారోహణం

లి అక్టోబర్ 11, 2026 (ఆదివారం): ఉదయం 6:30 నుండి గురు వందనం, గోపూజ, పుణ్యాహవాచనం, గ్రహారాధన, కలశస్థాపన, చతుష్షష్టిచారపూజ, చండీహోమం, మంగళహారతి, కన్యా సువాసినీ పూజలు బ్రాహ్మీ అలంకరణ (హంస వాహనంతో) ,ప్రత్యేక అలంకరణలు

అక్టోబర్ 12 - 15 : సోమవారం మాహేశ్వరి అలంకరణ (నంది వాహనం), మంగళవారం కుమారీ అలంకరణ (నెమలి వాహనం), బుధవారం వైష్ణవీ అలంకరణ (గరుడ వాహనం), గురువారం లలిత త్రిపుర సుందరి అలంకరణ .

లి విశేష పూజలు (అక్టోబర్ 16 - 20): శుక్రవారం సరస్వతి అలంకరణ (మూలానక్షత్ర పూజ - హంస వాహనం), శనివారం ఇంద్రాణీ అలంకరణ (గజ వాహనం), ఆదివారం దుర్గా భవాని అలంకరణ (దుర్గాష్టమి, సద్దుల బతుకమ్మ - సింహ వాహనం), సోమవారం అన్నపూర్ణ అలంకరణ (మహార్నవమి), మంగళవారం విజయదుర్గా అలంకరణ (విజయదశమి - సాయంత్రం 5 గంటలకు శమీపూజ ,6 గంటలకు రామ్‌లీల). ..

లి అక్టోబర్ 21, 2026 (బుధవారం): అర్ధనారీశ్వర అలంకరణ, సింహ , నంది వాహన సేవలతో పాటు, ఉదయం 10 గంటలకు దుర్గాభవాని సుందరేశ్వరుల పట్టాభిషేకం రథోత్సవం నేత్రపర్వంగా నిర్వహించబడతాయని వివరించారు. సమస్త భక్తులు ఈ దేవి నవరాత్రి ఉత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం దక్షిణామ్నాయ శృంగేరి శ్రీ శారదా పీఠం పరివార సమేత శ్రీ దుర్గా భవాని దేవాలయం ఆలయ ఫౌండర్ , దేవాలయ వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తో పాటు శృంగేరి పీఠం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పిఏ మురళి కోరారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: మంత్రి అజారుద్దీన్

**ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తాం**



**హైదరాబాద్, అక్టోబర్ 8:**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలైన సీపీఐ, టీజేఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో మంత్రి అజారుద్దీన్ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వేలాది మంది పార్టీ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగుతోందని అజారుద్దీన్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కూడా ఈ పోరాటానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు.

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తప్పుడు మార్గాల్లో, ‘ఓట్ చోరీ’ ద్వారా అధికారంలోకి వచ్చిందని తాము ఆరోపిస్తున్నామని మంత్రి అన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న అనుమానాలు, ఆందోళనలు జాతీయ స్థాయిలో చర్చించాల్సిన అంశంగా మారాయని పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం పనితీరులో అవకతవకలు, అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తుందని అజారుద్దీన్ తెలిపారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కు సక్రమంగా లభించేలా చూడాల్సిన బాధ్యత ఉందని మంత్రి అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

నిరసన ర్యాలీ అనంతరం మంత్రి అజారుద్దీన్‌తో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నాయకులను పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**హైదరాబాద్ అక్టోబర్ 8**

ఓట్ల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారంటూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన ‘సేవ్ డెమోక్రసీ’ పిలుపులో భాగంగా టీపీసీసీ ఆధ్వర్యంలో ‘చలో లోక్ భవన్ (రాజ్ భవన్)’ ర్యాలీ నెక్లెస్ రోడ్‌లోని లిలిఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జూపల్లి కృష్ణారావు, వివేవెంకట్ స్వామి, అజారుద్దీన్ , వాకాటి శ్రీహరి, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మిక గర్జన

**హైదరాబాద్ అక్టోబర్ 8**
తెలంగాణ భవన్ లో టీబీజీకేఎస్, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశం అనంతరం మాజీ మంత్రి, బిఆర్ఎస్ఎల్పీ డిప్యూట్ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ బుధవారం నాడు సాయంత్రం 5 గంటలకు రామగుండంలో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మిక గర్జన పేరుతో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. అని తెలిపారు ఈ సభలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నదనీ కార్మికులే కాదు, అధికారులు నడి రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్న పరిస్థితి. అని లాభాల్లో పూర్తి వాటా అందించాలని, డిపెండెంట్ ఉద్యోగాలను మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులకు ఇవ్వాలని, వెంటనే సింగరేణి ఎన్నికలు నిర్వహించాలని, సింగరేణి బకాయిలు త్వరగా చెల్లించాలనేవి ప్రధాన డిమాండ్లు. అని వీటితో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చి మోసం చేసారు. వాటన్నింటిని అమలు చేయాలని డిమాండ్ తో సభ నిర్వహిస్తున్నాం. అని వెల్లడించారు దసరా ముందు లాభాలు డిక్లేర్ చేయడం, లాభాల్లో వాటా ఇవ్వడం ఆనవాయితీ.కానీ దసరా పండుగ వస్తున్నా, సింగరేణి లాభాలు డిక్లేర్ చేయలేదు, వాటాల గురించి చెప్పడం లేదు.రెండున్నరేండ్లుగా కాంగ్రెస్ సింగరేణి కార్మికులను మోసం చేసిందనీ కేసీఆర్ గారు అధికారంలో ఉన్నప్పుడు 32శాతం లాభాల వాటా ఇస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో కేవలం 16శాతమే ఇచ్చిందన్నారు మాటల్లో 33శాతం చెప్పి, నిజానికి ఇచ్చింది కేవలం 16శాతం వాటా మాత్రమే.వచ్చిన లాభాల్లో భవిష్యత్ అవసరాల పేరిట పక్కన బెట్టి వాటా పంచారనీ 2024--25లో ఇచ్చింది కేవలం 12.5శాతం మాత్రమే.అంటే సింగరేణి కార్మికులకు తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సంవత్సరం ఇంకా లాభాలు డిక్లేర్ చేయడం లేదు. వాటా తేల్చడం లేదు.అవినీతి, బంధుప్రీతి, పరిపాలన వైఫల్యం వల్ల సింగరేణి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందనీ విమర్శించారు 2022--23లో 2022 కోట్లు, 2023--24లో 4712 కోట్లు, 2024--25 6,394 కోట్లు లాభాలు వస్తే ఈ సంవత్సరం డిక్లేర్ చేయలేదు. మాకు అందుతున్న సమాచారం ప్రకారం 1800 కోట్లు కూడా మించదుఇంత దారుణంగా మూడు వంతులు లాభాలు తగ్గడం అంటే సింగరేణి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చుదీనికి కారణం ఎవరు. పరిపాలన వైఫల్యం కాదా?రేవంత్ తుగ్లక్ నిర్ణయాల వల్ల సింగరేణి లాభాలు పడిపోతున్న పరిస్థితి.కార్మికులు మాత్రం అద్భుతంగా పని చేస్తున్నారు.గతంలో ఔట్ పుట్ ఫర్ మ్యాన్ షిఫ్ట్ చూస్తే గతంలో 6.39 టన్నులు ఉంటే, ఈ ఏడాదికి 7.56కు పెరిగింది.కార్మికులు కష్టం చేసారు కానీ అడ్డగోలు నిర్ణయాలు సింగరేణిని నష్టాల బాట పట్టిస్తున్నాయి.సైట్ విజిట్ సర్టిఫికేట్ పెట్టడం, నెలల తరబడి టెండర్లు వాయిదా వేయడం, అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టడం, రేవంత్ బామ్మర్దికి టెండర్లు ఇవ్వడం వల్ల ఇదంతా జరిగిందనీ అవినీతి, బంధుప్రీతి వల్ల సింగరేణి ప్రొడక్షన్ తగ్గిన పరిస్థితి,.బిఆర్ఎస్ ప్రొడక్షన్ పెంచితే, కాంగ్రెస్ కాలంలో ప్రొడక్షన్ తగ్గింది.2023--24లో 70 మిలియన్ టన్నుల నుంచి 2025--26కు 58 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి తగ్గింది. 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గిందనీ ఆరోపించారు బిఆర్ఎస్ హయాంలో బొగ్గు ఉత్పత్తి పెరిగింది, కాంగ్రెస్ రాగానే ఎందుకు తగ్గింది భట్టి సమాధానం చెప్పాలనీ నిజాయితీగా పని చేసే అధికారులను మంచి డైరెక్టర్లను తొలగించారుసింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారు. అనేక రకాల స్కాంలు చేసారనీ మండిపడ్డారు సకాలంలో మైన్స్ ఓపెన్ చేయక, కాంట్రాక్టర్లకు పేమెంట్స్ ఇవ్వక నష్టాలకు వెళ్తున్నది.మీ చేతగాని తనం వల్ల, మీ నిర్వాకం వల్ల ఈ పరిస్థితి. అని రాష్ట్రంలో బొగ్గు లేక థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి ఆపేసారు.బొగ్గు లేక కరెంట్ ఉత్పత్తి చేయక రైతులు రోడ్లు మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నరన్నారు సింగరేణికి చెల్లింపులు 50వేల కోట్లు దాకా ఆగిపోయాయి.ప్రభుత్వం నుంచి జెన్కో నుంచి చెల్లింపులే లేవనీ వాటా పంచకుండా 6323 కోట్ల లాభాలను బ్యాంకుల్లో దాచి పెట్టారు. మరి 4వేల కోట్ల ఓడీ ఎందుకు తెస్తున్నరు.జీతాలు ఇవ్వాలంటే ఎందుకు అప్పులు తేవాల్సిన పరిస్థితి వచ్చింది.పదేండ్ల బిఆర్ఎస్ హయాంలో ప్రతి సంవత్సరంలో లాభాలు పెరిగాయి. కరోనా వచ్చిన లాభాలు తగ్గలేదు.కాంగ్రెస్ రాంగనే కార్మికుల వాటా ఎందుకు తగ్గింది, లాభాలు ఎందుకు తగ్గుతున్నాయి ప్రభుత్వం సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు జీవో 76 మేం తెచ్చినం అని అసెంబ్లీలో గొప్పలు చెప్పుకున్నరు. ఇంటి హక్కులు కార్మికులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ 2019లో జీవో ఇచ్చారు.కానీ పొంగులేటి గారు వైయస్ హయాంలో జీవో ఇచ్చినం అని చెప్పుకుంటున్నారనీ సింగరేణి ప్రాంతంలో 30వేల మందికి ఇండ్లకు రిజిస్ట్రేషన్ చేసి అప్పగించారు.కాంగ్రెస్ రాగానే జీవోను పక్కన బెట్టి నిషేధిత జాబితాలో పెట్టారు.ఒక్క మంచిర్యాలలోనే వేల జాగలు నిషేధిత జాబితాలో పెట్టారు.మూడేళ్లు ఏం చేయకుండా బిగ్ రిలీఫ్, కార్మికులకు శుభవార్త అంటున్నరు.మూడేళ్లు కార్మికుల ఉసురు పోసుకున్నందుకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు వెంటనే జీవో 76 కింద మిగిలిన కార్మికులకు సేల్ డీడ్ ద్వారా హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.బిఆర్ఎస్ హయాంలో వలే, కార్మికులకు ప్రతి నెలా 3 మెడికల్ బోర్డులు పెట్టి, డిపెండెంట్ ఉద్యాగాలు ఇవ్వాలి.కేసీఆర్ గారు 16వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చారు. 4వేల మందికి పరీక్ష నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చారు. మొత్తంగా 20వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారనీ డిపెండెంట్ ఉద్యోగాల మీద అప్రకటిత నిషేధాన్ని పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. అని సింగరేణిని ప్రైవేటీకరణ చేసే కుట్రలు, చర్యలను మానుకోవాలని, బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం.సింగరేణి కార్మికుల సమస్యల పట్ల బిఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతున్నదన్నారు కేంద్ర ప్రభుత్వం కూడా సింగరేణికి మైన్స్ కేటాయించాలని, సంస్థను కాపాడుకునేందుకు కేంద్ర బొగ్గు మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి గారు చొరవ చూపాలని కోరుతున్నాం. అని

40లక్షల బొగ్గు లేనిది ఉన్నట్లు చూపారు. మేం మాట్లాడితే బుకాయించారు. దీనిపై కేంద్రం చర్యలు మాత్రం తీసుకోలేదు. పెద్ద ఎత్తున కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజలు తరలి వచ్చి రామగుండంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. అని పేర్కొన్నారు



# పోలీస్ యూనిట్ల మెరుగైన పనితీరుతోనే జాతీయ స్థాయిలో రాణిస్తాం:

**డిజిపి సి.వి. ఆనంద్**

**- నేరాల దర్యాప్తు, నూతన క్రిమినల్ చట్టాల అమలులో వెనుకబడిన యూనిట్లతో డిజిపి ప్రత్యేక సమీక్ష**

**- నూతన చట్టాల అమలులో వేగం పెంచాలి**

**- నేరాల నియంత్రణలో పనితీరు మెరుగుపడాలి: డీజీపీ**

**- ఈ-సాక్ష్య, న్యాయస్రృతి ఈ-సమన్ల, జీరో ఎఫ్ఐఆర్, దర్యాప్తు పై దృష్టి**

**హైదరాబాద్, అక్టోబరు 8:**
నూతన క్రిమినల్ చట్టాల అమలులో వెనుకబడిన పోలీసు యూనిట్లు పనితీరు మెరుగుపర్చుకోవాలని రాష్ట్ర డిజిపి సి. వి. ఆనంద్ సూచించారు. నూతన చట్టాల అమలుతోపాటు నేరాల నియంత్రణ, దర్యాప్తు నాణ్యత, నేర నిరూపణ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ ర్యాంకింగ్‌లో వెనుకబడిన యూనిట్ల కమిషనర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో డిజిపి సి. వి. ఆనంద్ గురువారం సీఐడీ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

పనితీరులో మెరుగుదల సాధిస్తేనే జాతీయస్థాయిలో మెరుగైన ర్యాంకు సాధ్యమవుతుందని డిజిపి సూచించారు. గతంలో ఈగల్ ఫోర్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోపై నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో పలు సూచనలు, జాగ్రత్తలు సూచించడం, వాటిని అమలు చేయడం ద్వారా ఈగల్ , సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగాలు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గుర్తింపు సాధించాయని పేర్కొన్నారు. ఈగల్ ఫోర్స్ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలవడంతోపాటు, సైబర్ నేరాల నియంత్రణలోనూ తెలంగాణ జాతీయస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి దేశానికి ఆదర్శంగా నిలిచిందని డిజిపి కొనియాడారు. ఇదే విధంగా ఇతర అంశాల్లోనూ రాష్ట్రం ముందంజలో నిలవాలంటే క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ లోపాలను గుర్తించి, సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు.

ఆరు అంశాలపై సమీక్ష

కేసుల పరిష్కారం, లైంగిక నేరాల ట్రాకింగ్ వ్యవస్థ, పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర విచారణ, నేర జరిగిన చోట ఎఫ్ఐఆర్ నమోదు, ఈ-సాక్ష్య తదితర అంశాలపై యూనిట్ల వారీగా డిజిపి సమీక్షించారు. ప్రతి అంశంలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సూర్యాపేట, వనపర్తి, నిర్మల్, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, జీఆర్పీ సికింద్రాబాద్ తదితర యూనిట్లతోపాటు హైదరాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్, కరీంనగర్ కమిషనరేట్ల అధికారులు ఈ ప్రత్యేక సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

నాలుగు అంశాల ప్రాతిపదికగా ర్యాంకింగ్

నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరును జాతీయ స్థాయిలో నాలుగు ప్రధాన విభాగాల ప్రాతిపదికన పర్యవేక్షిస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌కు 20 శాతం, ఆపరేషనల్ ఎఫిషియెన్సీకి 45 శాతం, ఐసీటీ అప్లికేషన్‌కు 25 శాతం, ఇంటిగ్రేషన్‌కు 10 శాతం వెయిటేజీ కేటాయించారు. ఈ ప్రమాణాల ఆధారంగానే రాష్ట్రాలు, పోలీసు యూనిట్ల పనితీరును అంచనా వేస్తున్నారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు, నిర్ణీత గడువులో దర్యాప్తు పూర్తి, ఆన్‌లైన్ చార్జిషీట్, ఈ-సాక్ష్య, ఈ-సమన్లు, న్యాయశ్రుతి, ఐసీజేఎస్ తదితర వ్యవస్థలను సమర్థంగా వినియోగించాలని డిజిపి సూచించారు.

సీసీటీఎన్ఎస్ డేటాపై ప్రత్యేక దృష్టి

సీసీటీఎన్ఎస్‌లో నమోదవుతున్న సమాచారాన్ని సమర్థంగా వినియోగించాలని, అందులోని డేటాను విశ్లేషించి నేర నియంత్రణకు ఉపయోగపడే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాలు, ఎన్డీపీఎస్ కేసులు, క్రిమినల్స్ పై ప్రత్యేకంగా దృష్టి సారించి నేరాల పునరావృతిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనిట్ల స్థాయిలో నూతన చట్టాల అమలుకు సంబంధించి ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధికారులు డిజిపి దృష్టికి తీసుకువచ్చారు. అవసరమైతే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందికి నూతన చట్టాలు, సాంకేతిక వ్యవస్థలపై అవగాహన కల్పిస్తామని డిజిపి తెలిపారు.

పనితీరు మెరుగుపర్చుకోవాలి

నూతన క్రిమినల్ చట్టాల అమలులో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి, రామగుండం కమిషనరేట్ లో నూతన క్రిమినల్ చట్టాలు అంశాలైన ఈ సాక్ష్య బీఎన్ఎస్ 60 రోజులు 90 రోజుల్లో ఎఫ్ఆర్ చేయడం జీరో ఎఫ్ ఐ ఆర్ వంటి అంశాలలో ముందున్నాయి. కాగా మల్కాజ్గిరి, హైదరాబాద్, నిజామాబాద్ , కరీంనగర్ కమిషన రేట్లు పని తీరు మెరుగుపరుచాలన్నారు. ఆ జిల్లాల వారిగా చూసినట్లయితే మహబూబ్నగర్, జిఆర్పి సికింద్రాబాద్, యాదాద్రి భువనగిరి వీటి అమలులో వెనుకబడినట్టుగా పేర్కొన్నారు. వాటి గల కారణాలను కూడా విశ్లేషించారు. వెనుకబడిన యూనిట్లు డిజిపి కార్యాలయం నుంచి అందించిన సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేసి పనితీరు మెరుగుపర్చుకోవాలని సి . వి. ఆనంద్ సూచించారు.

ఈ-సాక్ష్య, ఈ-సమన్లు, న్యాయ న్యాయసృతి వంటి అంశాలను సమర్థంగా అమలు

జాతీయ స్థాయిలో నూతన క్రిమినల్ చట్టాల అమలు ర్యాంకింగ్‌లో తెలంగాణ 60.15 స్కోర్‌తో నిలిచింది. రాబోయే రోజుల్లో జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్ చార్జిషీట్, ఈ-సాక్ష్య, ఈ-సమన్లు, న్యాయ న్యాయసృతి వంటి అంశాలను మరింత సమర్థంగా అమలు చేస్తే రాష్ట్ర ర్యాంకింగ్‌ను గణనీయంగా మెరుగుపర్చే అవకాశం ఉందని డిజిపి పేర్కొన్నారు. నేరాల నియంత్రణతోపాటు దర్యాప్తు నాణ్యతను పెంచి, నేర నిర్ధారణ శాతాన్ని మెరుగుపర్చేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల అమలును మరింత పటిష్ఠం చేసేందుకు త్వరలో మరో సారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యూనిట్ల పనితీరును సమీక్షిస్తామని డిజిపి తెలిపారు.

ఈ ప్రత్యేక సమీక్ష సమావేశంలో సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా తో పాటుగా, హైదరాబాద్ సిపి సజ్జనార్, సైబరాబాద్ సిపి రమేష్, ఐ జి. మల్టీ జోన్ × , చంద్రశేఖర్ రెడ్డి, ఆయా యూనిట్ అధికారులు, సమావేశంలో పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్ -- వార్డు నం. 125, కోకాపేట్‌లో వ్యర్థాల వేర్పాటుపై అవగాహన

**సైబరాబాద్ అక్టోబర్ 8**
నార్సింగి సర్కిల్ పరిధిలోని వార్డు నం. 125, కోకాపేట్‌లో ఈరోజు వ్యాపారస్తులకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్త వేర్వేరుగా సేకరించడం, నిర్వహించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా “చీశీ దీఱఅ -- చీశీ ఎతీఐఎవ” అంశంపై వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ, ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త మరియు పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక బిన్నులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యాపారస్తులు మున్సిపల్ సిబ్బందికి సహకరించి, చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి అందించాలని సూచించారు.



# హిమాయత్ సాగర్ ఎకో పార్క్‌లో స్నేక్ అవేర్‌నెస్ కార్యక్రమం

**వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా నిర్వహణ**



**హైదరాబాద్, అక్టోబర్ 8,**
2026:వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా హిమాయత్ సాగర్ ఎకో పార్క్‌లో ఈరోజు స్నేక్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్శకులు, ప్రజలకు పాముల గురించి అవగాహన కల్పించడం, వాటి ప్రవర్తన, పర్యావరణ ప్రాధాన్యత, సంరక్షణ ఆవశ్యకతపై చైతన్యం కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా ఉంది.

ఈ సందర్భంగా వివిధ రకాల పాములు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అవి పోషిస్తున్న కీలక పాత్ర, ప్రకృతి వ్యవస్థలో పాముల ప్రాధాన్యత తదితర అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. పాములు ఎదురైన సందర్భాల్లో ప్రజలు పాటించాల్సిన సురక్షిత పద్ధతులు, అనవసర భయాందోళనలకు గురికాకుండా వాటిని సంరక్షించాల్సిన అవసరాన్ని కూడా వివరించారు.

మనిషి--వన్యప్రాణుల మధ్య సామరస్యపూర్వక సహజీవనం ప్రాధాన్యతను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. జీవ వైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ, సహజ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

సందర్శకుల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. అవగాహన, జ్ఞానం ద్వారానే మనుషులు--వన్యప్రాణుల మధ్య సురక్షితమైన, సామరస్యపూర్వక సహజీవనం సాధ్యమవుతుందని కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు.


# హిమాయత్ సాగర్ ఎకో పార్క్‌లో స్నేక్ అవేర్‌నెస్ కార్యక్రమం

**వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా నిర్వహణ**

**హైదరాబాద్, అక్టోబర్ 8,**
2026:వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా హిమాయత్ సాగర్ ఎకో పార్క్‌లో ఈరోజు స్నేక్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్శకులు, ప్రజలకు పాముల గురించి అవగాహన కల్పించడం, వాటి ప్రవర్తన, పర్యావరణ ప్రాధాన్యత, సంరక్షణ ఆవశ్యకతపై చైతన్యం కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా ఉంది.

ఈ సందర్భంగా వివిధ రకాల పాములు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అవి పోషిస్తున్న కీలక పాత్ర, ప్రకృతి వ్యవస్థలో పాముల ప్రాధాన్యత తదితర అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. పాములు ఎదురైన సందర్భాల్లో ప్రజలు పాటించాల్సిన సురక్షిత పద్ధతులు, అనవసర భయాందోళనలకు గురికాకుండా వాటిని సంరక్షించాల్సిన అవసరాన్ని కూడా వివరించారు.

మనిషి--వన్యప్రాణుల మధ్య సామరస్యపూర్వక సహజీవనం ప్రాధాన్యతను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. జీవ వైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ, సహజ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

సందర్శకుల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. అవగాహన, జ్ఞానం ద్వారానే మనుషులు--వన్యప్రాణుల మధ్య సురక్షితమైన, సామరస్యపూర్వక సహజీవనం సాధ్యమవుతుందని కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు.


# చలో లోక్‌భవన్--సేవ్ డెమోక్రసీ ర్యాలీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..

**జూబ్లీహిల్స్ అక్టోబర్ 8**
ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన “చలో లోక్‌భవన్--సేవ్ డెమోక్రసీ” భారీ నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమాల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే గారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలను తీవ్రంగా ఖండిస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ భారీ ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు భారీగా ర్యాలీ, ధర్నాకు హాజరయ్యారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీతో పాటు సీపీఐ, తెలంగాణ జన సమితి పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములై తమ మద్దతు తెలిపారు. దీంతో ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు అఖిలపక్షాల ఐక్య స్వరంగా మారాయి.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఇందిరా గాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం లోక్‌భవన్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో కాంగ్రెస్ పార్టీతో పాటు సీపీఐ, తెలంగాణ జన సమితి తదితర అఖిలపక్ష నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలను అడ్డుకోవాలని, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

-----------------------------

# డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్, హీరోయిన్ కామాక్షి భాస్కర్ల అతిథులుగా ఘనంగా “గుడ్ టైమ్” సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్, ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

ఎకో క్రాఫ్ట్ మీడియా సమర్పణలో, మూవీ బ్రాట్స్ బ్యానర్ పై రమేష్ జిల్లా నిర్మాతగా, చాణక్య జిల్లా దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా “గుడ్ టైమ్”. ఈ చిత్రంలో నిఖిల్ గాజుల, అన్యుక్త నలాని, హృతిక్ శెట్టి, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. “గుడ్ టైమ్” సినిమా ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్, హీరోయిన్ కామాక్షి భాస్కర్ల అతిథులు గా బుధవారం ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దినేష్ కార్తీక్ మాట్లాడుతూ – మా చిత్రం టీజర్, ట్రైలర్ మీరు చూశారు. టీజర్, ట్రైలర్ మీకు బాగా నచ్చాయి. ఇక మా మూవీని థియేటర్స్ లో చూడటమే మిగిలిఉంది. ఈ నెల 9న థియేటర్స్ కు వచ్చి మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.రైటర్ అభిరామ్ మాట్లాడుతూ – ఒక యావరేజ్ కుర్రాడి పీడకల ఈ సినిమా. అది ఎలా ఉంటుందో మీరే థియేటర్స్ లో చూడబోతున్నారు. మా టీమ్ ను ఎంకరేజ్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.ఎడిటర్ సాయి తరుణ్ మాట్లాడుతూ – మా సినిమా మీకు రెండు గంటలు ఎంటర్ టైన్ మెంట్ అందిస్తుంది. ఎక్కడా బోర్ కొట్టదు. మంచి కంటెంట్ ను నమ్మి మేమంతా సినిమా చేశాం. థియేటర్స్ లో మా మూవీ చూడండి. అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ నిర్వాణ్ ఆత్రేయ మాట్లాడుతూ – గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు చాలా హార్డ్ వర్క్ చేస్తూ వస్తున్నాం. మా మూవీ సాంగ్స్ మీకు బాగా నచ్చాయని నమ్ముతున్నాం. మా మూవీ టీజర్, ట్రైలర్ లాగే సినిమా కూడా మిమ్మల్ని బాగా ఆకట్టుకుంటుంది. అన్నారు.నటుడు ధన్ రాజ్ మాట్లాడుతూ – అల్వాల్ లో ఉండే ఒక లత్కోర్ గాని స్టోరీ ఇది. నిఖిల్, హృతిక్ శెట్టి, నా కాంబినేషన్ సీన్స్ హిలేరియస్ గా వచ్చాయి. మీ ఫ్రెండ్స్ తో మా సినిమా చూస్తే మరింతగా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.నటుడు హృతిక్ శెట్టి మాట్లాడుతూ – అల్వాల్ బస్తీని దగ్గరగా చూసిన ఫీల్ మా సినిమాతో మీకు కలుగుతుంది. మా హీరో ఈ సినిమాలో అప్పులు తీసుకుంటాడు గానీ తిరిగి ఇవ్వడు. ఈ నెల 9న డేట్ సేవ్ చేసుకోండి. మా మూవీ చూస్తూ థియేటర్స్ లో ఫుల్ ఎంజాయ్ చేస్తారు. అన్నారు.నటుడు హరి మున్నంగి మాట్లాడుతూ – రీసెంట్ గా అమీర్ లోగ్ చిత్రంలో నటించాను. ఆ సినిమాలో సాఫ్ట్ రోల్ చేశా. కానీ ఈ సినిమాలో మాత్రం కంప్లీట్ రఫ్ అండ్ టఫ్ క్యారెక్టర్ లో కనిపిస్తాను. పైసా వసూల్ సినిమా ఇది. థియేటర్స్ కు వెళ్లిన మీరు ఏమాత్రం డిజప్పాయింట్ కారు. అన్నారు.నటి సౌందర్య లహరి మాట్లాడుతూ – ఈ సినిమాలో ఫ్రెండ్ క్యారెక్టర్ చేశాను. ఈ జెనరేషన్ తో పాటు నిన్నటితరం వారికి కూడా మా సినిమా బాగా నచ్చుతుంది. ఈ గుడ్ టైమ్ సినిమా మా అందరికీ గుడ్ టైం తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు.సీయీవో ఐశ్వర్య జిల్లా మాట్లాడుతూ – మా జర్నీలో ఇప్పటిదాకా 80 పర్సెంట్ సక్సెస్ అయ్యామని అనుకుంటున్నాం. థియేటర్స్ లో మీరు సినిమా చూసి ఆదరిస్తే 100 శాతం సక్సెస్ అవుతాం. కాలేజ్ స్టూడెంట్స్ కు, పెళ్లి కాని బ్యాచ్ లర్స్ కు మా సినిమా బాగా నచ్చుతుంది. థియేటర్స్ లో ఫుల్ ఎంజాయ్ చేస్తారు. అన్నారు.ప్రొడ్యూసర్ రమేష్ జిల్లా మాట్లాడుతూ – మా సినిమాకు పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ థ్యాంక్స్. ఈ రోజు ఈవెంట్ కు వచ్చి మీరంతా సపోర్ట్ చేయడం హ్యాపీగా ఉంది. థియేటర్స్ లో ఈ నెల 9న మా సినిమా రిలీజ్ అవుతోంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే చిత్రమిది. యూత్ కు అయితే ఇంకా బాగా నచ్చుతుంది. ప్రతి యూత్ ఆడియెన్ మా సినిమాతో రిలేట్ అవుతారు. వాళ్లను స్క్రీన్ మీద చూసుకున్నట్లు ఉంటుంది. మంచి కమర్షియల్ ఎలిమెంట్స్, ఫన్ తో వస్తున్న మా సినిమాను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.నటి సునీత మనోహర్ మాట్లాడుతూ – ఈ సినిమాలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ప్రతి ఏజ్ గ్రూప్ ఆఢియెన్ కు నచ్చే సినిమా ఇది. మా నిఖిల్, అన్యుక్త..ఇలా ప్రతి ఆర్టిస్ట్ పర్



ఫార్మెన్స్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. మా ప్రొడ్యూసర్ కు ఈ సినిమా మంచి కలెక్షన్స్ తీసుకురావాలని కోరుకుంటున్నా. అన్నారు.అతిథిగా వచ్చిన డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ – గుడ్ టైమ్ టైటిట్ చాలా బాగుంది. ఏ సినిమాకైనా ఈ టైటిల్ పెట్టుకోవచ్చు. అంతా యంగ్ టాలెంట్ ఈ సినిమాకు వర్క్ చేశారు. హీరోగా నిఖిల్ మంచి పేరు తెచ్చుకుంటాడు. టీజర్ చాలా బాగుంది. ప్రతి షాట్ ఒరిజినల్ గా కనిపించింది. నా పొలిమేర 1 సినిమాను కూడా ఇలాగే రియలిస్టిక్ గా తెరకెక్కించాను. ఈ యంగ్ టీమ్ తో డైరెక్టర్ ఒక మంచి మూవీ చేశాడని నమ్ముతున్నా. ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. అతిథిగా వచ్చిన హీరోయిన్ కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ – ఇండస్ట్రీలో సరైన గుర్తింపు కోసం నేను ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాను. నన్ను ఈ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా పిలిచనప్పుడు సర్ ప్రైజ్ అయ్యాను. మా పొలిమేర సినిమా రిలీజ్ టైమ్ లో ఎవరైనా మంచి గెస్ట్ వచ్చి ప్రమోట్ చేస్తే బాగుండును అని అనుకున్నాం. అలాగే ఈ రోజు ఈ యంగ్ టీమ్ కు మేము గెస్ట్ లుగా వస్తే వాళ్లకు మంచి జరుగుతుందని భావించాం. ఈ సినిమాతో హీరో నిఖిల్ కు మంచి పేరు రావాలి. అలాగే టీమ్ అందరికీ గుడ్ టైమ్ మొదలవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ అన్యుక్త నలాని మాట్లాడుతూ – ఈ సినిమాలో నిశ్చల పాత్రలో నటించాను. ఈ క్యారెక్టర్ ఏదైనా చేసిన తర్వాత ఆలోచిస్తుంది. కొంచెం తింగరిగా వ్యవహరిస్తుంది. కానీ ఆమె క్యారెక్టర్ ను మీరంతా ఇష్టపడతారు. నా లైఫ్ లో ఎన్నో అక్టోబర్ 9లు వచ్చి వెళ్లాయి. కానీ ఈ అక్టోబర్ 9 మా అందరికీ మెమొరబుల్ గా ఉంటుంది. మా సినిమాలో ఫ్రెండ్స్ మధ్య ఉండే రిలేషన్, ప్రేమికుల మధ్య బంధం..ఇలా అన్ని బాండింగ్స్ ఆకట్టుకునేలా తెరకెక్కించారు మా డైరెక్టర్. యూత్ ఆలోచనలు, వారి ప్రవర్తన, ఎమోషన్స్ ఎలా ఉంటాయో ఫన్నీగా మా సినిమాలో చూస్తారు. ఈ నెల 9న థియేటర్స్ లో మా సినిమాను చూసి ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరో నిఖిల్ గాజుల మాట్లాడుతూ – సినిమా అనేది మా డ్రీమ్. మా మూవీని థియేటర్స్ లో చూసుకోవడం ఒక కల నిజమైన ఫీల్ కలిగిస్తుంటుంది. ఈ చిత్రంతో మేము అలాంటి అనుభూతి పొందబోతున్నాం. మా మూవీ క్వాలిటీ మీరంతా చూశారు. టీజర్, ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయని రెస్పాన్స్ వస్తోంది. ఒక చిన్న చిత్రాన్ని రూపొందించి, ప్రమోట్ చేసి, రిలీజ్ చేయడం చాలా కష్టం. మా కంటెంట్ మీకు చూపించాం. థియేటర్స్ కు మీరంతా వస్తారని నమ్ముతున్నాం. 2 గంటల 17 నిమిషాలు మిమ్మల్ని ఎంటర్ టైన్ చేసే చిత్రమిది. కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో చెబుతున్నాం. మా మాట నమ్మి థియేటర్స్ రావాలని కోరుతున్నాం. అన్నారు.

డైరెక్టర్ చాణక్య జిల్లా మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ ఈవెంట్ కు అతిథులుగా వచ్చిన అనిల్ విశ్వనాథ్, కామాక్షి భాస్కర్ల గారికి థ్యాంక్స్. గుడ్ టైం మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ సినిమా. ప్రతి సీన్ మీ అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది. మిమ్మల్ని బాగా నవ్విస్తుంది. సినిమాను ఎక్కడా ల్యాగ్ ఫీల్ అవ్వరు. ప్రతి సీన్ లో ఎంటర్ టైన్ మెంట్, ఎనర్జీ కనిపిస్తాయి. మా లీడ్ యాక్టర్స్ అంతా బాగా పర్ ఫార్మ్ చేశారు. ఈ నెల 9న థియేటర్స్ లో మూవీ చూడండి. గుడ్ టైమ్ టైటిల్ లో ఉన్నట్లే మా అందరికీ గుడ్ టైమ్ తీసుకొస్తుందని నమ్ముతున్నాం. అన్నారు.నటీనటులు: నిఖిల్ గాజుల, అన్యుక్త నలాని, హృతిక్ శెట్టి, ధనరాజ్, సునీత మనోహర్, సౌందర్య, హరి మున్నంగి, తదితరులు

టెక్నీషియన్స్

కథనం– మాటలు: అభిరామ్ రాయప్రోలు

ఎడిటర్: సాయి తరుణ్ రెడ్డి

సంగీతం: నిర్వాన్ ఆత్రేయ

డిఓపి: అన్వేష్ యాదవ్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దినేష్ కార్తీక్

సీ.ఈ.ఓ: ఐశ్వర్య జిల్లా

నిర్మాత: రమేష్ జిల్లా

దర్శకత్వం: చాణక్య జిల్లా

# యూనివర్సల్ హీరో కమల్ హాసన్, లైకా ప్రొడక్షన్స్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబో భారీ చిత్రం ‘భారతీయుడు3’.. త్వరలో షూటింగ్ షురూ



యూనివర్సల్ హీరో కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్, ప్రెస్టీజియష్ చిత్రాలను నిర్మిస్తోన్న భారీ నిర్మాణ సంస్థ కాంబోలో రూపొందుతోన్న చిత్రం ‘భారతీయుడు3’. 1996లో విడుదలైన బ్లాక్ బస్టర్ మూవీకి స్వీకెల్‌గా భారతీయుడు2, భారతీయుడు 3 చిత్రాలను కమల్, శంకర్ కాంబోలో రూపొందించటానికి లైకా సంస్థ సిద్ధమైంది. అందులో భాగంగా 2024లో భారతీయుడు 2 విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా ‘భారతీయుడు3’ను చిత్రీకరించటానికి మేకర్స్ సిద్ధమయ్యారు.

https://x.com/LycaProductions/status/2108078886416470501

ఇప్పటికే ‘భారతీయుడు3’లో కొంత భాగాన్ని చిత్రీకరించారు. దానికి సంబంధించిన ఎడిటింగ్ వర్క్ శరవేగంగా జరుగుతోంది. 10 రోజుల్లో ‘భారతీయుడు3’కి సంబంధించిన మిగిలిన భాగాన్ని పూర్తి చేయటానికి షూటింగ్‌ను స్టార్ట్ చేయబోతున్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేస్తామని చిత్ర యూనిట్ తెలియజేసింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసింది. ముగ్గురు వ్యక్తులు గుర్రాలపై వేగంగా వెళుతుంటే దుమ్ము, దూళి రేగుతున్నట్లుగా ఉండే ఫొటో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. భారతీయుడు 3 ఎలా ఉండబోతుందనే విషయాన్ని భారతీయుడు 2 క్లైమాక్స్‌లో చూపించారు.

దక్షిణాది చిత్ర పరిశ్రమలో డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను రూపొందించటంతో పాటు స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న సంస్థ లైకా ప్రొడక్షన్స్, అధినేత సుభాస్కరన్ ఇప్పుడు మరో ప్రెస్టీజియస్ మూవీగా ‘భారతీయుడు3’ని మనకు అందించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈసారి సేనాపతి లంచాన్ని అంతమొందించటానికి చేసే పోరాటం ఎలా ఉంటుందో బిగ్ స్క్రీన్‌పై చూసి ఎంజాయ్ చేయాల్సిందే.

సాధారణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసుకున్న దూరదృష్టి కలిగిన పారిశ్రామికవేత్త సుభాస్కరన్. వ్యాపార రంగంలో సాధించిన విజయాన్ని సినిమా రంగంలోనూ కొనసాగిస్తూ, లైకా ప్రొడక్షన్స్‌ను భారతీయ చిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థగా నిలబెట్టారు. వైవిధ్యమైన కంటెంట్ చిత్రాలతో పాటు ‘2.0’, ‘పొన్నియిన్ సెల్వన్’ వంటి భారీ చిత్రాలతో భారతీయ సినిమా స్థాయిని ప్రపంచ వేదికపై మరింత విస్తరింప చేశారు. భారీ బడ్జెట్‌తో సినిమాలు నిర్మించడమే కాకుండా, కొత్త ఆలోచనలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలు, నాణ్యమైన కథనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ప్రత్యేకత. భారతీయ సంస్కృతి, ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో లైకా ప్రొడక్షన్స్‌లో సినిమాలను రూపొందిస్తున్నారు.

నటీనటులు:

కమల్ హాసన్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, నెడుముడి వేణు, వివేక్, కాళిదాస్ జయరాం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహ, బ్రహ్మానందం, జాకీర్ హుస్సేన్, పియుష్ మిశ్రా, గురు సోమసుందరం, డిల్లీ గణేష్, జయప్రకాష్, మనోబాల, అశ్వినీ తంగరాజ్ తదితరులు

సాంకేతిక వర్గం:

కథ, దర్శకత్వం: ఎస్.శంకర్

స్క్రీన్ ప్లే: ఎస్.శంకర్, బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణ కుమార్

మ్యూజిక్ : అనిరుద్ రవిచంద్రన్

సినిమాటోగ్రఫీ: రవివర్మన్

ఆర్ట్: ముత్తురాజ్

స్టంట్స్: అనల్ అరసు, అన్బరివు, రంజాన్ బులట్, పీటర్ హెయిన్స్, స్టంట్ సిల్వ

డైలాగ్ రైటర్: హనుమాన్ చౌదరి

వి.ఎఫ్.ఎక్స్ సూపర్ వైజర్: వి.శ్రీనివాస్ మోహన్

కొరియోగ్రఫీ: బాస్కో సీజర్, బాబా భాస్కర్

పాటలు: శ్రీమణి

సౌండ్ డిజైనర్: కునాల్ రాజన్

మేకప్ : లెగసీ ఎఫెక్ట్–వాన్స్ హార్ట్‌వెల్– పట్టణం రషీద్, అబ్దుల్ ఏ ఆర్

కాస్ట్యూమ్ డిజైన్: రాకీ–గవిన్ మ్యాగ్రైల్– అమృతా రామ్–ఎస్‌బి సతీషన్–పల్లవి సింగ్–వి.సాయి

పబ్లిసిటీ డిజైనర్: కబిలన్ చెల్లయ్య

పి.ఆర్.ఒ (తెలుగు): నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి (బియాండ్ మీడియా)

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుందర్ రాజ్

హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎం.తమిళ్ కుమరన్



# స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్ చేతుల మీదుగా వరుణ్ సందేశ్, శ్వేతా బసుప్రసాద్ ఆహా ఒరిజినల్ “నా వైఫ్ మిస్సింగ్” టీజర్ రిలీజ్



ఈ నెల 22న ప్రీమియర్ కు వస్తున్న “నా వైఫ్ మిస్సింగ్” వెబ్ సిరీస్

ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ “నా వైఫ్ మిస్సింగ్” ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. “నా వైఫ్ మిస్సింగ్” సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు స్టార్ డైరెక్టర్ వి.వి.వినాయక్ “నా వైఫ్ మిస్సింగ్” టీజర్ రిలీజ్ చేసి, టీమ్ అందరికీ బెస్ట్ విశెస్ అందించారు. ఈ సందర్భంగా

డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ – “నా వైఫ్ మిస్సింగ్” టీజర్ చాలా బాగుంది. ఈ టీమ్ అంతా నాకు బాగా తెలిసినవాళ్లు. ఆహాలో ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కాబోతున్న ఈ సిరీస్ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. “నా వైఫ్ మిస్సింగ్” కొత్త డైరెక్టర్ స్వాతికి మంచి పేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.

“నా వైఫ్ మిస్సింగ్” టీజర్ ఎలా ఉందో చూస్తే – పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది.

నటీనటులు – వరుణ్ సందేశ్, శ్వేతా బసుప్రసాద్, ప్రవీణ్, సత్య శ్రీ, తదితరులు

టెక్నీషియన్స్

ఎడిటర్ – సాయిబాబు తలారి

డీవోపీ – ఎన్.ఎస్. సతీష్ కుమార్

మ్యూజిక్ – సాయి కార్తీక్

స్టోరీ – ఉమర్జీ అనురాధ

క్రియేటెడ్ బై – శ్రీనివాస్ మండల

బ్యానర్ – లైట్ హౌస్ సినీ మ్యాజిక్

ప్రొడ్యూసర్ – శివ కంఠంనేని

డైరెక్టర్ – స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ

పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

# జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడాలి

**నిజాయితీ పన్నుదారులకు సులభమైన విధానం.. పన్ను మోసాలపై కఠిన చర్యలు**
**తెలంగాణకు ఏటా రూ.800 కోట్లకుపైగా ఆదాయ ప్రభావం.. మరింత ఆర్థిక నష్టం జరిగే అవకాశం**
**హైదరాబాద్‌లో జీఎస్టీఎన్, జీఎస్టీ కౌన్సిల్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి**
**స్క్రాప్ రంగం, గుర్తింపు దొంగతనాలపై మంత్రుల బృందం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన**




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 8:** జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూనే రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను పరిరక్షించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్రాన్ని కోరారు. 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి అనుసరణ ప్రక్రియను సరళీకరించడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై జీరో టాలరెన్స్ విధానం కొనసాగాలని స్పష్టం చేశారు. జీఎస్టీ అమలుకు పునాది పరస్పర విశ్వాసమేనని భట్టి పేర్కొన్నారు. ఉమ్మడి జాతీయ మార్కెట్ ఏర్పాటుతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్న నమ్మకంతో రాష్ట్రాలు తమ స్వతంత్ర పన్ను విధించే అధికారంలో గణనీయమైన భాగాన్ని వదులుకున్నాయని గుర్తుచేశారు. కేంద్రం, రాష్ట్రాలు భాగస్వాములుగా పనిచేయడం, రాష్ట్రాల ఆదాయాన్ని కాపాడటం, కీలక మార్పులను సంప్రదింపులు, ఏకాభిప్రాయంతో చేపట్టడం ఈ వ్యవస్థకు మూల సూత్రాలని అన్నారు.

### తెలంగాణపై జీఎస్టీ ప్రభావం

తెలంగాణ సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వాటా సుమారు 35 శాతం ఉందని భట్టి తెలిపారు. ఈ ఆదాయంతోనే రాష్ట్రంలో పాఠశాలలు, ఆసుపత్రులు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలకు నిధులు సమకూరుతున్నాయని చెప్పారు. జీఎస్టీ ఆదాయంలో తగ్గుదల కేవలం లెక్కల అంశం కాదని, ప్రజలకు సేవలు అందించే రాష్ట్ర సామర్థ్యంపై నేరుగా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

మోటార్ వాహనాలు, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌పుట్ సర్వీసుల రీఫండ్‌లకు సంబంధించిన మార్పులు చేపట్టే ముందు వాటి పూర్తి ఆర్థిక ప్రభావాన్ని రాష్ట్రాలకు వివరించాలని కోరారు. మోటార్ వాహనాల విషయంలో కేంద్రం అందించిన అంచనాల ప్రకారం తెలంగాణకు ఏడాదికి సుమారు రూ.800 కోట్ల ఆదాయ ప్రభావం ఉంటుందని, రాష్ట్ర సొంత అంచనాల ప్రకారం ఈ నష్టం అంతకంటే రెట్టింపు కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.

తగిన సందర్భాల్లో ఆటోమేటిక్ జీఎస్టీ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ మార్పులు, రద్దు దరఖాస్తుల ఆటోమేటిక్ ప్రాసెసింగ్‌కు భట్టి మద్దతు తెలిపారు. రిస్క్ లేని కేసుల్లో ఆటోమేటిక్‌గా రీఫండ్‌లు మంజూరు చేయడం ద్వారా నిజాయితీగల పన్నుదారులకు త్వరగా ప్రయోజనం అందుతుందని అన్నారు. అదే సమయంలో అధిక రిస్క్ ఉన్న కేసులపై పన్ను అధికారులు మరింత దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పెనాల్టీలను హేతుబద్ధీకరించడం, రహదారులపై సరుకుల వాహనాలను యాదృచ్ఛికంగా నిలిపివేయడాన్ని తగ్గించడం వంటి చర్యలను స్వాగతించారు. జీఎస్టీ రిటర్నుల్లో అవసరమైన మార్పులు చేసి పన్ను వివరాల్లో తేడాలను తగ్గించాలని, నిజాయితీగల పన్నుదారులకు అనవసర నోటీసులు జారీ కాకుండా చూడాలని సూచించారు. జీఎస్టీ అమలులో స్పష్టత, ఏకరూపత కోసం తగిన సర్క్యులర్లు, వివరణలు జారీ చేయాలని కోరారు.

### నకిలీ రిజిస్ట్రేషన్లపై ఉక్కుపాదం

పన్నుదారులకు అనుకూలమైన విధానాలను అమలు చేయడంతో పాటు జీఎస్టీ మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, గుర్తింపు వివరాల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని భట్టి డిమాండ్ చేశారు. వృద్ధులు, గృహిణులు, రోజువారీ కూలీలు, ఇతర అమాయకుల ఆధార్, పాన్ వివరాలను దుర్వినియోగం చేసి మోసపూరిత జీఎస్టీ రిజిస్ట్రేషన్లు సృష్టిస్తున్న ఘటనలను ప్రస్తావించారు.

నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించడం, అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందడం లేదా ఇతరులకు బదిలీ చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులు, వ్యవస్థీకృత ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విధానాలను సరళీకరించడం పేరుతో వ్యవస్థీకృత పన్ను ఎగవేతపై అమలు చర్యలు బలహీనపడకూడదని స్పష్టం చేశారు.

### స్క్రాప్ రంగంపై ప్రత్యేక దృష్టి

దేశవ్యాప్తంగా స్క్రాప్ రంగంలో జరుగుతున్న పన్ను ఎగవేతను భట్టి ప్రస్తావించారు. అసంఘటిత, నగదు ఆధారిత వ్యవస్థ కారణంగా నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించడం, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ బదిలీ చేయడం జరుగుతోందని చెప్పారు. అదే సమయంలో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న చెత్త సేకరించే కార్మికులు, చిన్న స్థాయి సేకరణదారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

స్క్రాప్ రంగం, గుర్తింపు దొంగతనం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి, పేద ప్రజల ప్రయోజనాలను కాపాడే కార్యాచరణను రూపొందించేందుకు జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రతిపాదించింది.

దేశంలో అత్యంత చురుకైన పన్ను ఆధారాల్లో తెలంగాణ ఒకటని భట్టి అన్నారు. అయితే చాలా కాలంగా అధికారుల కమిటీల్లో తెలంగాణకు తగిన ప్రాతినిధ్యం లభించలేదని పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్ పునర్వ్యవస్థీకరించే కమిటీల్లో తెలంగాణకు సభ్యత్వం కల్పించాలని కోరారు. స్టాండింగ్ కమిటీ ఆఫ్ ఆఫీసర్స్‌లోనూ తెలంగాణకు ప్రాతినిధ్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### హైదరాబాద్‌లో జీఎస్టీ ప్రాంతీయ కార్యాలయాలు

హైదరాబాద్ కేవలం భౌగోళికంగా అనుకూలమైన నగరం మాత్రమే కాదని, టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో దేశంలోని ప్రముఖ కేంద్రాల్లో ఒకటని భట్టి పేర్కొన్నారు. భవిష్యత్ జీఎస్టీ పరిపాలనకు అవసరమైన సాంకేతిక సామర్థ్యాలు హైదరాబాద్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జీఎస్టీఎన్, జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్‌కు హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల జీఎస్టీ పరిపాలన రాష్ట్రాలకు మరింత చేరువ కావడంతో పాటు, సాంకేతికత ఆధారిత పన్ను మోసాల గుర్తింపు వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని అన్నారు. సరుకుల వాహనాల తనిఖీల విషయంలో ప్రస్తుతం ఉన్న అధికారాలను మూల రాష్ట్రం, గమ్య రాష్ట్రం రెండింటికీ కొనసాగించాలని తెలంగాణ సూచించింది. పన్ను ఎగవేతను అరికట్టడంతో పాటు, వ్యాపార కార్యకలాపాలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా సమతుల్య విధానం అవసరమని భట్టి పేర్కొన్నారు.తెలంగాణ వంటి ఎగుమతి రాష్ట్రాల సహకారాన్ని గుర్తించాలని భట్టి కోరారు. పోటీతో కూడిన ఎగుమతి వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలు, ప్రజా ప్రయోజనాల కోసం పెట్టుబడులు పెట్టే రాష్ట్రాలకు తగిన మద్దతు, ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్సులలో రాష్ట్రాలకు నిర్దిష్టమైన, పారదర్శక వాటా కల్పించాలని కోరారు. జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయం అంతిమంగా కేంద్రానిదీ, రాష్ట్రాలదీ కాదని.. అది భారత ప్రజలకు చెందినదని భట్టి పేర్కొన్నారు. ప్రజలపై ఉన్న బాధ్యతను గుర్తుంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.” నిజాయితీగల పన్నుదారులకు అనుసరణ ప్రక్రియను సులభతరం చేయడం.. ఉద్దేశపూర్వక పన్ను మోసాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగించడం.. ఈ రెండూ సమాంతరంగా సాగాలి” అని భట్టి స్పష్టం చేశారు. ప్రజలు కేంద్రం, రాష్ట్రాలపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా జీఎస్టీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

# ఏఐతో సామాన్యుల జీవితాల్లో మార్పు

**ప్రపంచ బ్యాంకు అభివృద్ధి నివేదికను ఆవిష్కరించిన అశ్వినీ వైష్ణవ్**
**వ్యవసాయం, వైద్యం, విద్యలో కృత్రిమ మేధ వినియోగ విస్తరణపై చర్చ**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8, ట్రైనెట్ న్యూస్:** కృత్రిమ మేధ (ఏఐ) ప్రయోజనాలు దేశంలోని ప్రతి పౌరుడికీ, వ్యాపార సంస్థలకూ చేరేలా సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక, రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. న్యూ ఢిల్లీలోని ది ఒబెరాయ్ హోటల్‌లో గురువారం ప్రపంచ బ్యాంకు గ్రూపు రూపొందించిన ‘వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్ట్--2026: ది ప్రామిస్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్’ను ఆయన ఆవిష్కరించారు.ఇండియాఏఐ మిషన్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ, ప్రపంచ బ్యాంకు గ్రూపు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో విధాన రూపకర్తలు, అభివృద్ధి నిపుణులు, సాంకేతిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏఐని స్వీకరించడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా మలచుకోవడం, అనంతరం మరింత అభివృద్ధి చేయడం అనే మూడు దశల విధానాన్ని నివేదిక ప్రతిపాదించింది.ఏఐ సామాన్యుల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొస్తోందని వైష్ణవ్ పేర్కొన్నారు. బారామతిలో ఏఐ ఆధారిత వ్యవసాయ పద్ధతులతో చెరకు దిగుబడి 40 శాతం పెరగగా, నీరు, ఎరువుల వినియోగం 30 శాతం తగ్గిందని తెలిపారు. కంప్యూటర్ వినియోగించని రైతులు కూడా ఫోన్‌లో వాయిస్ సేవల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. ఉపగ్రహాలు, ఐఓటీ పరికరాలు, వాతావరణ సమాచారాన్ని ఉపయోగించే ఈ విధానంతో కూలీల వ్యయం కూడా తగ్గిందన్నారు.వైద్య రంగంలో క్షయవ్యాధి గుర్తింపు 35 శాతం పెరిగిందని మంత్రి తెలిపారు. గుజరాత్‌లో ఐదు లక్షల మంది రైతులు అగ్రిస్టాక్‌ను ఉపయోగిస్తున్నారని, ‘సర్లాబెన్’ ద్వారా అందిస్తున్న ఏఐ ఆధారిత పశు ఆరోగ్య సేవలు మూడు కోట్ల పశువులకు, వాటి యజమానులకు ప్రయోజనం




చేకూరుస్తున్నాయని వివరించారు.ఏఐ ద్వారా నిపుణుల సేవలను మరింత మందికి చేరవేయవచ్చని, ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజా సేవల నాణ్యతను మెరుగుపరచవచ్చని నివేదిక పేర్కొంది. ఈ ప్రయోజనాలను సాధించేందుకు నిరంతర విద్యుత్, విశ్వసనీయ ఇంటర్నెట్ అనుసంధానం, కంప్యూటింగ్ మౌలిక వసతులు, నాణ్యమైన డేటా, నైపుణ్యాలు, సమర్థ విద్యా వ్యవస్థలు, సంస్థలు అవసరమని స్పష్టం చేసింది.ఇండియాఏఐ మిషన్ కింద కంప్యూటింగ్ సామర్థ్యం, స్వదేశీ ప్రాథమిక ఏఐ నమూనాలు, ఏఐకోశ్ డేటాసెట్ల వేదిక, అనువర్తనాల అభివృద్ధి, భవిష్యత్ నైపుణ్యాలు, స్టార్టప్‌లకు ఆర్థిక సహాయం, సురక్షిత--విశ్వసనీయ ఏఐ అనే ఏడు అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. భారత భాషలు, స్థానిక అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను రూపొందించడంతో పాటు గోప్యత పరిరక్షణ, ఏఐ పక్షపాత నివారణ, అల్గోరిథమ్‌ల తనిఖీ, డీప్‌ఫేక్‌ల గుర్తింపునకు స్వదేశీ సాధనాలను ప్రోత్సహిస్తోంది.ప్రపంచ బ్యాంకు ప్రతినిధి డాక్టర్ సోమిక్ లాల్ మాట్లాడుతూ ఏఐని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల అవసరాలకు సమర్థంగా వినియోగించడం కీలకమని అన్నారు. సంస్థలు, మార్కెట్లు, ఏఐని అనుసంధానించి కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చే అవకాశం భారత్‌కు ఉందన్నారు.ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త, సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మైఖేల్ క్రెమర్ మాట్లాడుతూ భారత్‌లో ఏఐ పురోగతి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతులకు వాతావరణ సూచనలు, ఆంధ్రప్రదేశ్‌లో విద్యా సాంకేతిక పరిష్కారాలను ఉదాహరణలుగా ప్రస్తావించారు. ఏఐ సేవలను విస్తరించేందుకు సాఫ్ట్‌వేర్‌తో పాటు మానవ వనరులు, సంస్థాగత సామర్థ్యాలు అవసరమని వివరించారు.స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అందుబాటులోని ఏఐ సాధనాలను మలచుకోవాలని నివేదిక డైరెక్టర్ డాక్టర్ గౌరవ్ నయ్యర్ సూచించారు. అత్యాధునిక వ్యవస్థలను మొదటి నుంచి నిర్మించేందుకు భారీగా ఖర్చు చేయడంకంటే, అవసరాలకు తగిన పరిష్కారాలను వ్యయపరంగా సమర్థంగా ఎంచుకోవాలని పేర్కొన్నారు.మానవ నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ‘ఏఐ టాలెంట్ మిషన్’పై కృషి జరుగుతోందని కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపారు. దేశీయ వ్యాపార సంస్థల్లో ఏఐ వినియోగం మరింత పెరగాలని, సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా విధానాలు సరళంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో నిర్వహించిన రాష్ట్రాల ఏఐ ఆవిష్కరణల ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ‘నవచేతన’ను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి వివరించారు. సున్నా నుంచి ఆరేళ్ల పిల్లల్లో అభివృద్ధి ఆలస్యాలను ముందుగానే గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఏఐని వినియోగిస్తోంది. మహారాష్ట్ర రైతుల సలహాల వేదిక ‘మహావిస్తార్ ఏఐ’, మేఘాలయ విద్యా పరిపాలన పరిష్కారం ‘ఎడ్స్క్గ్రిడ్’, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ సాధనం ‘వ్యూహ్--సెర్విఏఐ’లను కూడా ప్రదర్శించారు.విడివిడిగా నిర్వహించే ప్రయోగాల నుంచి, నిరూపిత ఫలితాల ఆధారంగా విస్తృత అమలుకు ముందుకు సాగాలని ఉన్నతస్థాయి చర్చలో నిపుణులు సూచించారు. ఏఐ ప్రయోజనాలు అన్ని వర్గాలకు చేరేలా చూడటం, స్థానిక సామర్థ్యాలను పెంచడం, ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయడం, ప్రమాదాలను నియంత్రించడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఇండియాఏఐ మిషన్ డైరెక్టర్ మహ్మద్ వై. సఫీరుల్లా కె. ముగింపు ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది.

## 1.6 గ్రాముల ఎండిఎంఎ పట్టివేత..



**హైదరాబాద్ అక్టోబర్ 8**
మాదాపూర్ సాయినగర్ ప్రాంతంలో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిఖిల్ శర్మ (32) అనే వ్యక్తి వద్ద 1.6 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని డ్రగ్స్ ను మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## సందర్శకుల సందడిలో సారస్ మేళా

**తెలంగాణ సంప్రదాయ వస్త్రాలు, హస్తకళలకు మంచి ఆదరణ.. ఇతర రాష్ట్రాల ఉత్పత్తులకూ భారీ గిరాకీ**

**హైదరాబాద్ అక్టోబర్ 8**
హైదరాబాద్‌లో జరుగుతున్న సారస్ మేళా రెండో రోజు కూడా సందడిగా కొనసాగింది. నగరంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మేళాకు పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. దీంతో వివిధ రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శకులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ వస్త్రాలు, హస్తకళలు, గ్రామీణ ఉత్పత్తులకు మంచి డిమాండ్ కనిపించింది.

పోచంపల్లి, గద్వాల, నారాయణపేట చేనేతలు, ఇకత్ వస్త్రాలు, చెరియాల్ కళాకృతులు, గిరిజన ఆభరణాలు, జూట్, లెదర్ బ్యాగులు, మట్టి వస్తువులు, పచ్చళ్లు, పిండి వంటలు, మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అదే సమయంలో గుజరాత్, ఈశాన్య రాష్ట్రాలు సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రత్యేక ఉత్పత్తులను కూడా నగరవాసులు ఆసక్తిగా కొనుగోలు చేశారు.

స్టాళ్ల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెర్ప్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా సంఘాల సభ్యులు, కళాకారులకు ఉచితంగా భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తోంది. మేళా ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించింది.

రెండో రోజు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. భరతనాట్యం, జానపద పాటలు తదితర ప్రదర్శనలతో కళాకారులు ప్రేక్షకులను అలరించారు. ప్రత్యేకంగా సెర్ప్ సిబ్బందిలోని పలువురు తమలోని కళా ప్రతిభను ప్రదర్శించడం కార్యక్రమానికి హైలెట్‌గా నిలిచింది. ఉద్యోగ బాధ్యతలతో పాటు తమలోని కళా నైపుణ్యాన్ని ప్రదర్శించిన సిబ్బందిని ప్రేక్షకులు అభినందించారు.

సారస్ మేళా కేవలం ఉత్పత్తుల కొనుగోలు, విక్రయాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ మహిళలకు నగర మార్కెట్‌ను పరిచయం చేసే వేదికగా నిలుస్తోంది. వినియోగదారుల అభిరుచులు, ఉత్పత్తుల నాణ్యత, ధరలు, ప్యాకేజింగ్‌పై నేరుగా స్పందన తెలుసుకునే అవకాశం మహిళా సంఘాలకు లభిస్తోంది. ఇది భవిష్యత్‌లో మరిన్ని మార్కెట్ అవకాశాలు, బల్క్ ఆర్డర్లకు దోహదపడనుంది.

మహిళల శ్రమకు మార్కెట్, ప్రతిభకు గుర్తింపు, ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటుగా సారస్ మేళా కొనసాగుతోంది. అక్టోబర్ 18 వరకు జరిగే ఈ మేళాను నగరవాసులు సందర్శించి గ్రామీణ మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని

# ప్రజాస్వామ్యంపై దాడిని సహించేది లేదు

**న్యూఢిల్లీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ అక్టోబర్ 8**
ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేందుకు కుట్రలు జరుగుతున్నాయని, నేరుగా ప్రజాస్వామ్యంపైనే దాడి జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై విరుచుకుపడ్డారు.

?కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన సొంత పార్టీ ప్రయోజనాల కోసమో లేదా తన సొంత ఓటు కోసమో పోరాటం చేయడం లేదని, ఈ దేశంలోని కోట్ల మంది పౌరుల ఓటు హక్కు రక్షణ కోసమే పోరాడుతున్నారని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులు తమ ప్రభుత్వాన్ని స్వయంగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు అత్యంత కీలకమని, అలాంటి ప్రాథమిక హక్కును లాక్కునేందుకు ప్రయత్నించడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పౌరులకు అందించిన ఈ రాజ్యాంగ హక్కులను కాపాడటమే తమ ప్రాథమిక బాధ్యతగా రాహుల్ గాంధీ భావిస్తున్నారని తెలిపారు.

?స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామనే



నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడమే ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని, అయితే నేడు ప్రతి ఓటరు ఈ వ్యవస్థ తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని భట్టి వ్యాఖ్యానించారు. సొంత ఎన్నికల సంఘం సభ్యులే లోపాలు జరుగుతున్నాయని అంగీకరిస్తున్నప్పుడు, పారదర్శకతను నిరూపించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు.

?దేశంలో జరుగుతున్న పరిణామాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) తక్షణమే పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. లోపాలను సరిదిద్దాల్సింది పోయి, ప్రతిపక్షాలు మరియు రాహుల్ గాంధీ అబద్ధాలు చెబుతున్నారంటూ ప్రెస్ నోట్‌లు విడుదల చేయడం సరికాదని మండిపడ్డారు. నిజాన్ని ఎంతకాలం దాచలేరని, రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలు నిజమని ఇప్పటికే నిరూపితమయ్యాయని ఆయన పేర్కొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



శుక్రవారం అక్టోబర్ 09, 2026
www.trinetnews.com

# పరిశోధన ఫలాలు రైతుల పొలాలకు చేరాలి

**రాంచీ ఐసీఏఆర్--ఐఐఏబీలో కొత్త సదుపాయాలను ప్రారంభించిన శివరాజ్‌సింగ్ చౌహాన్**

**రబీ సన్నాహక రైతు గోష్టిలో పాల్గొన్న 1,500 మంది రైతులు**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8, ట్రైనెట్ న్యూస్:**
వ్యవసాయ పరిశోధనలు, నూతన సాంకేతికతలు ప్రయోగశాలల నుంచి రైతుల పొలాలకు చేరాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు. స్థానిక వనరులు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. జార్ఖండ్‌లోని రాంచీ గఢ్‌ఖటంగాలో ఉన్న ఐసీఏఆర్--భారత వ్యవసాయ బయోటెక్నాలజీ సంస్థలో (ఐఐఏబీ) ఏర్పాటు చేసిన పలు నూతన సదుపాయాలను గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రారంభించారు.
పరిపాలన--విద్యా భవనం, బిర్సా ముండా బహుళ ప్రయోజన మందిరం, జైపాల్‌సింగ్ ముండా క్రీడా సముదాయం, నెక్స్ట్‌జెన్ బ్రీడింగ్ సదుపాయాన్ని ప్రారంభించడంతో పాటు కొత్త అతిథిగృహానికి శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనుల మొత్తం విలువ రూ.119 కోట్లు.ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ మెరుగైన విత్తనాలు, సమగ్ర వ్యవసాయం, సమతుల పోషక యాజమాన్యం రైతుల ఆదాయ వృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించాలని సూచించారు. కూరగాయలు, ధాన్య పంటలు, పశుపోషణను కలిపి చేపట్టే సమగ్ర వ్యవసాయ విధానంతో వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చన్నారు.నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నాసిరకం పురుగుమందుల నుంచి రైతులను రక్షించాల్సిన అవసరాన్ని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి గ్రామానికీ చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రబీ సీజన్‌కు రైతులను సన్నద్ధం చేయడంలో శాస్త్రవేత్తల కృషిని అభినందిస్తూ, దేశవ్యాప్తంగా 'ఖేత్ బచావో అభియాన్' చేపట్టాలని పిలుపునిచ్చారు.ఎస్సీ, గిరిజన ఉప ప్రణాళికల కింద సంస్థ నిర్వహించిన రబీ సన్నాహక రైతు గోష్టి, వ్యవసాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో రాంచీ, ఖుంటీ, గుమ్లా, రామ్‌గఢ్ జిల్లాలకు చెందిన సుమారు 1,500 మంది రైతులు పాల్గొన్నారు. రైతులు, శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తల మధ్య ప్రత్యక్ష చర్చలకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌధరి మాట్లాడుతూ దేశ ఆహార భద్రతకు రైతులే పునాదని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు పంట ఉత్పత్తులకు విలువ జోడించే విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని, రైతులు తమ సాగు విస్తీర్ణంలో కొంత భాగంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టాలని కోరారు.ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, డేర్ కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్. జాట్ మాట్లాడుతూ తూర్పు భారతదేశంలో వ్యవసాయ రంగ పరివర్తనకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. వరి కోత అనంతరం ఖాళీగా ఉండే భూముల్లో పంటల సాగు, స్థానిక పరిస్థితులకు తగిన రకాల ఎంపిక, పశువుల ఉత్పాదకత పెంపుపై దృష్టి పెట్టాలన్నారు. ఆమ్ల నేలలు, భాస్వరం లోపం వంటి సమస్యలకు పరిశోధనల ద్వారా పరిష్కారాలు అందించాలని సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు సాగాలని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డి.కె. యాదవ్ పేర్కొన్నారు.కార్యక్రమానికి ముందు భగీరథ్ చౌధరి, శాస్త్రవేత్తలు సంస్థలోని పాడి పరిశోధన కేంద్రం, పంట పరిశోధన--శిక్షణ కేంద్రం, నెక్స్ట్‌జెన్ బ్రీడింగ్ సదుపాయం, సమగ్ర వ్యవసాయ నమూనా విభాగాన్ని సందర్శించారు. పశువుల జన్యు మెరుగుదలకు ఉపయోగించే పిండ మార్పిడి సాంకేతికత, వ్యవసాయ వ్యర్థాల పునర్వినియోగం, వనరుల ఆదాపై అధికారులు వివరించారు. అనంతరం మంత్రి మొక్కలు నాటి అభ్యుదయ రైతులతో మాట్లాడారు.రైతు గోష్టిలో పాడి పరిశ్రమ, పండ్ల పంటల సాగు, రబీ పంటల్లో సమగ్ర చీడపీడల యాజమాన్యం, పంటల వైవిధ్యీకరణ, సేంద్రియ--ప్రకృతి వ్యవసాయం, పశువుల మేత యాజమాన్యం, లక్క సాగుపై నిపుణులు సూచనలు అందించారు. రైతులకు నానో యూరియా, నానో డీఏపీ, పశువులకు ఖనిజ మిశ్రమం, గోధుమ, బఠాణీ, ఆవాలు, కూరగాయల విత్తన కిట్లు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. వ్యవసాయ పరిశోధన సంస్థలు రూపొందించిన ప్రచురణలు, సాంకేతికతలను విడుదల చేశారు.సంస్థ అభివృద్ధికి సేవలందించిన మాజీ అధికారులను ఈ సందర్భంగా సత్కరించారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ సుజయ్ రక్షిత్ వందన సమర్పణ చేశారు.

# సామాన్యుల జీవితాల్లో మార్పుకు ఏఐ దోహదం

**ప్రపంచ బ్యాంకు 'ప్రపంచ అభివృద్ధి నివేదిక--2026'ను ఆవిష్కరించిన అశ్వినీ వైష్ణవ్**

**స్థానిక అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధ వినియోగాన్ని విస్తరించాలని నిపుణుల సూచన**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8, ట్రైనెట్ న్యూస్:**
కృత్రిమ మేధ (ఏఐ) ప్రయోజనాలు సామాన్య పౌరులు, వ్యాపార సంస్థలు, వివిధ వ్యవస్థలకు చేరేలా సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక, రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. న్యూ ఢిల్లీలోని ది ఒబెరాయ్ హోటల్‌లో గురువారం ప్రపంచ బ్యాంకు గ్రూపు రూపొందించిన 'ప్రపంచ అభివృద్ధి నివేదిక--2026: కృత్రిమ మేధ అందించే అవకాశాలు'ను ఆయన ఆవిష్కరించారు.




ఇండియాఏఐ మిషన్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ, ప్రపంచ బ్యాంకు గ్రూపు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో విధాన రూపకర్తలు, అభివృద్ధి నిపుణులు, సాంకేతిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏఐని స్వీకరించడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా మలచుకోవడం, తదుపరి మరింత అభివృద్ధి చేయడం అనే మూడు దశల విధానాన్ని నివేదిక ప్రతిపాదించింది.

**వ్యవసాయం, వైద్యంలో మెరుగైన ఫలితాలు**

ఏఐ ఇప్పటికే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని వైష్ణవ్ అన్నారు. బారామతిలో ఏఐ ఆధారిత వ్యవసాయ విధానాలతో చెరకు దిగుబడి 40 శాతం పెరగగా, నీరు, ఎరువుల వినియోగం 30 శాతం తగ్గిందని తెలిపారు. కంప్యూటర్ వాడని రైతులు సైతం ఫోన్‌లో వాయిస్ సేవల ద్వారా ఈ ప్రయోజనాలు పొందుతున్నారని వివరించారు. ఉపగ్రహాలు, సెన్సర్లు, వాతావరణ సమాచారం ఆధారంగా పనిచేసే ఈ విధానం కూలీల వ్యయాన్ని కూడా తగ్గించిందన్నారు.
వైద్య రంగంలో క్షయవ్యాధి గుర్తింపు 35 శాతం పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. గుజరాత్‌లో ఐదు లక్షల మంది రైతులు అగ్రిస్టాక్‌ను వినియోగిస్తున్నారని, 'సర్లాబెన్' ద్వారా పశువుల ఆరోగ్యానికి సంబంధించిన ఏఐ సేవలు మూడు కోట్ల పశువులకు, వాటి యజమానులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు.

**ఏడు అంశాలతో ఇండియాఏఐ మిషన్**

దేశంలో సమగ్ర ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ఇండియాఏఐ మిషన్ కింద కంప్యూటింగ్ సామర్థ్యం, స్వదేశీ ప్రాథమిక నమూనాల అభివృద్ధి, ఏఐకోశ్ డేటాసెట్ల వేదిక, అనువర్తనాల అభివృద్ధి, భవిష్యత్ నైపుణ్యాలు, స్టార్టప్‌లకు ఆర్థిక సహాయం, సురక్షిత--విశ్వసనీయ ఏఐ అనే ఏడు అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.
భారత భాషలు, స్థానిక సమస్యలు, సామాజిక వైవిధ్యానికి అనుగుణంగా ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం ఈ మిషన్ లక్ష్యం. ఏఐలో పక్షపాతాన్ని తగ్గించడం, అల్గోరిథమ్‌ల తనిఖీ, నిర్ణయాలను వివరించగల వ్యవస్థలు, వ్యక్తిగత సమాచార గోప్యత, డీప్‌ఫేక్‌ల గుర్తింపు వంటి రంగాల్లో స్వదేశీ సాధనాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఏఐతో నిపుణుల సేవలను మరింత మందికి చేరవేయవచ్చని, ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజా సేవలను మెరుగుపరచవచ్చని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. ఇందుకు నమ్మకమైన విద్యుత్, ఇంటర్నెట్ అనుసంధానం, కంప్యూటింగ్ మౌలిక వసతులు, నాణ్యమైన డేటా, నైపుణ్యాలు, సమర్థ సంస్థలు అవసరమని స్పష్టం చేసింది.

**ప్రయోగాల నుంచి విస్తృత అమలుకు**

భారత్‌లో విజయవంతమైన ఏఐ ప్రయోగాలను ఫలితాల ఆధారంగా అంచనా వేసి విస్తృతంగా అమలు చేయాలని కార్యక్రమంలో నిపుణులు సూచించారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధి డాక్టర్ సోమిక్ లాల్ మాట్లాడుతూ ఏఐని రూపొందించడమే కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగించడం కీలకమని అన్నారు.
ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త, సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మైఖేల్ క్రెమర్ మాట్లాడుతూ భారత్‌లో ఏఐ పురోగతి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉపయోగకరమైన పాఠాలను అందిస్తోందని పేర్కొన్నారు. రైతులకు వాతావరణ సూచనలు, ఆంధ్రప్రదేశ్‌లో విద్యా సాంకేతిక పరిష్కారాలను ఉదాహరణలుగా ప్రస్తావించారు. సాంకేతికతతో పాటు మానవ వనరులు, సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేయడం అవసరమన్నారు.
స్థానిక పరిస్థితులకు ఏఐ సాధనాలను అనుగుణంగా మార్చుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలని నివేదిక డైరెక్టర్ డాక్టర్ గౌరవ్ నయ్యర్ సూచించారు. అత్యాధునిక వ్యవస్థలను మొదటి నుంచి నిర్మించేందుకు భారీ వ్యయం చేయడంకంటే, అందుబాటులోని సాధనాలను అవసరాలకు తగినట్లు వినియోగించుకోవాలని వివరించారు.
మానవ నైపుణ్యాల అభివృద్ధి అత్యంత కీలకమని మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ అన్నారు. ప్రధాని దృష్టికోణానికి అనుగుణంగా 'ఏఐ టాలెంట్ మిషన్'పై కృషి జరుగుతోందని తెలిపారు. దేశీయ సంస్థల్లో ఏఐ వినియోగం మరింత విస్తరించాల్సిన అవసరముందన్నారు.

**రాష్ట్రాల ఏఐ ఆవిష్కరణల ప్రదర్శన**

రాష్ట్రాల ఏఐ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 'నవచేతన' ప్రత్యేకంగా నిలిచింది. సున్నా నుంచి ఆరేళ్ల పిల్లల్లో అభివృద్ధి ఆలస్యాలను ముందుగానే గుర్తించే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి వివరించారు.

మహారాష్ట్రకు చెందిన రైతుల వ్యక్తిగత సలహాల వేదిక 'మహావిస్తార్ ఏఐ', మేఘాలయకు చెందిన విద్యా పరిపాలన పరిష్కారం 'ఎడ్స్‌గ్రిడ్', గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ఉపయోగించే 'వ్యూహా--సెర్విఏఐ'లను కూడా ప్రదర్శించారు.

ఏఐ ప్రయోజనాలు అన్ని వర్గాలకు చేరేలా విధానాలు రూపొందించడం, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడం, ప్రమాదాలను నియంత్రించడం అవసరమని ఉన్నతస్థాయి చర్చలో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. ఇండియాఏఐ మిషన్ డైరెక్టర్ మహ్మద్ వై. సఫీరుల్లా కె. ముగింపు ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది.

# జాతీయ రహదారులపై వన్యప్రాణుల రక్షణకు ప్రాధాన్యం

**ఐదేళ్లలో రూ.19,700 కోట్ల పెట్టుబడులు**

**దేశవ్యాప్తంగా నిర్మించిన లేదా ప్రతిపాదించిన రక్షణ నిర్మాణాలు 2,150కి పైగా**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8, ట్రైనెట్ న్యూస్:**
జాతీయ రహదారుల అభివృద్ధిలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) 'వైల్డ్‌లైఫ్ మిటిగేషన్ మెజర్స్ అండ్ స్ట్రక్చర్స్' పత్రాన్ని విడుదల చేసింది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు నిర్వహించిన జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన ఈ పత్రాన్ని గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఇటీవల జరిగిన చింతన్ శిబిర్‌లో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు.గత ఐదేళ్లలో జాతీయ రహదారి ప్రాజెక్టుల్లో వన్యప్రాణుల రక్షణకు అవసరమైన మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై సుమారు రూ.19,700 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. రహదారుల వల్ల జంతువుల ఆవాసాలు విడిపోవడం, సంచారానికి అడ్డంకులు ఏర్పడటం, వాహనాలతో ఢీకొనే ప్రమాదాలను తగ్గించడం ఈ చర్యల ప్రధాన లక్ష్యమని పేర్కొంది.దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల వెంట 2,150కి పైగా వన్యప్రాణుల రక్షణ నిర్మాణాలను నిర్మించినట్లు లేదా ప్రతిపాదించినట్లు పత్రం వెల్లడించింది. వీటిలో జంతువుల అండర్‌పాస్‌లు, ఓవర్‌పాస్‌లు, వంతెనలతో అనుసంధానించిన జంతు మార్గాలు, వన్యప్రాణుల సంచారానికి అనువుగా మార్చిన కల్వర్టులు, చెట్లపై సంచరించే జీవుల కోసం ఏర్పాటు చేసే ప్రత్యేక మార్గాలు ఉన్నాయి.నిర్మాణాత్మక చర్యల్లో భాగంగా




జంతువుల అండర్‌పాస్‌లకు సుమారు రూ.4,600 కోట్లు, ఓవర్‌పాస్‌లకు రూ.650 కోట్లు, ఎత్తైన వంతెన మార్గాలకు రూ.8,300 కోట్లు, సొరంగాలకు రూ.2,800 కోట్లు, పెద్ద వంతెనలకు రూ.2,500 కోట్లు, చిన్న వంతెనలకు రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఈ నిర్మాణాలు వన్యప్రాణులు సురక్షితంగా రహదారులను దాటేందుకు, ఆవాసాల మధ్య సంచార సంబంధాలను కొనసాగించేందుకు దోహదపడుతున్నాయని తెలిపింది.ప్రతి రహదారి ప్రాంతంలోని పర్యావరణ సున్నితత్వం, జంతువుల సంచార నమూనాలు, నిర్మాణాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకుని రక్షణ చర్యలను రూపొందిస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. నిర్మాణాలతో పాటు హెచ్చరిక బోర్డులు, కంచెలు, వేగ నియంత్రణ సూచనలు, శబ్ద నిరోధకాలు, సరీసృపాల సంచార మార్గాలు, వర్షపు నీటి సంరక్షణ వంటి చర్యలు చేపడుతోంది. జంతువులను నిర్దేశిత దాటే మార్గాల వైపు మళ్లించేందుకు, వాహనాలతో ఢీకొనే ప్రమాదాలను తగ్గించేందుకు 300 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారి మార్గాల్లో మార్గదర్శక కంచెలు, శబ్ద నిరోధకాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.
కెమెరా ట్రాప్‌ల ద్వారా వన్యప్రాణుల కదలికలను పరిశీలిస్తూ రక్షణ చర్యల ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తోంది. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తోంది. రహదారుల ప్రణాళిక, రూపకల్పన, అమలు దశల్లోనే వన్యప్రాణుల సంరక్షణ చర్యలను అనుసంధానించడం అవసరమని పత్రం స్పష్టం చేసింది. సంరక్షణ నిపుణులు, రహదారి నిర్మాణ సంస్థల సమన్వయంతో రవాణా అవసరాలు, జీవవైవిధ్య పరిరక్షణ మధ్య సమతుల్యత సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది.

# ప్రతీ పరిచయం అభిమానంగా మారకపోవచ్చు.



ఎన్నో ఏళ్ల కల. తన చదువుల కోసం కష్టార్జితాన్నంత పణంగా పెట్టిన తన తండ్రి కోసం ఒక పెద్ద సొంత ఇంటిని నిర్మించాలని తను కన్న కలలు నెరవేరే రోజు. ఎంతో సంతోషంతో గృహప్రవేశం జరుగుతున్న ఆ రోజు బంధువులతో సందడిగా ఉంది. స్నేహితుల అభినందనలు, బంధువుల పలకరింపులు, వాయిద్యాల శబ్దాలతో కొత్త ఇల్లంతా మారుమోగిపోతుంది. ఇంతలో దగ్గరి బంధువు ఒకరు ఇలా అంటున్నాడు. "కిటికీలలో టేకు కర్ర కాకుండా నాసిరకం కర్ర ఉపయోగించారు. నీటి పైపులు ఏవీ కూడా సరిగ్గా బిగించబడలేదు. తలుపులు కూడా అంత దృఢంగా లేవు. వాస్తు ప్రకారం ఉండాల్సినవి ఏవీ సరిగ్గా లేవు. మీరు నిర్మాణానికి చెల్లించిన పైసలకు నిజంగా న్యాయం జరిగిందా?" అని అడిగేసరికి ఒక్కసారిగా ఆ సంతోషమంతా ఆవిరైంది. చిన్ననాటి నుండి తనతో కలిసి చదువుకున్న మిత్రుడికే ఇంటి నిర్మాణం అప్పగిస్తే ఇంటిని నాణ్యతగా నిర్మిస్తాడని నమ్మాడు. ఆ నమ్మకంతోనే ఎటువంటి ఒప్పంద పత్రం రాసుకోలేదు. ఏ బ్యాంకులో ఎంత లోన్ తీసుకున్నాడో , ఇల్లు కట్టే సమయంలో డబ్బుల కోసం ఎంత ఇబ్బంది పడ్డాడో తను ప్రత్యక్షంగా చూశాడు. అయినప్పటికీ ఎన్నో ఏళ్ల అతని కల అయిన ఆ ఇంటిని ఇలా నాణ్యత లేకుండా నిర్మించి ఇస్తాడని తెలుసుకోలేకపోయాడు. ఇక్కడ "ఎప్పటి నుండో తెలిసిన వ్యక్తే కదా" అని గుడ్డిగా నమ్మడం అతని తప్పే..ముమ్మాటికీ అతని తప్పే..మనిషి సంఘజీవి. ఎంత ఆస్తి ఉన్నా, ఎన్ని విలాసవంతమైన సౌకర్యాలు ఉన్నా జీవితాంతం ఒంటరిగా బ్రతకలేడు. చుట్టూ ఉండే మనుషులతో కలిసి బ్రతకాల్సిందే.అయితే చుట్టూ ఉండే మనుషులందరూ ఒకే ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్లో పెరిగినవారు కాకపోయి ఉండొచ్చు. కాబట్టి ఒక్కొక్కరు ఒక్కో రకమైన మనస్తత్వంతో ఉంటారు. ఇన్ని రోజులు నాతో కలిసే ఉన్నాడు, ఇప్పుడు ఇలా చేస్తాడని అనుకోలేదు అని బాధపడినా ఏం లాభం? నువ్వుండే ప్రాంతానికి ఓ మూడు నాలుగు వందల కిలోమీటర్ల దూరంలోనో ,ప్రక్క రాష్ట్రంలోనో, పక్క దేశంలోనో ఉండే వ్యక్తికి అసలు నీ పేరే తెలియకపోవచ్చు, అలాంటప్పుడు నీ మీద అసూయ గాని, కోపం గానీ ఎందుకుంటుంది? కేవలం నీ గురించి తెలిసిన వాళ్ళలోనో, ప్రత్యక్షంగా నిన్ను చూసేవాళ్ళలోనో, నీ మాటల వల్లనో, చేతల వల్లనో బాధపడిన వాళ్ళలోనే నీ మీద అసూయగానీ, కోపంగానీ ఉండొచ్చు .ఎదుటి మనుషులందరూ మనం ఆలోచించినట్టే ఆలోచిస్తూ, మనలాగే ప్రవర్తిస్తారు అనుకోవడం మన మూర్ఖత్వమే. "నా మనుషులు" అని అనుకొని అన్నీ వాళ్ళతో నువ్వు పంచుకోవచ్చు, వాళ్లకోసం ఏం చేయడానికైనా సిద్ధ పడొచ్చు . కానీ వాళ్లు తిరిగి నీపై అంతే అభిమానం, ప్రేమ చూపిస్తారని ఆశించకు. నువ్వు ఎదుటి వాళ్లకి ఎంత ప్రేమ, అభిమానం, సంతోషం పంచినా కూడా ఎదుటి వాళ్ళ దగ్గర ఏది ఉంటే అదే నీకు ఇవ్వగలరు. వాళ్లకోసం నువ్వు సముద్రాలు దాటినా సరే వాళ్ళు నీకోసం ఒక చిన్న కాలువ కూడా దాటలేకపోవచ్చు. అందుకే ప్రతీ పరిచయం నీకు అభిమానాన్నే ఇస్తుందని భ్రమ పడకు.ఒక చలివేంద్రం దగ్గర నీళ్లు తాగే వ్యక్తి "తనకు నీళ్లు పోయడం అనేది ఎదుటి వ్యక్తి యొక్క బాధ్యత" అన్నట్టుగా భావిస్తాడు. నీళ్లు త్రాగడం తన హక్కు అన్నట్టుగా ఆలోచిస్తాడు. అదే పది రూపాయలకు వాటర్ బాటిల్ అమ్మే వ్యక్తి దగ్గర ఉన్నప్పుడు ఈ "హక్కు- బాధ్యత" అంటూ ఇలాంటి ఆలోచన రాదు. ఎందుకంటే చలివేంద్రం దగ్గర ఉచితంగా దొరుకుతుంది కాబట్టి. ఎదుటి వాళ్లు అడగకుండానే సహాయం చేయడానికి ముందుకు వస్తారు కాబట్టి. అలాగే ఎదుటి వ్యక్తి నిన్ను అడగకపోయినా, అతిగా సాయం చేయాలని, తాపత్రయపడి, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి , అన్ని పనులకి నువ్వే ముందు పడి వారి దృష్టిలో నీ విలువ కోల్పోకు. చుట్టూ ఉండే మనుషుల్లో నిన్ను వాడుకునే వాళ్ళు, నీతో ఆడుకునే వాళ్లు కూడా ఉంటారు. అది గమనించకపోవడం మన తప్పే..

**"చివరిగా ఒక్క మాట.:"**

నిజంగా నీ ఆలోచనలను అర్థం చేసుకునే వారెవరో, కష్టసమయాల్లో నీకు తోడుగా నిలబడేవారెవారో పూర్తిగా అర్థం చేసుకోకుండా ఎవరితోనూ అతిగా భావోద్వేగ సాన్నిహిత్యం పెంచుకోకు. నీతో కలిసి ఉండటం వేరు, కలిసి బ్రతకడం వేరు. జీవితంలో కొన్ని సందర్భాలు నిన్ను బాధ పెట్టి అయినా సరే నిజంగా ఎవరు నీ వాళ్ళో తెలిసేలా చేస్తాయి.
అందరితోనూ కలిసే ఉండు. అందరి మాటలూ విను. వారి ప్రవర్తనను గమనించు. మాటలకి, చేతలకీ ఎంత తేడా ఉందో సరిగ్గా అర్థం చేసుకో. నీకోసం అందరూ నిలబడతారని గుడ్డిగా నమ్మకు. అవసరం అయితే ఒంటరిగానే పోరాడటానికి సిద్ధంగా ఉండు కానీ గుడ్డినమ్మకంతో మోసపోయి జీవితాంతం మనసులో బాధ నింపుకోకు.

M. Jaya Krishna Reddy
M.S. (Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

# ప్రధాని మోదీ సుపరిపాలనతో దేశ గమనాన్ని మార్చారు

**ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 08:**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. గోదావరి పుష్కరాలు, దక్షిణాది నదుల అనుసంధానం సహా పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానంపై సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించారంటూ, ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారని, క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు.



దూరదృష్టి, స్పష్టమైన లక్ష్యం, దృఢమైన నిర్ణయాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచ శక్తిగా మలిచారని ప్రధానిని కీర్తించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో భారత దేశ గమనాన్ని మార్చారని ప్రధానితో చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేసి వికసిత్ భారత్ వైపు దేశాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ గౌరవాన్ని, విశ్వసనీయతను మరింత పెంచేలా తోడ్పడ్డారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజల తరఫున ప్రధానికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



# ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...






**అస్త్రం శస్త్రం ...శాస్త్రం..... పార్ట్ 3**

3. పాశుపతాస్త్రం: (inter continental ballistic missile ICBM). ఖండాంతర క్షిపణి.

పరమశివునికి సంబంధించిన ఈ అస్త్రం కంటిచూపుతో గాని మనసుతో గాని శబ్దంతో గాని ప్రయోగించవచ్చు ఇది శత్రువు ఎంత దూరంలో ఉన్నా వెతికి పట్టుకొని సర్వనాశనం చేస్తుంది నేటి గైడెడ్ క్షిపణులు మరియు శత్రువులను ట్రాక్ చేసే ఆర్డర్ వ్యవస్థలు దీనిని పోలి ఉంటాయి.

ఈ అస్త్రాన్ని అర్జునుడు మహాభారత యుద్ధ కాలంలో జయద్రధుని పై ప్రయోగిస్తాడు.జయద్రధుని తండ్రి వృద్ధక్షత్రుడు తన కుమారుని తల ఎవరైతే నేలపై పడవేస్తారో

వారి తల ముక్కలవుతుందని శాపం పెడతాడు.. అందువల్ల కృష్ణుడు అర్జునునితో సైంధవుని తల నేలపై పడకుండా అతని తండ్రి ఒడిలో పడేట్లుగా వేయమంటాడు. అర్జునుడు పాశుపతాస్త్రాన్ని ప్రయోగించి సైంధవుని తల అతని తండ్రి ఒడిలో పడేట్లుగా వేస్తాడు. అదేదో అని ప్రేమపడి అతని తండ్రి నేలపై విదిలించి తల పగిలి చనిపోతాడు.

4.నాగాస్త్రం:(The serpent weapon /snake noose) ఈ అస్త్రాన్ని ప్రయోగించినప్పుడు ,వేల సంఖ్యలో విష సర్పాలు ప్రత్యక్షమై శత్రువులను కదలకుండా గట్టిగా చుట్టేస్తాయి. రామాయణంలో ఇంద్రజిత్తు లక్ష్మణునిపై ఈ అస్త్రాన్ని ప్రయోగిస్తాడు.

రావణాసురుడి కుమారుడైన ఇంద్రజిత్తు రామలక్ష్మణులపై నాగాస్త్రాన్ని ప్రయోగిస్తాడు. దీనినే నాగ పాశం అని కూడా అంటారు .దీని వలన వారు స్పృహ తప్పి పడిపోతారు. అప్పుడు గరుత్మంతుడు స్వయంగా అక్కడికి వచ్చి, తన శక్తితో ఆ నాగ బంధాల నుండి వారిని విముక్తులను చేస్తాడు.

మహాభారతంలో కర్ణుడు అర్జునుడిపై నాగాస్త్రాన్ని ప్రయోగిస్తాడు .ఆ బాణంలో "అశ్వసేనుడు,," అనే పాము దాగి ఉంటుంది. అది అర్జునుడి తలను తాకే సమయానికి, శ్రీకృష్ణుడు తన కాలి బొటన వేలుతో రథాన్ని భూమిలోకి కొద్దిగా నొక్కుతాడు .దీనివల్ల బాణం అర్జునుడి కిరీటాన్ని మాత్రమే ఎగరగొడుతుంది.

5.గరుడాస్త్రం: (eagle weapon) ఇది నాగాస్త్రానికి విరుగుడు అస్త్రం. నాగాస్త్రం వల్ల వచ్చే పాములను అంతం చేయటానికి గరుడ పక్షులను రప్పించే అస్త్రం ఇది.

6.వజ్రాస్త్రం: (thunderbolt weapon) ఇంద్రుని ఆయుధమైన వజ్రాయుధం వంటి శక్తిని కలిగిన అస్త్రం ఇది. ఇది యుద్ధ సమయంలో పిడుగుల వంటి భయంకరమైన విద్యుత్ శక్తిని విడుదల చేసి శత్రువులను దెబ్బతీస్తుంది.

7. ఇంద్రాస్త్రం: (the weapon of Indra )

దేవతల రాజైన ఇంద్రుడి అస్త్రం. దీనిని ప్రయోగిస్తే ఒకేసారి వేల సంఖ్యలో బాణాలు వర్షంలో కురుస్తాయి.

రామాయణంలో ఈ అస్త్రం శ్రీరాముడు లక్ష్మణుడు మరియు రావణుడి కుమారుడైన ఇంద్రజిత్తుల వద్ద ఉండేది.

శ్రీరాముడు ఈ అస్త్రాన్ని రాక్షస వీరుడైన ఖరుని పై , కుంభకర్ణునిపై ప్రయోగిస్తాడు.

లక్ష్మణుడు ఇంద్రజిత్తుపై ప్రయోగించి అతనిని సంహరిస్తాడు.

మహాభారతంలో అర్జునుడు పలుమార్లు ఈ ఇంద్రాస్త్రాన్ని ప్రయోగిస్తాడు. ఉత్తర గోగ్రహణం సమయంలో కూడా అర్జునుడు కౌరవ సైన్యంపై,17 వ రోజు యుద్ధం లో సంశప్తకుల పై, సుదక్షిణుడు పై ఈ అస్త్రాన్ని ప్రయోగించాడు.

8. ఆగ్నేయాస్త్రం: (the fire weapon /weapon of Agni) ఈ అస్త్రానికి అధిష్టాన దేవత అగ్నిదేవుడు దీనిని ప్రయోగించినప్పుడు ఆకాశం నుండి విపరీతమైన మంటలు నిప్పులు వర్షాల్లా కురుస్తాయి శత్రు సైన్యాన్ని కాల్చి బూడిద చేయడానికి దీనిని వాడుతారు..

9. వరుణాస్త్రం: (the water weapon) ఈ అస్త్రం ఆగ్నేయాస్త్రానికి విరుగుడు. దీని అధిష్టాన దేవత జలాధిపతి అయిన వరుణుడు. దీని ద్వారా విపరీతమైన నీటి ఉధృతి పుడుతుంది.

ఇలా ఈ అస్త్రాలు అన్నీ కూడా రామాయణ, భారత కాలాల్లో వాడబడినట్లు పురాణ గాథలు చెబుతాయి.

శుభోదయం.... శశిబాల

# విలువిద్యకు భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం

**ఆర్చరీ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 08:**
హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఆర్చరీ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి హాజరు కావడం గర్వకారణంగా ఉందన్నారు.

భారతీయ సంస్కృతి, ఇతిహాసాల్లో విలువిద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి పేర్కొన్నారు. రామాయణం, మహాభారత కాలం నుంచే విలువిద్యకు విశిష్ట స్థానం ఉందని తెలిపారు. ఏకలవ్యుడు, అర్జునుడు, ద్రోణాచార్యుడు వంటి మహనీయులు విలువిద్యలో ఆరితేరిన వారని గుర్తుచేశారు. విలువిద్య వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఏకాగ్రత, క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని మంత్రి అన్నారు. తెలంగాణలో క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఆర్చరీ ప్రీమియర్ లీగ్ వంటి ప్రతిష్టాత్మక పోటీలు దేశంలో విలువిద్యకు మరింత ప్రాచుర్యం తీసుకురావడంతో పాటు, యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తాయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. క్రీడా రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జపాన్ లో జరిగిన ఏషియన్ గేమ్స్ లో ఆర్చరీ లో గోల్డ్ మెడల్ సాధించిన చికితా రావు తో పాటు వివిధ దేశాలకు చెందిన ఆర్చరీ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.

# వ్యాపారులకు భారీ ఊరట



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 8 :**
దేశంలో వ్యాపార నిర్వహణను మరింత సులభతరం చేసే దిశగా జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో.. పన్ను చెల్లింపుదారులకు పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలకు ఆమోదం తెలిపారు. ముఖ్యంగా వ్యాపార వర్గాల నుంచి ఎప్పట్నుంచో డిమాండ్ ఉన్న జీఎస్టీ అధికారుల అరెస్ట్ అధికారాలను కౌన్సిల్ రద్దు చేసింది. ఈ విధానం ప్రకారం.. నిర్దిష్ట సమాచార ఆధారంగా మాత్రమే సరకులను అడ్డుకుని తనిఖీ చేయాల్సి ఉంటుంది. దీంతో జీఎస్టీ అధికారులు యథేచ్ఛగా వాహనాలను ఆపి చెక్ చేసే అవకాశం ఉండదు. సరకుల స్వాధీనం కూడా సరఫరా జరిగే రాష్ట్రం లేదా సరకు చేరే రాష్ట్రానికి చెందిన అధికారులు మాత్రమే చేపట్టేలా నిబంధనలను మార్చాలని మండలి సిఫార్సు చేసింది.

దీంతోపాటు నేర విచారణకు సంబంధించిన కనీస పరిమితిని కూడా రూ.1 కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతున్నట్టు కౌన్సిల్ నిర్ణయించింది. ఇకపై జరిమానా, జైలు శిక్ష లేదా రెండింట్లో ఏది విధించాలన్నది కేసును బట్టి న్యాయస్థానాలే నిర్ణయిస్తాయని స్పష్టం చేసింది. నిర్దిష్ట జరిమానా లేని ఉల్లంఘనలకు విధించే సాధారణ జరిమానానూ రూ.25 వేల నుంచి రూ.10 వేలకు తగ్గించింది. పన్ను చెల్లింపుల్లో ఆలస్యం చేయడం, చిన్న చిన్న పొరపాట్లు చేయడం, రిటర్నులు ఆలస్యంగా దాఖలు చేయడం వంటి సందర్భాల్లో.. పన్ను వసూలు, వడ్డీ, నిబంధనలకు అనుగుణంగా జరిమానా మాత్రమే ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. అంతకుమించి చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేసింది. కొంతకాలంగా కఠినమైన పన్ను విధానాలతో వ్యాపార రంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో.. జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న ఈ నిర్ణయాలు భారీ ఊరటను కలిగించనున్నాయి. 'ఈజ్ ఆఫ్ డూయింగ్(సులభతర వాణిజ్యం)'ను ప్రోత్సహించడం సహా పన్ను నిబంధనల అమలులో భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ సంస్కరణలు తీసుకొచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీ రేట్లలో మార్పులు తీసుకురావడం కంటే దానిని సరళీకరించడంపైనే ఈ భేటీలో ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్టు పేర్కొన్నారామె.

# సామాజిక శ్రేయస్సు కి కవిత్వాన్ని సాధనం చేసుకున్న శ్రీ శ్రీ



**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 8:**
సామాజిక చైతన్యానికి శ్రేయస్సు లక్ష్యంగా కవిత్వాన్ని సాధనం చేసుకున్న శ్రీ శ్రీ తరాలు మారినా సాహిత్యం లోనే కాక ప్రజా ఉద్యమాలు లోనూ నిలిచి ఉంటారని హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ విశ్వేశ్వర రావు అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మహా కవి శ్రీ శ్రీ యాది లో సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యం లో భావ కవితా యుగానికి రాయప్రోలు సుబ్బారావు బాటలు వేస్తే అభ్యుదయ సాహితీ యుగ కర్త గురజాడ కాగా వారి అడుగు జాడల్లో ముందు భావ కవి గా తన రచనా ప్రస్తానం ప్రారంభించిన శ్రీ శ్రీ మహా ప్రస్తానం కావ్యం తో అభ్యుదయ కవి గా ప్రజల పక్షాన నిలిచి ప్రజా కవి గా గుర్తింపు నాడు పొందారు అని వివ రించారు రచయిత్రి శైలజా మిత్ర మాట్లాడుతూ మహా కవి శ్రీ శ్రీ సాహిత్యం తో ప్రభావితులై సాహిత్యం రాసిన వారు ఎందరో ఉన్నారు అని చెప్పారు ఆయన రాసిన సినీ పాటలు ప్రత్యేకత తో సందర్భానుసారం సామ్య వాదం భావనలతో ఉంటాయి అని పాడవోయి భారతీయుడా పాట ఇందుకు మంచి ఉదాహరణ అని చెప్పారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయనీ మణులు ఆమని శోభా రాణి ప్రముఖ వ్యాఖ్యాత మోహన కృష్ణ పాల్గొన్నారు

# స్వచ్ఛతా హి సేవలో లక్ష్యానికి మించి కార్యక్రమాలు



**దేశవ్యాప్తంగా 4,710 కార్యక్రమాలు.. 74,483 మంది భాగస్వామ్యం**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 8, ట్రైనెట్ న్యూస్:**
కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 'స్వచ్ఛతా హి సేవ--2026' ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించిన ఈ ప్రచారంలో మంత్రిత్వ శాఖ, దాని మీడియా విభాగాలు, క్షేత్రస్థాయి కార్యాలయాలు దేశవ్యాప్తంగా 4,710 కార్యక్రమాలను చేపట్టాయి. నిర్దేశించిన 2,943 కార్యక్రమాల లక్ష్యంలో 160 శాతం సాధించాయి. మొత్తం 74,483 మంది పాల్గొన్నారు.

'స్వచ్ఛతలో అందరి భాగస్వామ్యం.. స్వచ్ఛ భారత్, వికసిత భారత్' ఇతివృత్తంతో నిర్వహించిన ప్రచారం అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్‌తో ముగిసింది. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026పై అవగాహన కల్పించడం, యువత భాగస్వామ్యాన్ని పెంచడం, పరిశుభ్రతను సమష్టి బాధ్యతగా ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలుగా కార్యక్రమాలు సాగాయి.ప్రచారంలో భాగంగా అక్టోబర్ 1న సమాచార--ప్రసార, రైల్వే, ఎలక్ట్రానిక్స్--ఐటీ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడారు. పరిశుభ్రత రోజువారీ జీవితం, పనిలో శాశ్వత అలవాటుగా మారాలని సూచించారు. ప్రతి కార్యాలయానికి, చిన్న క్షేత్రస్థాయి విభాగానికీ స్వచ్ఛత సందేశం చేరాలని కోరారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఢిల్లీలోని భారతీయ జనసంచార సంస్థలో 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' కార్యక్రమంతో పాటు ఇతర స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ప్రచారంలో భాగంగా పరిశుభ్రత అవసరమైన ప్రదేశాలను గుర్తించి, నిర్ణీత సమయంలో శుభ్రపరిచారు. ఈ విభాగంలో 2,864 కార్యక్రమాల ద్వారా నిర్దేశిత ప్రదేశాలను మెరుగుపరచడంతో పాటు రద్దీగా ఉండే ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. 'స్వచ్ఛ పాఠశాల--యువ ఫర్ స్వచ్ఛత' కింద 219 కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, యువతకు వ్యర్థాల నిర్వహణ కేంద్రాల సందర్శనలు, చర్చలు, అవగాహన యాత్రల ద్వారా పరిశుభ్రత, వర్షపు నీటి సంరక్షణ, నీటి నిర్వహణపై అవగాహన కల్పించారు.

పారిశుధ్య కార్మికుల భద్రత, గౌరవం కోసం 139 కార్యక్రమాలు చేపట్టారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేయడం, అర్హులకు కేంద్ర--రాష్ట్ర సంక్షేమ పథకాలతో అనుసంధానం కల్పించడం వంటి సేవలు అందించారు. పరిశుభ్రతకు వారు చేస్తున్న కృషిని గుర్తిస్తూ స్థానికంగా సత్కరించారు.

117

ప్రజల భాగస్వామ్యం విభాగంలో 1,418 కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటి అవగాహన ప్రచారం, వ్యర్థాలను ఉత్పత్తి స్థాయిలోనే నాలుగు వర్గాలుగా వేరు చేయడం, కంపోస్టింగ్, స్వచ్ఛత కోసం క్రీడలు, 'ఏక్ పేడ్ మా కే నామ్' కింద మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

'స్వచ్ఛతతో సమృద్ధి' కింద 70 కార్యక్రమాల ద్వారా వ్యర్థాలతో ఉపయోగకర వస్తువులు, కళాఖండాల తయారీని ప్రోత్సహించారు. పాత పుస్తకాలు, బొమ్మలు, దుస్తుల సేకరణ--విరాళ కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం, అక్టోబర్ 1న గంటపాటు స్వచ్ఛంద పరిశుభ్రత సేవ, అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అధికారులు, సిబ్బంది, యువత, పారిశుధ్య కార్మికులు, పౌరుల భాగస్వామ్యంతో స్వచ్ఛతను నిరంతర ప్రజా ఉద్యమంగా కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

# 'ఇన్విక్టస్ ఇంజనీరింగ్ 2.నాను ప్రారంభించిన ఆకాష్'



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 8:**
ఇన్విక్టస్ ఆధారిత అత్యుత్తమ విద్యా విధానంతో జేఈఈ శిక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ తమ సంస్థ ఇంజనీరింగ్ 2.నాను ప్రారంభించినట్లు ఆకాష్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) స్టేట్ హెడ్ అమిత్ కుమార్, ఏపీ, తెలంగాణ అడ్మిషన్ హెడ్ అరబింద్ కుమార్ తెలిపారు.ఈ మేరకు గురువారం హిమాయత్ నగర్ లోని ఆకాష్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇన్విక్టస్-ఇంజనీరింగ్ 2.నాకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ప్రవేశ పరీక్షల శిక్షణ సంస్థ ఆకాష్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం "ఇన్విక్టస్ 2.నా" అనే నూతన సమగ్ర బోధనా విధానాన్ని ప్రారంభించిందన్నారు.జాతీయ, రాష్ట్ర స్థాయి ఇంజనీరింగ్ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు అందించడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు.శాస్త్రీయ అధ్యయన సామగ్రి, నమూనా పరీక్షల విశ్లేషణ, నిరంతర మార్గదర్శకత్వం, విద్యార్థుల సామర్థ్యానికి తగినట్లుగా నాలుగు ప్రత్యేక బ్యాచ్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న తమ అన్ని శాఖల్లో ఈ విధానం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రతి తరగతి, సాధన ప్రక్రియను జేఈఈ అడ్వాన్స్డ్, జేఈఈ మెయిన్, బిట్స్‌ఏటీ, రాష్ట్ర ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల్లో సాధ్యమైనంత ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంగా రూపొందించినట్లు పేర్కొన్నారు.ఇన్విక్టస్ కు అధ్యాపక బృందమే ప్రధాన బలమని, ఈ విద్యా బృందమే ఇన్విక్టస్ పాఠ్య ప్రణాళిక, పుస్తకాలు, పరీక్ష విధానాన్ని రూపొందించినట్లు చెప్పారు.ఈ విద్యా బృందం అభ్యసన శాస్త్రం, పరీక్ష సరళిపై లోతైన పరిశోధనలతో పుస్తకాలను తిరిగి రాసిందని, ఇది విద్యార్థులను ప్రాథమిక అంశాలను నుంచి అత్యంత కఠినమైన సమస్యల వరకు దశల వారీగా తీసుకువెళుతుందన్నారు.దీనిపై మరిన్ని వివరాలు, సమాచారం కోసం ఫోన్ నెంబర్: 7303759494ను సంప్రదించవచ్చునని వారు కోరారు.ఈ సమావేశంలో ఏఈఎస్ఎల్ ఇంజనీరింగ్ హెడ్ ఎం.కె.వెంకటేష్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136